Pubilshed from Tirupathi

PRGI NO : APTEL/25/A2316

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు, జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.

వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039

| తిరుపతి TIRUPATHI | సంపుటి : 01 | సంచిక : 206 | గురువారం | ఏప్రిల్ 9, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| | Vol.No : 01 | Issue No : 206 | Thursday | 9 APRIL 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |


Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## జాతీయ రహదారుల నిర్మాణంతోనే

# జాతి నిర్మాణం

### గోదావరి పుష్కరాల్లోపే రహదారుల నిర్మాణం... మరమ్మత్తులు

- ఈవీ బస్సుల వినియోగం పెంచి రవాణా వ్యయం తగ్గేలా చర్యలు
- రాష్ట్ర రహదారులు, జాతీయ రహదారుల ప్రాజెక్టులపై సమీక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబు



**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:**

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిచ్చేలా జాతీయ, రాష్ట్ర రహదారుల నిర్మాణం జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. జాతీయ రహదారులు రాష్ట్రంలోని పోర్టులతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాలను కనెక్ట్ చేసేలా నిర్మాణం చేపట్టాలని సూచించారు. సచివాలయంలో బుధవారం రహదారులు భవనాలు, రవాణా, జాతీయ రహదారి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి సమీక్షించారు. రాష్ట్రంలో రోడ్ల నిర్వహణ, పాత్ హోల్ ఫ్రీ రహదారులు, ఈవీ బస్సుల వినియోగం, వివిధ రాష్ట్రాలను అనుసంధానించేలా జాతీయ రహదారి ప్రాజెక్టుల నిర్మాణంపై సమీక్షలో చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."రాష్ట్రంలో రహదారుల నిర్వహణ పటిష్టంగా ఉండాలి.

మొత్తంగా 45,433 కిలోమీటర్ల మేర రోడ్లు ఉంటే... వాటిల్లో ఏటా 10,238 కిలోమీటర్ల మేర నిరంతర నిర్వహణ చేయాల్సి ఉంది. ప్రజలకు రోడ్ల వల్ల ఇబ్బంది లేకుండా చూడాలి. రోడ్ల నిర్వహణ అనేది నిరంతర ప్రక్రియగా చేపట్టాలి. ఎక్కడైనా రోడ్లకు గుంతలు పడితే... వాటినే వెంటనే సరిదిద్దితే ఇక ఇబ్బందులు ఉండవు. రోడ్ల నిర్వహణలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎలాంటి పద్ధతులను అవలంబిస్తున్నారనే అంశాన్ని అధ్యయనం చేయాలి. ఆర్ అండ్ బీ రహదారుల మెయింటెనెన్స్ కోసం నిధుల కొరత లేకుండా చూడాలి. వివిధ ప్రాంతాల్లో భౌగోళిక పరిస్థితులను అధ్యయనం చేసి దాని ఆధారంగా రహదారుల నిర్మాణం జరగాలి.

2 పేజీలో..

## వచ్చే ఏడాది నా పాదయాత్ర...

### చంద్రబాబుకు సినిమా చూపిస్తాం : జగన్



- దోచుకో.. పంచుకో.. తినుకో సిద్ధాంతంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్న జగన్
- రెండేళ్లలో చంద్రబాబు రూ. 3.52 లక్షల కోట్ల అప్పు చేశారని ఆరోపణ
- గ్రామీణ ఆర్థిక వ్యవస్థను నాశనం చేశారని మడిపాటు

2 పేజీలో..

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :
కూటమి ప్రభుత్వం "దోచుకో.. పంచుకో.. తినుకో.." అనే సిద్ధాంతంతో పాలిస్తోందని వైసీపీ అధినేత జగన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ పార్టీ శ్రేణులతో జరిగిన సమావేశంలో ఆయన చంద్రబాబు పాలనా తీరును ఎండగట్టారు.వచ్చే ఏడాది తాను పాదయాత్ర ప్రారంభిస్తానని, అప్పటి నుంచి చంద్రబాబుకు ప్రతిరోజూ సినిమా చూపిస్తామని జగన్ హెచ్చరించారు.



## కష్టపడిన వారిని గుర్తించాలనేది

### తెలుగుదేశం పార్టీ

# సిద్ధాంతం

- మీ పనితీరే ఇక్కడి వరకు రావడానికి కారణం
- పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను సక్రమంగా నిర్వహిస్తే పార్టీ వందేళ్లు ఉంటుంది
- 'మై టీడీపీ యాప్' టాప్ 10 ఫెర్ఫార్మర్స్‌తో మంత్రి లోకేష్ ఆత్మీయ భేటీ
- పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశం
- యాప్ సమర్థ వినియోగం పట్ల ఉత్తమ కార్యకర్తలకు ఘనంగా సత్కారం

2 పేజీలో..

ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి:
కష్టపడిన వారిని గుర్తించాలనేది పార్టీ సిద్ధాంతం అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 'మై టీడీపీ యాప్' సమర్థ వినియోగం, పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్న టాప్ 10 ఫెర్ఫార్మర్స్ తో మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ ఆత్మీయ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రతిఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అనేది ఒక వ్యవస్థ. మనం అందరం ఆ వ్యవస్థలో భాగం. మీ పనితీరు వల్లే ఇక్కడ వరకు రాగలిగారు.

శాంతి పరిరక్షణకు ఇరాన్

## పది సూత్రాలు

టెహ్రాన్: మధ్యప్రాచ్యంలో శాంతిని పునరుద్ధరించడానికి తమ నిబద్ధతను ప్రకటిస్తూ, ఇరాన్ పది సూత్రాల ఒప్పందాన్ని ముందుకు తెచ్చింది.




పాకిస్థాన్ ద్వారా అమెరికాకు పంపిన ఈ ప్రతిపాదనలలో, ఈ ప్రాంతంలో తమ సార్వభౌమత్వాన్ని, భద్రతను కాపాడు కోవడానికి ఇరాన్ రాజీలేని డిమాండ్లను చేసింది. ఈ విషయాన్ని ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ వెల్లడించింది.

2 లో



మూడేళ్లలో అమరావతి నిర్మాణం

## ఎలా సాధ్యం?

తమ్మినేని సీతారాం

- అమరావతి కూటమి ప్రభుత్వానికి ఏటీఎంలా మారిందన్న తమ్మినేని
- అమరావతికి రూ. 2 లక్షల కోట్లు అవసరమవుతాయని వ్యాఖ్య
- మూడేళ్లలో నిర్మాణం ఎలా సాధ్యమని ప్రశ్న

2 లో



దక్షిణాదిలో వీచే చల్లని గాలిని తుఫానుగా

## మార్చవద్దు

తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్

చెన్నై : ఏప్రిల్ 16 నుంచి 18 వరకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో కేంద్రం నారీశక్తి వందన్ అధినియం 2023 సవరణ బిల్లును ఆమోదిం పజేసుకోనుంది. అలాగే లోక్‌సభ సీట్లను పెంచే ప్రక్రియకు ఆమోదం పొందే ప్రయత్నం చేస్తోంది. కేవలం ఇలాంటి కీలకాంశాలపై చర్చ లేకుండా హడావిడిగా ప్రత్యేక సమావేశాలనేర్పాటు చేసి కేంద్రం ఆమోదింప చేసుకోవాలనుకోవడంపై తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ బుధవారం కేంద్రంపైనా, మోడీ ప్రభుత్వంపైనా తీవ్రంగా విమర్శించారు.

- మిగతా 2లో..

## 'మావిగన్' నచ్చకపోతే 'అయోధ్య'

# అని పేరు పెట్టుకోండి

- మాజీ మంత్రి, వైసీపీ పేర్ని నాని
- మావిగన్ ప్లాన్ తప్పు అయితే నిరూపించాలని పేర్ని నాని సవాల్
- వందేళ్లయినా అమరావతి పూర్తి కాదని వ్యాఖ్య
- అమరావతిలో రాధాకృష్ణ బ్యాచ్ ఎంత పెట్టుబడి పెట్టిందో చెప్పాలని డిమాండ్



**ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :**
ఆంధ్రప్రదేశ్ రాజధాని వ్యవహారం, ఏబీఎన్ రాధాకృష్ణ వ్యాఖ్యలపై మాజీ మంత్రి, వైసీపీ పేర్ని నాని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కృష్ణా జిల్లా ముస్తాబాద్‌లో జరిగిన నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, అటు రాజధాని అంశంపై, ఇటు మీడియా సంస్థల తీరుపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. జగన్ ప్రతిపాదించిన 'మావిగన్' ప్లాన్ తప్పు అయితే నిరూపించాలని పేర్ని నాని సవాల్ విసిరారు. వందేళ్లయినా పూర్తికాని అమరావతి పేరుతో కేవలం దోపిడీ చేస్తున్నారని, రాష్ట్రం అప్పుల పాలు కాకూడదనే ఉద్దేశంతోనే జగన్ ఈ కొత్త ప్రతిపాదన తెచ్చారని సమర్థించారు.

- మిగతా 2లో..



## ముఖ్యమంత్రితో ప్రపంచ బ్యాంక్ బృందం

# భేటీ

- అమరావతిలో భారీగా పెట్టుబడులకు అవకాశముందన్న ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు
- రాష్ట్రానికి అమరావతి గ్రోత్ ఇంజిన్ గా మారుతుందని అభిప్రాయపడ్డ వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు
- అమరావతి సహా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని సీఎం వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : ప్రపంచ బ్యాంకు ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో బుధవారం రాష్ట్ర సచివాలయంలో సమావేశమైంది. అమరావతి నిర్మాణ ప్రగతిని ప్రతినిధి బృందం ప్రశంసించింది. అమరావతిలో ఏర్పాటు చేస్తున్న మౌలిక సదుపాయాలు, ఐటీ-విద్యుత్ రంగ సంస్కరణల వల్ల ఈ నగరం భారీగా అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షిస్తుం దని ప్రపంచ బ్యాంకు బృందం అభిప్రాయపడింది.

రాష్ట్రానికి అమరావతి గ్రోత్ ఇంజిన్ గా మారుతుందని వెల్లడించింది. మౌలిక సదుపాయాల అభివృద్ధితో వాణిజ్య కార్యాకలాపాలకు అమరావతి కేంద్రంగా మారుతుందని ఆశిస్తున్నట్టు బృంద ప్రతినిధులు ముఖ్యమంత్రితో చెప్పారు. ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణం చేపట్టడంతోపాటు.. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి దిశగా తాము పని చేస్తున్నట్టు ముఖ్యమంత్రి ప్రపంచ బ్యాంక్ బృందానికి సీఎం చంద్రబాబు వివరించారు. మూడు రీజియన్లుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందించినట్టు ముఖ్యమంత్రి చెప్పారు.

## ఎన్నికల సంఘం బిజెపికి అనుకూలంగా పనిచేస్తోంది





### కేజ్రీవాల్ తీవ్ర విమర్శలు

**న్యూఢిల్లీ :** భారత ఎన్నికల సంఘం బిజెపి కింద పనిచేస్తోందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదని ఆమ్‌ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ బుధవారం ఇసిపై తీవ్ర విమర్శలు చేశారు. బుధవారం ఉదయం తృణమూల్ కాంగ్రెస్ బృందం భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌ని కలిసి.. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఎన్నికలు భయరహితంగా, హింసారహితంగా, బెదిరింపులు, ప్రలోభాలు, దాడులు లేకుండా జరపాలని కోరింది. అయితే ఇసికి, టిఎంసి బృందానికి మధ్య ఏడు నిమిషాల పాటు సమావేశం జరిగింది. ఈ చర్చల్లో తాము చెప్పినవి వినకుండా ఇసి చీఫ్ జ్ఞానేశ్ కుమార్ ఇక్కడి నుంచి వెళ్లిపోండి అని అవమానించినట్లుగా టిఎంసి బృందం వెల్లడించింది. టిఎంసి బృందానికి జరిగిన అవమానంపై ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ స్పందించారు.

- మిగతా 2లో..

# సంపాదకీయం

## ప్రపంచాన్ని బలి చేసిన ట్రంప్ యుద్ధోన్మాదం !



అమెరికా-ఇజ్రాయిల్ చేసిన యుద్ధంతో సాధించిందేమిటి? ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలను కుదేలు చేసిన ఈ ఇరు దేశాల నేతలు ఇప్పుడు చిద్విలాసంగానే ఉన్నారు. ఇరాన్‌ను సర్వనాశనం చేయాలని చూసి చేతులు కాల్చుకున్నారు. కానీ ప్రపంచ దేశాలు ఆయిల్, గ్యాస్ దొరక్క విలవిల్లాడాయి. ధరలు పెరిగాయి. విమానాలు రద్దయ్యాయి. ఎక్కడికి పోవాలన్నా విమాన ధరలు అందనంతగా పెరిగాయి. ఇంత విధ్వంసం చేసిన ట్రంప్ ..ఇప్పుడు తాత్కాలికంగా రెండు వారాలు యుద్ధాన్ని వాయిదా వేస్తున్నట్లుగా ప్రకటించారు. నిజానికి శాశ్వతంగా యుద్ధాన్ని ఆపేసి, ఇరాన్ సహా నష్టపోయిన దేశాల పునర్నిర్మాణంలో పాల్గొనాలి. ఇరాన్ అధినేత ఖమేనీని అంతమొందించి, ఇరాన్‌పై బాంబు దాడులు చేసి సాధించింది మాత్రం శూన్యం. ఓ రకంగా చెప్పాలంటే ఈ యుద్ధంలో ట్రంప్ ప్రథమ దోషి. తరవాతి స్థానం నెతన్యాహూది. వీరి యుద్ధ కాంక్షకు, నిరంకుశ వైఖరికి ప్రపంచ దేశాలు అల్లాడాయి. బాంబు దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మూసివేసింది. దాంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అల్లకల్లోలమైపోతోంది. చమురు ధరలు పెరిగాయి. చమురు అందకుండా పోయింది. నౌకలు ఎక్కడిక్కడే నిలిచి పోయాయి. డాలర్ల లెక్కలో ముడిచమురు ధరలు పెరిగిపోయాయి. దాని వెనువెంటనే ఇతర దేశాల కరెన్సీల, ముఖ్యంగా ఆసియా దేశాల కరెన్సీల విలువలు పడిపోవడం మొదలైంది. దీని ఫలితంగా సంపన్న పెట్టుబడిదారీ దేశాలలో కన్నా ఎక్కువ మోతాదులో మూడవ ప్రపంచ దేశాలలో ద్రవ్యోల్బణం పెరిగిపోతోంది. ఇలా ద్రవ్యోల్బణం పెరిగిపోవడం వలన ప్రజల కొనుగోలు శక్తి హరించుకుపోతోంది. అందువలన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆర్థికమాంద్య ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. చమురుకు కొరత ఏర్పడినందువలన ఎరువుల ఉత్పత్తి తగ్గిపోయింది. దాంతో ఆ ఎరువుల కొరత ఏర్పడింది. దాని ఫలితంగా ఆహారధాన్యాల ఉత్పత్తి దెబ్బ తింటోంది. ముఖ్యంగా మూడవ ప్రపంచ దేశాలలో దుర్భర పరిస్థితుల మధ్య శ్రామిక ప్రజానీకం చిక్కుకుపోతున్నారు. ఇలా ట్రంప్ సాధించిన ఘనతలకు ఇవన్నీ నిదర్శనాలుగా చెప్పకోవాలి. ఈ సంక్షోభానికి దారి తీసిన చట్టవిరుద్ధమైన, అనైతికమైన యుద్ధానికి ముగింపు తాత్కాలికం కారాదు. శాశ్వతంగా యుద్ధాన్ని ముగించేందుకు బేషరతుగా ట్రంప్ అడుగులు వేయాలి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో చమురు చాలా చిన్న విషయమే అయినా, చమురు ధరల పెరుగుదల ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఇంత స్థాయిలో ప్రభావం చూపడం చూస్తున్నాం. ఎందుకంటే చమురు చుట్టే అన్నీ పెనవేసుకుని ఉన్నాయి. సామ్రాజ్యవాద విస్తరణ, ఆక్రమణ యత్నాలకు ప్రధాన కారణం ముడిపదార్థాల మీద అదుపు సంపాదించడమేనని ఇప్పుడు వేరుగా చెప్పాల్సిన పనిలేదు. వెనెజువెలా తరవాత ఇరాన్‌పై దాడి సులభంగా అవుతుందనుకున్న ట్రంప్‌కు ఇదొక పెద్ద షాక్. ఇకముందు ప్రపంచ దేశాలపై దాడులు చేస్తే ఆయా దేశాలు ఎదురుదాడికి సిద్ధంగా ఉంటాయని ట్రంప్ బుద్ధి తెచ్చుకోవాలి. ప్రస్తుత పరిణామాలు ఈ విషయాన్నే బలపరుస్తున్నాయి. ప్రపంచ చమురు ఉత్పత్తుల్లో-ముడి చమురు మాత్రమే కాక దాని నుంచి వచ్చే వివిధ ఉత్పత్తులన్నీ కలుపుకుని-20 శాతం మాత్రమే హోర్ముజ్ జల సంధి ద్వారా రవాణా అవుతుంది. రవాణాకు ఆటంకం ఏర్పడింది. ఇంత చిన్న విషయానికే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఇంత పెద్ద స్థాయిలో సంక్షోభం తలెత్తిందంటే చమురు వంటి ముడిసరుకు ఎటువంటి కీలక పాత్ర పోషిస్తోందో బోధపడుతోంది. అంత కీలకమైన పాత్ర పోషించగలగడానికి కారణం చమురు విశ్వవ్యాప్త వాణిజ్య వస్తువు కావడమే అని గుర్తించాలి. అది ఆర్థిక ఇబ్బందులను సృష్టించగలిగే అవకాశం ఎక్కువగా కలిగి ఉంది. దాని ధర పెరగడం వలన కలిగే ద్రవ్యోల్బణ ప్రభావం అంతే తీవ్రంగా ఉంటుంది. ముడి చమురు ధరలో 10 శాతం పెరుగుదల ఉంటే కలిగే ప్రభావం తక్కువగా ఉంటుంది. ముడిచమురు ధరలో వచ్చే మార్పు ఆర్థిక వ్యవస్థ మీద ఇంతటి తీవ్ర ప్రభావాన్ని కలిగించగలదని ఈ నెల రోజుల్లో మనకు అనుభవంలోకి వచ్చింది.డాలర్ విలువ ముడిచమురు విలువతో ముడిపడిపోయి వుంది. అందుకే డాలర్ ఆధిపత్యం కొనసాగేందుకు అమెరికా డాలర్లను ముద్రించి విడుదల చేస్తోంది. ఆ డాలర్లను స్వీకరించడానికి, వాటి విలువను అంగీకరించడానికి ప్రపంచం కూడా సుముఖంగానే ఉంది. అందుచేత ఇప్పుడు ప్రపంచం అంతా డాలర్లు ఎక్కడబడితే అక్కడ ఉన్నాయి. ఈ పరిస్థితిలో డాలర్ ప్రమాణం ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి దాపురిస్తే మొత్తం పెట్టుబడిదారీ ప్రపంచ స్థిరత్వమే ప్రమాదంలో పడుతుంది. అందుచేత చమురు-డాలర్ ప్రమాణాన్ని నిలబెట్టుకోవడం మరింత కీలకంగా మారింది. అలా నిలబెట్టుకోడానికే చమురును ఉత్పత్తి చేసే దేశాల మీద రాజకీయ ఆధిపత్యాన్ని చెలాయించడానికి అమెరికా పూనుకుంటోంది. అందుకే దాడులుకు తెగిస్తోంది. ముడి చమురుపై పెత్తనం కోసం చేస్తున్న యుద్ధంగా దీనిని యూడాలి. ఇరాన్‌లో ప్రభుత్వాన్ని గద్దె దించేసి తన తొత్తు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలనన్న ధీమాతో అమెరికా ఇరాన్ మీద దాడికి దిగింది. అయతుల్లా ఆలీ ఖమేనీతో సహా ఇరాన్ ఉన్నతాధికారులను అంతం చేసి,ఇరాన్‌ను తన చెప్పుచేతల్లోకి తెచ్చుకోవాలని, అందుకు ఇజ్రాయిల్‌ను వాడుకోవాలని అమెరికా చూసింది. తన డాలర్ సర్వాధిపత్యాన్ని మరింత బలపరుచుకోవాలన్న ఉద్దేశంతో అమెరికా చేసిన ఈ ప్రయత్నం బెడిసి కొట్టిందనే చెప్పాలి. అయితే ప్రపంచం మాత్రం మూల్యం చెల్లించుకుంది. ఇప్పటికైనా ట్రంప్ కళ్లు తెరవాలి.

## ‘మావిగన్’ నచ్చకపోతే ‘అయోధ్య’ అని పేరు పెట్టుకోండి

“ఒకవేళ మావిగన్ నచ్చకపోతే ఆ ప్రాంతానికి అయోధ్య అని పేరు పెట్టుకోండి, కానీ దోపిడీ మాత్రం ఆపండి” అని అన్నారు.ఆడవాళ్లను కించపరిచేలా మాట్లాడినందుకు రాధాకృష్ణ తక్షణమే క్షమాపణలు చెప్పాలని పేర్ని నాని డిమాండ్ చేశారు. కాశీకి వెళ్లి సిగ్గుశరం వదిలేసి వచ్చారా? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో దాదాపు 4 లక్షల కోట్లు అప్పు చేస్తే ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. వాలంటీర్ల విషయంలో ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ఎందుకు బయటపెట్టడం లేదని అడిగారు.కాంట్రాక్టర్ల దగ్గర కమీషన్లు దండుకుంటున్నారని ఆరోపించారు. అమరావతిలో రాధాకృష్ణ ‘బ్యాచ్’ ఎంత పెట్టుబడి పెట్టిందో చెప్పాలని డిమాండ్ చేశారు.


## వచ్చే ఏడాది నా పాదయాత్ర...

గత ప్రభుత్వంలో తాము చేసిన అప్పుల్లో మెజారిటీ వాటా (రూ. 2.73 లక్షల కోట్లు) నేరుగా డీబీటీ ద్వారా ప్రజల ఖాతాల్లోకి చేరిందని తెలిపారు. చంద్రబాబు ఈ రెండేళ్లలోనే రూ. 3.52 లక్షల కోట్ల అప్పు చేశారని... ఈ నిధులన్నీ ఎవరి జేబుల్లోకి వెళుతున్నాయని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల ముందు ప్రకటించిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు చెత్తబుట్టలోకి వెళ్లాయని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ప్రభుత్వం నాశనం చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రగతిని తిరోగమనంలోకి నెట్టారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ప్రజల పక్షాన పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని కేడర్‌కు దిశా నిర్దేశం చేశారు.

## ఎన్నికల సంఘం బిజెపికి అనుకూలంగా పనిచేస్తోంది

ఎన్నికల సంఘం బిజెపికి అనుకూలం. బిజెపి చెప్పినట్టే పనిచేస్తుంది. బిజెపి నుంచి నేరుగా అందే ఆదేశాలను ఇసి తీసుకుంటుంటోందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ విషయం ఇప్పుడు బహిరంగమైంది. ఇది అత్యంత దురదృష్టకరం అని కేజ్రీవాల్ ఎక్స్ పోస్టులో ఇసిని విమర్శించారు.

## జాతీయ రహదారుల నిర్మాణంతోనే జాతి నిర్మాణం



రహదారి నిర్వహణకు ప్రామాణికతను నిర్దేశించాలి. స్థానికంగా భౌగోళిక పరిస్థితులు, వాతావరణం అంశాలను పరిగణనలోకి తీసుకుని రోడ్ల నిర్వహణలో చర్యలు చేపట్టాలి. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు, బ్లాక్ కాటన్ సాయిల్ ఉన్న చోట హైబ్రీడ్ మోడల్ లో బీటీ లేదా వైట్ ట్యాప్ రోడ్ల నిర్మాణం చేపడితే బాగుంటుంది. కాలువలు ఉన్న 570 కిలోమీటర్ల మేర రహదారులు పదే పదే ధ్వంసం అవుతున్నాయి. ఇలాంటి ప్రాంతాల్లో ఏ మెటీరియల్‌తో రోడ్ల నిర్మాణం జరిగితే బాగుంటుందనేది ఆలోచన చేయాలి. దీనిపై యూనివర్శిటీల్లో అధ్యయనం చేయిస్తే కొత్త ఆవిష్కరణలు వస్తాయి. గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో రోడ్ల మరమ్మతులు చేపట్టండి. గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో మొత్తంగా 471 గ్రామాల్లో రోడ్లను మరమ్మత్తులు చేపట్టాలి. గ్రేటర్ రాజమహేంద్రవరం పరిధిలో చేపట్టే రోడ్ల అభివృద్ధి అనేది అన్ని ప్రాంతాలకు రోల్ మోడల్‌గా నిలిచేలా పనులు చేపట్టాలి. పుష్కరాలకు ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో రూ.400 కోట్లతో 531 కిలోమీటర్ల పొడవైన రహదారులను అభివృద్ధి చేయాలి. దీని కోసం సాస్కీ నిధులను వినియోగించుకోవాలి. కుంభమేళా తరహాలో పుష్కరాలకు నిధులు ఇవ్వాలని కోరుతూ కేంద్రానికి లేఖ రాయాలని’ అని సీఎం సూచించారు.

**పోర్టుల అనుసంధానానికి ప్రాధాన్యత**

“రాష్ట్రంలోని పోర్టులను కనెక్ట్ చేసేలా జాతీయ రహదారుల నిర్మాణం చేపట్టాలి. ఆర్థిక లావాదేవీలకు కేంద్రంగా పోర్టులు ఉన్నాయి. పోర్టులను కనెక్ట్ చేసేలా పశ్చిమ భారతంలో గుజరాత్ మోడల్ అలానే ఉంది. తూర్పు భారతంలో తీర ప్రాంతం, పోర్టుల విషయంలో ఏపీ కీలకంగా ఉంది. ఈస్ట్-వెస్ట్ కారిడార్ గా జాతీయ రహదారుల నిర్మాణం జరగాలి. ఈ రకమైన కనెక్టివిటీని పెంచడం ద్వారా లాజిస్టిక్స్ వ్యయం గణనీయంగా తగ్గించటమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలి. లాజిస్టిక్స్ రంగాన్ని రాష్ట్రంలో అభివృద్ధి చేసేలా పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టాలి. దీని నిమిత్తం ఏపీ లింక్ ద్వారా ఆర్థిక వనరుల్ని సమకూరేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. మౌలిక సదుపాయాల ద్వారా సామాన్యుడికి సౌకర్యాలు పెరగాలి, ఇదే సమయంలో ఆర్థిక లావాదేవీలు జరగాలి. ప్రభుత్వం ప్రజాధనాన్ని అభివృద్ధి కోసం ఖర్చు చేస్తోంది. ప్రతి పైసా సద్వినియోగం కావాలి. అత్యుత్తమ ఫలితాలు రావాలి. ప్రస్తుతం 73 శాతం కార్గో రోడ్ రవాణ ద్వారానే వెళ్తోంది. రైల్వే ద్వారా వెళ్లే కార్గో వ్యయం తక్కువగా ఉన్నట్టే రహదారుల కార్గో వ్యయం కూడా తగ్గాల్సిన అవసరం ఉంది. మూలపేట, విశాఖ, గంగవరం, కాకినాడ, మచిలీపట్నం, రామాయపట్నం, కృష్ణపట్నం పోర్టుల మధ్యనున్న ప్రాంతాలను అనుసంధానిస్తూ జాతీయ రహదారుల నిర్మాణం జరగాలి. ఆయా పోర్టులను అనుసంధానం చేసే సమయంలో ఆయా పోర్టులకు సమీపంలోని పొరుగు రాష్ట్రాల సరిహద్దులను కలుపుకుని వెళ్లేలా ప్రధాన రహదారులు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాలు ఉండాలి. రహదారుల నిర్మాణం వల్ల ఎకనామిక్ యాక్టివిటీ పెరగాలి. జాతీయ రహదారులకు సమీపంలో ఉండే ప్రాంతాల అభివృద్ధి జరగాలి. జాతీయ రహదారులతో పాటు దేశ నిర్మాణం జరగాలి. ఏపీ పారిశ్రామిక, ఉద్యాన ఉత్పత్తుల కేంద్రంగా మారుతోంది. జాతీయ అంతర్జాతీయ మార్కెట్లకు కనెక్టు చేసేలా రహదారులు రావాలి. వివిధ నగరాలకు రింగ్ రోడ్లు వస్తే ఆయా ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు విస్తృతం అవుతాయి. పొరుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రధాన నగరాలను ఏపీని కనెక్టు చేసేలా రహదారుల నిర్మాణం జరగాలి. ఖరగ్ పూర్-అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే, హైదరాబాద్-శ్రీశైలం డోర్నాల హైవే, కల్వకుర్తి-నంద్యాల హైవే వంటి జాతీయ రహదారుల నిర్మాణం జరిగితే కనెక్టివిటీ మరింత పెరుగుతుంది. వివిధ కారిడార్ల ద్వారా 1335 కిలోమీటర్ల జాతీయ రహదారుల రెండేళ్లలో అందుబాటులోకి వస్తాయి. ఈ ఏడాదిలో రూ.24,502 కోట్ల విలువైన ప్రాజెక్టులు పూర్తి కావాలి. రాజమండ్రి, కాకినాడ, తిరుపతి, కర్నూలు, నెల్లూరు ప్రాంతాల్లో అవుటర్ కారిడార్ మోడల్స్ ను అధ్యయనం చేయాలి.” అని ముఖ్యమంత్రి నిర్దేశించారు.

**ఈవీలతో తక్కువ రవాణా వ్యయం**

“అతి తక్కువ వ్యయంతో ప్రజా రవాణా అందుబాటులోకి రావాలి. దీనికి ఈవీ బస్సుల వినియోగం సరైన మార్గం. క్లీన్ ఫ్యూయెల్ వినియోగం ఎక్కువ జరిగితే ఖర్చు తగ్గుతుంది. ఫలితాలు ప్రజలకు అందుతాయి. సోలార్ పవర్ ను సమర్థంగా నిర్వహించడం ద్వారా విద్యుత్ కొనుగోలు ధరను సుమారు రూ.1 మేర తగ్గించ గలిగాం. కాస్ట్ ఆప్టిమైజేషన్ ఆఫ్ ఫ్యూయల్ విధానంపై దృష్టి సారిస్తే తక్కువ ఖర్చు.. ఎక్కువ సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి. ఈవీ బస్సులకు కిలోమీటరుకు రూ.72 వ్యయం అవుతోంది. వివిధ మోడళ్లను అధ్యయనం చేసి అతి తక్కువ వ్యయంతో ఈవీలను ఆపరేట్ చేయాలి. ఛార్జింగ్ స్టేషన్లు, బ్యాటరీ స్టాండర్డైజేషన్ లాంటి అంశాలను పరిశీలించాలి. అన్నీ కేటగిరీల్లోనూ ఏపీ ఈవీ బస్సులే ఉండాలి. ఈ సైకిళ్ల వినియోగం మరింతగా పెంచేలా ప్రమోట్ చేయాలి. ఈ-సైకిళ్లు మాస్ ట్రాన్ పోర్టుగా మారేంతగా ప్రజలకు అవగాహన కల్పించాలని” సీఎం స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశానికి మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఆర్టీసీ ఎండీ బాలసుబ్రహ్మణ్యం, జాతీయ రహదారుల సంస్థ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## శాంతి పరిరక్షణకు ఇరాన్ పది సూత్రాలు

అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్‌పై తమ దాడులను పూర్తిగా నిలిపివేస్తే, గల్ఫ్ ప్రాంతమంతటా తమ సైన్యం కూడా ప్రతీకార చర్యలను ఆపివేస్తుందని ఇరాన్ పేర్కొంది.

మధ్యప్రాచ్యంలో ప్రకటించిన రెండు వారాల కాల్పుల విరమణకు సానుకూలంగా స్పందిస్తూనే, తమ వైఖరిలో దృఢంగా ఉంటామని ఇరాన్ తెలిపింది. ఇరాన్ ముందుకు తెచ్చిన ప్రతిపాదనలలోని ప్రధాన డిమాండ్లు:

1. మధ్యప్రాచ్యంలోని అన్ని సైనిక స్థావరాల నుండి అమెరికా బలగాలు పూర్తిగా ఉపసంహరించుకోవాలన్నది ఇరాన్ ప్రధాన డిమాండ్.
2. ఇరాన్‌పై సైనిక చర్యలను కాలపరిమితి లేకుండా శాశ్వతంగా నిలిపివేయాలి.
3. ఇరాక్, లెబనాన్ మరియు యెమెన్‌లపై అమెరికా మరియు దాని మిత్రదేశాలు విధించిన చమురు ఆంక్షలను తక్షణమే మరియు పూర్తిగా ఎత్తివేయాలి.
4. ప్రపంచంలోని ప్రధాన చమురు రవాణా మార్గమైన హోర్ముజ్ జలసంధిని తెరవాలి.
5. హోర్ముజ్ జలసంధి గుండా జరిగే రవాణాను, ఇరాన్ సాయుధ దళాలతో సమన్వయం చేసుకునే ఒక నియంత్రిత వ్యవస్థ కిందకు తీసుకురావాలి. ఈ జలాలపై తన సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవడానికి ఈ చర్య అత్యవసరమని ఇరాన్ స్పష్టం చేసింది.
6. అమెరికా-ఇజ్రాయి ల్ సంకీర్ణ దళాల వైమానిక దాడులు మరియు దండయాత్రల వల్ల కలిగిన అన్ని




నష్టాలకు ఇరాన్ కు పూర్తి పరిహారం చెల్లించాలి.

7. ఇరాన్ వాణిజ్య, ఆర్థిక రంగాలను పట్టిపీడిస్తున్న అన్ని ఆంక్షలను ఎత్తివేయాలి.
8. అమెరికా ఒత్తిడి కారణంగా విదేశీ బ్యాంకులలో స్తంభింపజేసిన ఇరాన్ ఆస్తులన్నింటినీ తక్షణమే విడుదల చేయాలి.
9. తాము అణ్వాయుధాలను నిర్మించబోమని ఇరాన్ తన దృఢమైన వైఖరిని పునరుద్ఘాటిస్తుందని కూడా ఈ ఒప్పందంలో పేర్కొనబడింది.
10. ఈ షరతులను అంగీకరిస్తే, అమెరికాతో తక్షణమే కాల్పుల విరమణ అమల్లోకి వస్తుందని కూడా ఇరాన్ పేర్కొంది.

అమెరికా, ఇజ్రాయి ల్‌ల బెదిరింపులకు తలొగ్గకుండా, తన సొంత గడ్డపై తన హక్కులను కాపాడుకుంటూ ఇరాన్ ఈ ప్రతిపాదనలను ముందుకు తెచ్చింది. కేవలం రెండు వారాల కాల్పుల విరమణకు మించి, మధ్యప్రాచ్యంలో సామ్రాజ్యవాద జోక్యాలకు శాశ్వత పరిష్కారం కావాలన్న ఇరాన్ వైఖరి ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది.

## మూడేళ్లలో అమరావతి నిర్మాణం ఎలా సాధ్యం?: తమ్మినేని సీతారాం

- అమరావతి కూటమి ప్రభుత్వానికి ఏటీఎంలా మారిందన్న తమ్మినేని
- అమరావతికి రూ. 2 లక్షల కోట్లు అవసరమవుతాయని వ్యాఖ్య
- మూడేళ్లలో నిర్మాణం ఎలా సాధ్యమని ప్రశ్న



**ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :** అమరావతి రాజధాని నిర్మాణం ఆచరణ సాధ్యం కాదని, అది కేవలం కూటమి ప్రభుత్వానికి ఏటీఎంలా మారిందని వైసీపీ సీనియర్ నేత తమ్మినేని సీతారాం విమర్శించారు. తాడేపల్లిలో జగన్ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఆయన, రాజధాని విషయంలో ప్రస్తుత ప్రభుత్వ తీరును తప్పుబట్టారు.

అమరావతి నిర్మాణానికి రూ. 2 లక్షల కోట్లు అవసరమని, కేవలం మూడేళ్లలో ఇది ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. అసలు రాజధానిగా అమరావతిని ఎంపిక చేయడమే ఒక పెద్ద తప్పని ఆయన వ్యాఖ్యానించారు. జగన్ ప్రతిపాదించిన ‘మావిగన్’ ప్లాన్‌కు తమ్మినేని పూర్తి మద్దతు తెలిపారు. అతి తక్కువ ఖర్చుతో అద్భుతమైన మౌలిక వసతులు కల్పించే అవకాశం ఉన్న ఈ కారిడార్‌ను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.భారీ నిధులు ఎక్కడి నుంచి తెస్తారో చెప్పకుండా అమలు సాధ్యం కాని హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆచరణాత్మకమైన పరిష్కారాల వైపు వెళ్లాలని ఆయన సూచించారు.

## దక్షిణాదిలో వీచే చల్లని గాలిని తుఫానుగా మార్చవద్దు

ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్న తరుణంలో మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు ఆమోదం కోసం పార్లమెంటు ప్రత్యేక సమావేశం జరపడమేంటి? అని స్టాలిన్ కేంద్రాన్ని ప్రశ్నించారు. ఇటీవల ఏప్రిల్ 1 నుంచి జనాభాగణన ప్రారంభం అవుతుందని కేంద్రం ప్రకటించింది.

అయితే ఈ జనగణన ప్రక్రియను కూడా కేంద్రం ఎందుకు రహస్యంగా ఉంచింది అని ఆయన ప్రశ్నించారు. దీనిపై దక్షిణాది రాష్ట్రాల ప్రజల ఆందోళనలను పరిష్కరించి, పారదర్శకతను నిర్ధారించాలని స్టాలిన్ సామాజిక మాధ్యమం ఎక్స్ పోస్టులో ప్రధానిని కోరారు.నియోజకవర్గాల పునర్విభజన అనేది చాలా ప్రమాదం. ఈ ప్రయత్నాలతో భారతదేశం నియంతృత్వంవైపు జారుకుంటోందా? అని స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేశారు. దక్షిణాదిలో వీస్తున్న చల్లనిగాలిని తుఫానుగా మార్చొదు అని స్టాలిన్ మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గౌరవనీయ ప్రధానమంత్రి దక్షిణాది ప్రజలు లేవనెత్తిన న్యాయమైన ప్రశ్నలకు తప్పక సమాధానం ఇవ్వాలి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను ఎలా నిర్వహించాలనుకుంటుందో పారదర్శకంగా ప్రకటించకుండా మొత్తం ప్రక్రియను ఎందుకు రహస్యంగా ఉంచింది? అని స్టాలిన్ ప్రశ్నించారు.



2001లో అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి నియోజకవర్గాల పునర్విభజనను 25 ఏళ్లపాటు వాయిదా వేసినట్లే, అదేవిధంగా ప్రధాని మోడీ చేయాలని దక్షిణాది రాష్ట్రాలు చేసిన న్యాయమైన డిమాండ్‌కు ప్రధాని మోడీ స్పందన ఏమిటి? ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్న సమయంలోనే పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాల్సిన అత్యవసర అవసరం ఏమిటి? ఏప్రిల్ 29 తర్వాత పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని ప్రతిపక్ష నాయకుల న్యాయమైన అభిప్రాయాన్ని విస్మరించడంలో ఉన్న రహస్యం ఏమిటి? అని స్టాలిన్ కేంద్రాన్ని ప్రశ్నించారు.

అసలు సంప్రదింపుల కోసం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయకుండా అత్యంత ముఖ్యమైన రాజ్యాంగ సవరణలు చేపాట్టాలనే ప్రయత్నం నియంతృత్వం వైపు వేసే అడుగు కాకపోతే మరేమిటి? ప్రతిపక్ష పార్టీలు, మీడియా అడిగిన ప్రశ్నలకు సైతం మోడీ సమాధానం ఇవ్వరు. కనీసం ప్రజల ప్రశ్నలకైనా సమాధానం ఇస్తారా? అని స్టాలిన్ క్వశ్చన్ చేశారు. దక్షిణాది రాష్ట్రాల హక్కులను దెబ్బతీస్తూ, ఉత్తరాదికి అధికారాన్ని కట్టబెట్టే కేంద్ర బిజెపి ప్రభుత్వ చర్యలను డిఎంకె చూస్తూ ఊరుకోదు అని స్టాలిన్ నొక్కి చెప్పారు. ఇక్కడ నివశిస్తున్న ప్రజల భవిష్యత్తు ముఖ్యం. మాకు ఎంత ఖర్చయినా సరే, మా అనుమతి లేకుండా, మాతో కనీసం మాట్లాడకుండా ఈ విషయంలో తీసుకున్న ఏ నిర్ణయానికి మేము అంగీకరించము. మేము న్యాయమైన పునర్విభజనను డిమాండ్ చేస్తున్నాము అని ఎక్స్ పోస్టులో స్టాలిన్ పేర్కొన్నారు.

## మచిలీపట్నాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దుతాం





**మంత్రి కొల్లు రవీంద్ర**

**నీటి సరఫరా, డ్రైనేజీ, వీధి దీపాలపై ప్రత్యేక దృష్టి**

**అమృత్ పథకం ద్వారా రూ.75 కోట్ల నిధుల వినియోగం**

**విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై కఠిన చర్యలు**

**మున్సిపల్ కార్పొరేషన్ సమీక్షా సమావేశంలో మంత్రి కీలక ఆదేశాలు**

మచిలీపట్నం, (ప్రజాభూమి కృష్ణాజిల్లా బ్యూరో):

మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్‌ను రాష్ట్రంలోనే అత్యుత్తమ ఆదర్శ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. బుధవారం నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నీటి సరఫరా, డ్రైనేజీ, విద్యుత్, పారిశుద్ధ్యం మరియు అమృత్ 2.0 పథకం పనులపై అధికారులతో మంత్రి సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. మౌలిక వసతుల కల్పనే ధ్యేయంనగర ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడంలో రాజీ పడే ప్రసక్తే లేదని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. గతంలో మన హయాంలోనే 8 రిజర్వాయర్లు నిర్మించామని, ప్రస్తుతం ఉన్న 14 రిజర్వాయర్ల ద్వారా జోనల్ విధానంలో అంతరాయం లేకుండా నీరు అందించాలని ఆదేశించారు. మరో 4 కొత్త రిజర్వాయర్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అమృత్ పథకం కింద మంజూరైన రూ.65 నుంచి రూ.75 కోట్ల నిధులతో పైప్‌లైన్ల మార్పిడి, మురుగునీటి శుద్ధి ప్లాంట్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. రూ.13 కోట్లతో నగరంలోని 122 ప్రాంతాల్లో ఉన్న డ్రైనేజీ గ్యాప్‌లను పూడ్చి, మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని మంత్రి భరోసా ఇచ్చారు.24 గంటల పర్యవేక్షణ.. కొత్త వీధి దీపాలునగరంలో పారిశుద్ధ్యం, నీటి సరఫరాను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు మున్సిపల్ కార్యాలయంలో 24 గంటల సిసిటివి కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. అలాగే, చీకటి ప్రాంతాలను వెలుగులతో నింపేందుకు ఇప్పటికే ఉన్న 12,349 దీపాలకు అదనంగా మరో 2,000 కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.బకాయిలు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించండినగరాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అవసరమని, పెండింగ్‌లో ఉన్న రూ.24 కోట్ల ఆస్తి పన్నులు, అద్దె బకాయిలను సకాలంలో చెల్లించాలని మంత్రి కోరారు. మున్సిపాలిటీపై ఉన్న రూ.20 కోట్ల విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించి, కార్పొరేషన్‌ను ఆర్థికంగా బలోపేతం చేయాలని సూచించారు. 42వ ర్యాంకు నుంచి టాప్-10 లోకి..ప్రస్తుతం 42వ స్థానంలో ఉన్న మచిలీపట్నం కార్పొరేషన్‌ను రాష్ట్రంలోనే మొదటి 10 ర్యాంకుల్లోకి తీసుకురావడానికి అధికారులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. "ప్రజలకు సేవలందించడంలో ఏ అధికారి నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవు" అని మంత్రి గట్టిగా హెచ్చరించారు.ఈ సమావేశంలో నగర కమిషనర్ బాపిరాజు, సహాయ కమిషనర్ గోపాలరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, వివిధ డివిజన్ల నాయకులు, కూటమి ముఖ్య నేతలు మరియు అన్ని విభాగాల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి: జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మడిచర్ల పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ - విద్యార్థులతో ముఖాముఖి**

**తెల్లవారుజామున 5 గంటలకే నిద్రలేచి చదవాలి: విద్యార్థులకు కలెక్టర్ సూచన**

**చెరువు ఆక్రమణలు తొలగించి, పూడిక తీయాలని అధికారులకు ఆదేశం**

మచిలీపట్నం/గన్నవరం, (ప్రజాభూమి కృష్ణాజిల్లా బ్యూరో):



విద్యార్థులు కేవలం మార్కుల కోసమే కాకుండా, జ్ఞాన సముపార్జన కోసం చదవాలని, క్రమశిక్షణతో కూడిన చదువే వారిని ఉన్నత స్థానాలకు చేరుస్తుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. బుధవారం మధ్యాహ్నం గన్నవరం నియోజకవర్గం, బాపులపాడు మండలం మడిచర్ల గ్రామంలో కలెక్టర్ పర్యటించి, అక్కడి ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థులతో మమేకమైన కలెక్టర్పాఠశాలలోని 9వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ కాసేపు ముచ్చటించారు. ప్రతిరోజూ ఉదయం 5 గంటలకే నిద్రలేస్తున్నారా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

ఒత్తిడి లేని చదువు: పరీక్షలకు రెండు మూడు నెలల ముందు చదవడం వల్ల విద్యార్థులు ఒత్తిడికి గురవుతారని, ఫలితంగా ఆశించిన మార్కులు రావని పేర్కొన్నారు. ఇప్పటి నుంచే ప్రతిరోజూ ఉదయం 5 గంటలకే లేచి చదవడం అలవాటు చేసుకోవాలని సూచించారు.



రాత నైపుణ్యం: నిత్యం ఏదో ఒక అంశంపై ఒక పేజీ వ్యాసం రాసే అలవాటు చేసుకోవాలని, ఇది విద్యార్థుల ఆలోచనా శక్తిని పెంచుతుందని తెలిపారు.

వెనుకబడిన విద్యార్థులపై దృష్టి: చదవడం, రాయడంలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారికి తెలుగు, ఆంగ్లం మరియు గణితంలో మెరుగైన శిక్షణ ఇవ్వాలని వాలంటీర్లను ఆదేశించారు.చెరువు ఆక్రమణలపై కలెక్టర్ సీరియస్అనంతరం గ్రామంలోని చెరువును కలెక్టర్ పరిశీలించారు. గతంలో 98 ఎకరాలు ఉన్న చెరువు, ఆక్రమణల వల్ల 72 ఎకరాలకు తగ్గిపోయిందని సాగు నీటి సంఘాల ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. చెరువు కట్ట దెబ్బతినడం వల్ల మంచినీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయని వారు విన్నవించారు.కలెక్టర్ తక్షణ చర్యలు:కార్యక్రమంలోనే స్పందించిన కలెక్టర్ డీకే బాలాజీ.. చెరువు కట్టను వెంటనే బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. చెరువులోని ఆక్రమణలను తక్షణమే తొలగించాలని, ఉపాధి హామీ పథకం కింద పూడిక తీత పనులు చేపట్టి చెరువు పూర్వ వైభవం తీసుకురావాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.పర్యటనలో పాల్గొన్న అధికారులుఈ కార్యక్రమంలో డ్వామా పీడీ శివప్రసాద్, జలవనరుల శాఖ ఎస్ఈ గుణకర్, భూగర్భ జలశాఖ డీడీ విజయవర్ధన్, ఏడీ బిందుశ్రీ, తహసీల్దార్ మురళీకృష్ణ, ఎంపీడీవో జోగేశ్వరరావు, ఎంఈఓలు విజయ్, రామ్ బాలాసింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మైథిలి, సాగునీటి సంఘాల అధ్యక్షులు దేవినేని సత్యనారాయణ, పుట్టా జగన్మోహన్ రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెదప్రోలు లోనీ ప్రశాంత్ నగర్‌లో కాకి శ్రీనివాసరావు జ్ఞాపకార్థం చలివేంద్రం ప్రారంభం

అవనిగడ్డ / మోపిదేవి ప్రజాభూమి ప్రతినిధి




కృష్ణాజిల్లా మోపిదేవి మండలం పెదప్రోలు గ్రామం ప్రశాంత్ నగర్‌లో కాకి శ్రీనివాసరావు జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు చలివేంద్రం ఏర్పాటు చేసి 500 మందికి మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చల్లపల్లి సీఐ కే ఈశ్వరరావు మరియు మోపిదేవి ఎస్సై పామర్తి గౌతమ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వేసవి వేడిని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఉపశమనం కలిగించేలా చలివేంద్రం ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమమని పోలీసులు తెలిపారు. గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. 500 మందికి చల్లని మజ్జిగను పంపిణీ చేశారు.కాకి శ్రీనివాసరావు గారి జ్ఞాపకార్థంగా కుటుంబ సభ్యులు ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు అని తెలిపారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందించారు.

## ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసి పడతాం..

## రైతులకు సాగునీటి భరోసా కల్పిస్తాం





**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

**ఏలూరు జిల్లా బాణంపేటలో 'ఇంజెక్షన్ బావుల'ను పరిశీలించిన కలెక్టర్**

**తక్కువ ఖర్చుతో భూగర్భ జలాల పెంపునకు ఇవే మేలైన మార్గం**

**కృష్ణా జిల్లాలోనూ జలధార - నీటి భద్రత కార్యక్రమం ద్వారా చెరువుల పునరుద్ధరణ**

ఏలూరు / మచిలీపట్నం (ప్రజాభూమి కృష్ణాజిల్లా బ్యూరో):

జిల్లాలో ప్రతి వర్షపు నీటి బొట్టును భూమిలోకి ఇంకింపజేసి, భూగర్భ జల మట్టాలను పెంచడం ద్వారా రైతులకు శాశ్వత సాగునీటి భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ స్పష్టం చేశారు. బుధవారం ఉదయం ఆయన ఏలూరు జిల్లా పెదవేగి మండలం బాణంపేటలో రైతు పర్వతనేని బాబ్జీ స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకున్న 'ఇంజెక్షన్ బావుల'ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఇంజెక్షన్ బావుల పనితీరుపై కలెక్టర్ ఆరాఈ సందర్భంగా ఇంజెక్షన్ బావుల నిర్మాణం, అవి భూగర్భ జలాలను ఎలా రీచార్జ్ చేస్తాయనే వివరాలను కలెక్టర్ రైతును అడిగి తెలుసుకున్నారు. గంటకు లక్ష లీటర్ల చొప్పున, రోజుకు సుమారు 20 లక్షల లీటర్ల నీటిని ఈ బావుల ద్వారా భూమిలోకి పంపవచ్చని, దీనివల్ల చుట్టుపక్కల గ్రామాల్లో భూగర్భ జలాలు గణనీయంగా పెరిగాయని రైతు వివరించగా, కలెక్టర్ ఆ ప్రయత్నాన్ని అభినందించారు. కృష్ణా జిల్లాలో అమలుకు ప్రణాళికలుఅనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు:

జలధార - నీటి భద్రత: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జలధార - జలహారతి' కార్యక్రమం ద్వారా వర్షపు నీటిని వృథా పోనివ్వకుండా చెరువులను నింపడమే ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ పేర్కొన్నారు.

తక్కువ ఖర్చుతో అధిక ప్రయోజనం: కృష్ణానది నీరు సముద్రంలో వృథాగా కలవకుండా చూడాలంటే పెద్ద ఆనకట్టలు అవసరమని, అయి తే వాటికి ఖర్చు ఎక్కువ అవుతుందని తెలిపారు. వీటికి ప్రత్యామ్నాయంగా ఇలాంటి 'ఇంజెక్షన్ బావుల ను' నిర్మిస్తే తక్కువ ఖర్చుతో సహజ సిద్ధంగా జలవనరులను కాపాడుకోవచ్చన్నారు.


క్షేత్రస్థాయి అధ్యయనం: కృష్ణా జిల్లాలో భూగర్భ జలాలు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఇటువంటి నిర్మాణాలు చేపట్టేందుకు ఏలూరు జిల్లాలోని బాణంపేటను ఒక మోడల్‌గా తీసుకుని అధ్యయనం చేస్తున్నామని వెల్లడించారు.

రైతులకు ఆర్థి క బలోపేతమే లక్ష్యం రైతులకు సాగునీటి కొర త లేకుండా చూడటం ద్వారా వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని కలె క్టర్ డీకే బాలాజీ పునరుద్ఘాటించారు. జిల్లాలో ని అన్ని చెరువులను వర్షపు నీటితో నింపి, ఎల్లప్పు డూ సాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట డ్వామా పీడీ శివ ప్రసాద్, జలవనరుల శాఖ ఎస్ఈ గుణకర్, భూగర్భ జల శాఖ డీడీ విజయవర్ధన్, ఏలూరు జిల్లా డీడీ కోదండరాం, ఏడీ బిందుశ్రీ మరియు ఇతర అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## మోపిదేవి దేవస్థాన భూముల్లో అక్రమ నిర్మాణాలు

### హైకోర్టును ఆశ్రయించిన స్థానికులు

అవనిగడ్డ / మోపిదేవి ప్రజాభూమి ప్రతినిధి




రాష్ట్రంలో భూ వ్యవహారాల నిర్వహణలో పారదర్శకత లేకపోవడం, రెవెన్యూ శాఖలో అవినీతి పెచ్చుమీరడం పట్ల ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. భూ సమస్యల పరిష్కారంలో స్పష్టత తీసుకురావాలని ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు పలుమార్లు హెచ్చరించినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు మారడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

సీఎం ఆదేశాలు పట్టించుకోని అధికారులు

ఇటీవల కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి భూముల వివాదాల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భూ కబ్జాలు, అవినీతి చర్యలపై అవసరమైతే పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాల కింద చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. అయినప్పటికీ కొందరు తహసీల్దార్లు ఈ ఆదేశాలను విస్మరిస్తూ తమ స్వేచ్ఛానుసారంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

మోపిదేవిలోని దేవస్థాన భూములపై అక్రమాలు

కృష్ణా జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం కు చెందిన భూముల విషయంలో తీవ్ర అక్రమాలు వెలుగుచూస్తున్నాయి. సర్వే నం. 633లో ఉన్న దేవస్థాన భూమిని ప్రైవేట్ వ్యక్తికి అనుకూలంగా మార్చుతూ స్థానిక తహసీల్దార్ ఆమోదం ఇవ్వడం పెద్ద వివాదంగా మారింది.రెవెన్యూ రికార్డులు ఆ భూమి ప్రభుత్వ/దేవాదాయశాఖకు చెందినదిగా స్పష్టం చేస్తున్నప్పటికీ, అనుభవదారుడిగా మరో వ్యక్తిని గుర్తిస్తూ సర్టిఫికెట్ జారీ చేయడం అనేక అనుమానాలకు తావిస్తోంది.

అక్రమ నిర్మాణాలు తొలగించి ప్రభుత్వ భూమి ని స్వాదీనం చేసుకోవాలి.-ఏపీ హై కోర్టు

ఈ అక్రమాలపై పలుమార్లు ఫిర్యాదులు చేసినా ఫలితం లేకపోవడంతో, ప్రభుత్వ భూమి రక్షణ కోసం పిటీషనర్ బాల దుర్గా రామ ప్రసాద్ ఏపీ హై కోర్టు ను ఆశ్రయించారు. డబ్ల్యూ .పి (పిల్ ) No 76/2026గావిచారణ కు స్వీకరించిన ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం, గతంలో ఇచ్చిన డబ్ల్యూ .పి (పిల్ ) No. 140/2022 ఉత్తర్వులు ఈ కేసుకూ వర్తిస్తాయని స్పష్టం చేసింది.అక్రమ నిర్మాణాలను తొలగించి, ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని కోర్టు కఠిన ఆదేశాలు జారీ చేసింది.

న్యాయవాది వాదనలు కీలకం – కేసుకు మలుపు

ఈ కేసులో పిటీషనర్ తరపున వాదించిన ప్రముఖ న్యాయవాది ఏలూరు శేష మహేష్ బాబు కోర్టు ముందు సమగ్రంగా వాస్తవాలను ఉంచుతూ, రెవెన్యూ రికార్డులు, చట్టపరమైన అంశాలను స్పష్టంగా వివరించారు.అతని బలమైన వాదనలు కేసుకు కీలక మలుపు తిప్పినట్లు న్యాయవర్గాలు భావిస్తున్నాయి. ప్రభుత్వ భూముల రక్షణలో ఈ వాదనలు ముఖ్య పాత్ర పోషించాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.


ప్రజల్లో ఆగ్రహం – చర్యలు ఎప్పుడు?

దేవస్థాన భూములపై జరుగుతున్న అక్రమాలు, అధికారుల నిర్లక్ష్యం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోర్టు ఆదేశాల నేపథ్యంలో అయినా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటారా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

## మహిళల గౌరవం విషయంలో వైఎస్ఆర్‌సిపి ఎప్పుడో చచ్చిపోయింది

-రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ చైర్పర్సన్ వాసిరెడ్డి పద్మ

అమరావతి ప్రజా భూమి ప్రతినిధి



మహిళల గౌరవం విషయంలో వైఎస్ఆర్‌సిపి చాలా కాలం క్రితమే తన నైతిక హక్కును కోల్పోయిందని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ చైర్పర్సన్ వాసిరెడ్డి పద్మ తీవ్రంగా విమర్శించారు. అదే పార్టీ ఇప్పుడు మహిళలను అడ్డం పెట్టుకుని ఆంధ్రజ్యోతి కార్యాలయాల ముందు ధర్నాలు చేయడం విచిత్రంగా ఉందని ఎద్దేవా చేశారు.ఈరోజు విడుదల చేసిన వీడియో సందేశంలో ఆమె మాట్లాడుతూ, అసెంబ్లీలో ఒక సీనియర్ ముఖ్యమంత్రి భార్యను అవమానించినప్పుడు నవ్విన నాయకులు, ఇప్పుడు మహిళల గౌరవం గురించి రోడ్లపైకి రావడం హాస్యాస్పదంగా ఉందన్నారు.కన్నతల్లి మీద అసభ్య పోస్టులు వచ్చినప్పుడు స్పందించని వారు, "భార్య" అనే పదం ప్రస్తావించారని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేయడం వారి రాజరిక మనస్తత్వాన్ని చూపుతుందని విమర్శించారు.

రాజధాని అమరావతి అంశంలో దేశమంతా మద్దతు పలుకుతున్నప్పటికీ, తమ నేతకు నిజం చెప్పే ధైర్యం లేని నాయకులు ఇప్పుడు ధర్నాలు చేస్తూ సవాళ్లు విసరడం సిగ్గుచేటని ఆమె అన్నారు.రాజధానిపై పార్టీలో ఒక సమావేశం ఏర్పాటు చేయాలని అడిగే సత్తా లేని నాయకులు ధర్నాలు, ఆందోళనలు చేయడం పట్ల ప్రజలు అసహ్యం వ్యక్తం చేస్తున్నారన్నారు.వైసిపి నాయకులు రాజరిక, రాతియుగ ధోరణులను విడిచిపెట్టి ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాలని వాసిరెడ్డి పద్మ హితవు పలికారు.




## రాష్ట్రంలో చంద్రన్న బీమాని తిరిగి ప్రారంభించాలి

**భీశెట్టి బాబ్జి ముఖ్యమంత్రి కి లేఖ రాసిన లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి**


విజయవాడ సెంట్రల్ ప్రజాభూమి ప్రతినిధి :

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో చంద్రన్న బీమా పథకాన్ని తిరిగి ప్రారంభించాలని ఏపీ లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కోరారు బుధవారం విజయవాడ ప్రెస్ క్లబ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి రాసిన లేఖను విడుల చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు తన సుదీర్ఘ రాజకీయ చరిత్రలోనే ప్రవేశపెట్టిన సంక్షేమ పథకంలో చంద్రన్న బీమా గొప్పదని 2017 నుండి 2019 వరకూ రాష్ట్రంలో సుమారు 5 లక్షల కుటుంబాలకు పైగా ప్రభుత్వం నుండి అత్యవసర ఆర్థిక సహాయం అందిందని 2017 అక్టోబరు 2 గాంధీ జయంతి సందర్భంగా ప్రారంభించిన ఈ పథకంలో వైట్ కార్డు హోల్డర్ కుటుంబాల్లో ఉన్న 18 నుండి 50 సంవత్సరాల వయస్సు ఉన్నవారు సాధారణంగా మరణిస్తే 2 లక్షలు,ప్రమాదంలో మరణిస్తే 5 లక్షలు,ప్రమాదంలో పాక్షిక అంగవైకల్యం చెందితే 2.50 లక్షలు,పూర్తి అంగవైకల్యం చెందితే 5 లక్షలు, 51 నుండి 60 సంవత్సరాల వయసు వారు సాధారణంగా మరణిస్తే 30 వేలు ప్రమాద బీమా, 61 నుండి 70 సంవత్సరాల వయస్సు వారు సాధారణంగా మరణిస్తే ఏమి ఇవ్వనప్పటికి ప్రమాద బీమా సౌకర్యం కల్పించారని కుటుంబాల్లో ఎవరు చనిపోయినా వెంటనే మట్టి ఖర్చులు అందించేవారని గత ప్రభుత్వం ఈ పథకాన్ని అనేక తగ్గింపులతో ఆంక్షలతో యూనివర్సల్ సంపూ ఇన్సూరెన్స్ కంపెనీతో గొడవలు పరిష్కరించలేక పథకాన్ని పక్కన పడేసిందని, ప్రస్తుతం రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు చెందినవారు పాముకాటు తోగాని ప్రమాదంలోగాని పిడుగుపాటుతో గాని దురదృష్టవశాత్తు చనిపోతే మట్టికర్చులకు డబ్బులు లేక లక్షలాది కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసినా చంద్రన్న బీమా వంటి గొప్ప సహాయం పేదలకు మరేమీ ఉండదని వెంటనే పథకాన్ని తిరిగి ప్రవేశ పెట్టాలని భీశెట్టి కోరారు ఈ సమావేశంలో లోక్ సత్తా నాయకులు బొర్రా శ్రీను,బావిశెట్టి సతీష్, తుమ్మల కృష్ణారావు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి మంత్రి హామీ

**వేతనాలు, పెండింగ్ బకాయిలపై సానుకూల స్పందన**

మచిలీపట్నం, (ప్రజాభూమి ప్రతినిధి)




మచిలీపట్నం మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర మంత్రి సానుకూలంగా స్పం దించారు. మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు, ఇతర సౌకర్యాల విష యంలో కార్మిక సంఘాల నాయకులు విన్నవించిన సమస్యలపై మంత్రి తక్షణమే స్పందిస్తూ హామీ ఇచ్చారు.వేతనాల చెల్లింపుపై కమిషనర్‌తో చర్చ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు రావలసిన వేతనాల ఆలస్యంపై కార్మిక నాయకులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై మంత్రి స్పందిస్తూ.. తాను వెంటనే మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడి, వేతనాలు వెంటనే అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. కార్మికుల కష్టానికి తగిన ప్రతిఫలం సకాలంలో అందేలా చూస్తామని స్ప ష్టం చేశారు.పెండింగ్ సౌకర్యాలపై హామీపారిశుద్ధ్య కార్మికులకు సంబంధించి ఈ ఏడాది అం దాల్సిన కీలక వస్తువులు పెండింగ్‌లో ఉన్న విషయాన్ని నాయకులు మంత్రికి వివరించారు. ము ఖ్యంగాయూనిఫాం బట్టలు, టవల్స్.కొబ్బరి నూనె, సబ్బులు, చెప్పులు వంటి నిత్యావసర కిట్లు.వీటన్నింటినీ తక్షణమే కార్మికులకు పంపిణీ చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.మంత్రిని కలిసిన వారిలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి బొరా సుబ్రహ్మణ్యం, సిఐటియు నాయకులు సిహెచ్. జై రావు, మచిలీపట్నం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శిరం శెట్టి దుర్గా ప్రసన్నుడు, అధ్యక్షు రాలు సిహెచ్. బుల్లెమ్మ, సహాయ కార్యదర్శి ఎస్. విజయ మరియు ఇతర కార్మిక నాయకులు పాల్గొన్నారు. సమస్యల పరిష్కారంపై మంత్రి ఇచ్చిన హామీ పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.

## మున్సిపల్ కార్యాలయంలో మంత్రి కొల్లు రవీంద్ర ఆకస్మిక తనిఖీ

**విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు**

మచిలీపట్నం, (ప్రజాభూమి ప్రతినిధి)



రాష్ట్ర భూగర్భ వనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర బుధవారం మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాల యాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని ప్రతి విభాగా న్ని క్షుణ్ణంగా పరిశీలించిన మంత్రి, సిబ్బంది పనితీరు మరియు హాజరుపై ఆరా తీశారు.సీట్లలో లేని సిబ్బందిపై అసహనంతనిఖీలో భాగంగా మంత్రి ప్రతి విభాగానికి వెళ్లి, ఉద్యోగులు తమకు కేటాయించిన సీట్లలో ఉండి ప్రజలకు అందుబాటులో ఉన్నారా లేదా అని స్వయంగా తనిఖీ చేశారు. కొందరు సిబ్బంది సమయపాలన పాటించకపోవడంపై అసహనం వ్యక్తం చేసిన మంత్రి, విధి నిర్వహణలో బాధ్యతారాహిత్యాన్ని సహించేది లేదని హెచ్చరించారు.మంత్రి కొల్లు రవీంద్ర ప్రధాన ఆదేశాలుపారదర్శకతే ముఖ్యం ప్రజలకు అందే సేవల్లో ఎక్కడా అవినీతికి తావులేకుండా పారదర్శకతను పాటించాలని స్పష్టం చేశారు. కార్యాలయానికి నిర్ణీత సమయానికే హాజరై, సాయంత్రం వరకు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీని పెండింగ్‌లో పెట్టకుండా, యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి ప్రజలకు ఊరట కలిగించాలని సూచించారు.బాధ్యతాయుతంగా పనిచేయాలి.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "ప్రభు త్వంపై ప్రజలకు నమ్మకం కలగాలంటే అది ప్రభుత్వ కార్యాలయాల్లో వారికి జరిగే పనుల పైనే ఆధారపడి ఉంటుంది. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు, సిబ్బంది అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలి" అని పేర్కొన్నారు. ప్రజా సేవలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన అధికారులను హెచ్చరించారు.

# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి **4**

గురువారం 9, ఏప్రిల్ 2026


## ఏఐ కెరీర్ అవకాశాలపై అవగాహన వెబినార్

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి



డా. ఆర్.వి.ఆర్. ఎన్.ఆర్.ఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (డీమ్డ్ టు బి యూనివర్సిటీ)లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం ఆర్టిఫిషియల్ ఇంటెలిజె న్స్‌లో కెరీర్ అవకాశాలపై ఆన్‌లైన్ వెబినార్ నిర్వహించారు. దేశంలోని పలు రాష్ట్రాల నుంచి 245 మంది విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ముఖ్య వక్తగా పాల్గొన్న ఇన్వెంటిజ్ సంస్థ సీఈఓ ఇంద్రజిత్ అన్నె మాట్లాడుతూ ఏఐ రంగంలో అవకాశాలు రోజురోజుకు పెరుగు తున్నాయని, వాటిని సమర్థంగా వినియోగించాలంటే ప్రోగ్రామింగ్ మౌలికాలు, విశ్లేషణాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలు అవసరమని తెలిపారు. విద్యార్థులు సృజనాత్మక దృక్పథంతో పాటు సాంకేతిక పోటీల్లో పాల్గొని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించా రు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.ఆర్.ఎస్. సాంబశివరావు ఇటువంటి కార్యక్రమాలు పరిశ్రమ అవసరాలపై అవగాహన పెంచుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని డీన్ డా. కె.వి. సాంబశివరావు, విభాగాధిపతి డా. డి. సునీత సమన్వయంతో నిర్వహించారు.

## మున్సిపల్ ఆప్కాస్ కార్మికులకు జీతాలు వెంటనే చెల్లించాలి: ఏపీ ఎంఈఎఫ్

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు



ఏలూరు నగర పాలక సంస్థలో పనిచేస్తున్న దాదాపు 1000 మంది మున్సిపల్ ఆప్కాస్ కార్మికుల కు మార్చి నెల జీతాలు వెంటనే చెల్లించాలని ఏపీ మున్సిపల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఏపీ ఎంఈఎఫ్) ఏలూరు నగర కమిటీ మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించింది.ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు బి. సోమయ్య మాట్లాడుతూ, ప్రతి నెల మొదటి తేదీల్లో రావాల్సిన జీతాలు ఎనిమిదో తేదీకి కూడా రాకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.అద్దెలు, బిల్లులు, రోజువారీ అవసరాలు తీర్చుకోవడంలో కష్టాలు ఎదురవుతున్నాయని అన్నారు.మున్సిపల్ కమిషనర్ ఏ. భాను ప్రతాప్ స్పందిస్తూ, సాంకే తిక కారణాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా జీతాలు ఆలస్యమయ్యాయని, ఒక వారంలోగా చెల్లింపులు పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు లావేటి కృష్ణారావు,జి. వెంకటేశ్వరరావు (బాలు) పాల్గొన్నారు.

## విధులు పట్ల నిర్లక్ష్యం వహించవద్దు : శాసనసభ్యులు బాలరాజు

ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి



విధులు పట్ల నిర్లక్ష్యం వహించకుండగా పనిచేయాలని పోలవరం శాసనసభ్యులు బాలరా జు అన్నారు.బుట్టాయిగూడెం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్‌గా నూతన బాధ్యతలు స్వీకరించిన పి. చెన్నారావు బుధవారం పోలవరం శాసనసభ్యు లు చిర్రి బాలరాజుని మర్యాదపూర్వకంగా కలి శారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పి. చెన్నారావుకి హృదయపూర్వక శుభాకాం క్షలు తెలియజేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ న్యాయం, క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ శాఖపై ప్రజల్లో నమ్మకం పెంపొందించే విధంగా పనిచేయాలని ఆకాంక్షించారు.ఆయన కొత్త బాధ్యతల్లో విజయవంతం కావాలని ఎమ్మెల్యే ఆశీర్వదించారు.

## ఆంధ్ర తెలంగాణ చెక్పోస్ట్ 24 గంటలు పహారా ఏర్పాటు చేశాం

### అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

### ఎస్సై క్రాంతి కుమార్

ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి



ఆంధ్రప్రదేశ్ – తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టేందు కు పటిష్టమైన చర్యలలో భాగంగా తాటాకుల గూడెం వద్ద ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్‌ఐ క్రాంతి కుమార్ చెప్పారు. ఈ చెక్‌పోస్ట్ వద్ద 24 గంటల పాటు పోలీసులు మరియు సంబంధిత విభాగాల సిబ్బం ది కఠినంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు.ఇసుక మాఫియా కార్యకలాపాలను నియంత్రించేందుకు ప్రత్యేక దృష్టి సారించబడింది. ఎవరైనా అక్ర మంగా ఇసుకను తెలంగాణ రాష్ట్రానికి తరలిం చేందుకు ప్రయత్నించినట్లయితే, వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయబడతాయి.ఈ సందర్భంగా ప్రజలకు మరియు వాహన దారులకు తెలియజేయునది ఏమనగా, చట్టవిరుద్ధంగా ఇసుక రవాణాకు పాల్పడకుండా సహక రించాలని కోరడమైనది. అలాగే ఎవరైనా అనుమా నాస్పదంగా ఇసుక రవాణా జరుగుతున్నట్లు గమనించినట్లయితే, వెంటనే పోలీసులకు సమాచా రం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆ సమాచారాన్ని గోపింగా ఉంచుతామన్నారు. ఇప్పటివరకు ఎనిమిది కేసులు నమోదు చేసి, 13 లారీలను, 89.5 యూనిట్లు ఇసుకను సీజ్ చేయడం జరిగింది.ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్రమ ఇసుక రవాణా చేసి, చట్టాన్ని ఉల్లంఘించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని అధికారులు హెచ్చరించారు. కోళ్ల వ్యర్థాల లారీలను, అక్రమ బియ్యం లారీలను, గంజాయిలను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

## మార్టేరు కిసాన్ మేళాకు కొత్తపేట రైతులు

### –బస్సుకు జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు.

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట




వ్యవసాయ రంగంలో చోటుచేసుకుంటున్న మార్పులను రైతులు సకాలంలో అందిపుచ్చుకు ని, లాభసాటి పంటల వైపు మళ్లాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచించా రు. జిల్లా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) సౌజన్యంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యం లో మార్టేరులో నిర్వహిస్తున్న కిసాన్ మేళాకు వెళ్లే రైతుల బస్సుకు బుధవారం ఆయన రావుల పాలెం టీడీపీ క్యాంప్ కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధునిక కాలంలో వ్యవసాయ రంగంలో నూతన సాంకేతికతలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, రైతులు వాటిని వినియోగించుకోవడం ద్వారా అధిక దిగుబడులు, లాభాలు సాధించవచ్చని తెలిపారు. ఇటువంటి విజ్ఞాన యాత్రలు రైతులకు కొత్త పద్ధతులు నేర్చుకునే అవకాశాన్ని కల్పిస్తాయని చెప్పారు. రైతులు ఈ కిసాన్ మేళా ద్వారా పొందిన జ్ఞానాన్ని తమ క్షేత్రాల్లో అమలు చేసి, వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చుకోవాలని ఆయన కోరా రు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, ఆత్మ కమిటీ చైర్మన్ జక్కంపూడి బాలాజీ, ఆత్మ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్ఫూర్తిదాయకమైన సేవలు ప్రశంసనీయం

- ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి కితాబు..
- మాజీ ఎంపీ మాగంటి బాబు, ఆర్టీసీ జోన్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడుతో కలిసి హెల్మెట్ల పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు

తాము అభిమానించే హీరోల సందేశాత్మక చిత్రాలతో వారి ఫ్యాన్స్ గా మారే యువత అదే స్ఫూర్తితో సమాజానికి సందేశం ఇచ్చేలా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయ మని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, మాజీ ఎంపీ మాగంటి బాబు, ఆర్టీసీ విజయవాడ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు పేర్కొ న్నారు.ఏలూరు పాత బస్టాండ్ సెంటర్లో బుధవారం ప్రముఖ సినీ హీరో అల్లు అర్జున్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి స్ఫూర్తినిచ్చేలా ద్వి చక్ర వాహనదారులకు 100 హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, మాజీ ఎంపీ మాగంటి బాబు, ఆర్టీసీ విజయవాడ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అల్లు అర్జున్ ఏలూరు ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమకూర్చిన వంద హెల్మెట్లను వారు ద్విచక్ర వాహనదారులకు పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని హితవు పలికారు. ఇటీవల జరుగుతున్న ఎన్నో రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించకపోవడం వల్ల ఎంతోమంది మృతి చెందుతున్నారని, ఈ సంఘటనలు ఆయా కుటుంబాలకు గర్భశో కం మిగులుస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాము అభిమానించే హీరోల సందేశాత్మక చిత్రాలను చూసి స్ఫూర్తి పొందే అభిమానులు సమాజానికి సందేశమిస్తూ ఇటు వంటి ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయ



మని పేర్కొన్నారు. మాజీ ఎంపీ మాగంటి బాబు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సమా జానికి మంచి సందేశాలు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా హైదరాబా ద్ వంటి నగరాల్లో డ్రగ్స్ కల్చర్ పెరిగిపో యిందని, మన రాష్ట్రంలో ఇది లేకపోయిన ప్పటికీ హైదరాబాద్ వెళ్లే యువత వాటికి బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి వాటిపై యువత స్పందించి సమా జానికి స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని అందిస్తే మంచి జరుగుతుందని ఆయన అభిప్రాయ పడ్డారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని సూచించారు. ఆర్టీసీ విజయవాడ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ రహదారి భద్రతతో జీవితాలకు రక్షణ కలుగుతుందని, మరీ ముఖ్యంగా హెల్మెట్ ధరిస్తే ప్రాణాలకు రక్షణగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసా రథి, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏలూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చోడే వెంకటరత్నం, ఏఎంసి మాజీ చైర్మన్ పూజారి నిరంజన్, అల్లు అర్జున్ ఏలూరు ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు పవన్, వైస్ ప్రెసి డెంట్ అఖిల్, సెక్రటరీ మణికంఠ, జనరల్ సెక్రెటరీ యోగి, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రెసిడెం ట్ సురేష్, ఏలూరు జిల్లా వైస్ ప్రెసిడెంట్ బాలు పాల్గొన్నారు.

# పెదవేగిలో కృష్ణా జిల్లా కలెక్టర్ పర్యటన

ప్రజా భూమి ప్రతినిధి–పెదవేగి

ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసిపట్టి జిల్లాలో ని అన్ని చెరువులను నింపుకొని రైతులకు భరోసా కల్పించడమే జల ధారా....నీటి భద్ర త కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని కృష్ణ జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఏలూరు జిల్లాలోని పెద వేగి మండలం జగన్నాధపురం రెవిన్యూ గ్రామంలోని జానంపేటలో చెరువు పక్కన రైతు పర్వతనేని బాబ్జి సొంతంగా నిర్మించు కున్న ఇంజక్షన్ బావులను పరిశీలించారు. ఆ ఇంజక్షన్ బావులను ఎలా నిర్మించారు, ఏ విధంగా పనిచేస్తాయినే వివరాలను కలెక్టర్ రైతును అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భం గా రైతు బాబ్జి మాట్లాడుతూ చెరువులో నీరు ఉండడంతో పక్కనే ఇంజక్షన్ బావులను 4 లక్షల రూపాయలు వ్యయంతో నిర్మించామన్నా రు. తనకు భూమిలేదని, అయినా గ్రామంలో నీటికి ఇబ్బంది లేకుండా బాగుండాలనే ఉద్దే శంతో నిర్మించామన్నారు. వీటి ద్వారా 10 నెలలపాటు నీరు రీచార్జి చేయవచ్చన్నారు. గంటకు లక్ష లీటర్ల చొప్పున 24 గంటలు 20 లక్షల లీటర్లు ఇంజక్షన్ బావుల్లోకి పంపించ వచ్చన్నారు. వీటి వలన చుట్టుపక్కల గ్రామా ల్లో భూగర్భ జలాల మట్టం పెరిగాయని కలెక్ట ర్కు వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వర్షపు నీటి బొట్టును ఒడిసి పట్టు కొని అన్ని చెరువులను నింపుకొని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సాగునీరు అందించడానికి జలధార.. జలహారతి నీటి భద్రత కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు.కృష్ణాజిల్లాలో భూగ ర్భ జలాల మట్టం తక్కువ ఉన్న ప్రాంతాలలో జలాలను పైకి తీసుకుని వచ్చి మెరుగుపరచ డానికి ఏ విధమైన చర్యలు తీసుకోవాలో అధ్య యనం చేసేందుకు ఏలూరు జిల్లా జానం పేటకు వచ్చామన్నారు. ఇక్కడ ఇంజక్షన్ బావులు చాలా బాగున్నాయని ఇటువంటి నిర్మాణాలు కృష్ణా జిల్లాలో కూడా ఏర్పాటు చేసుకొని భూగర్భ జలాల పెంపుదలకు కృషి చేస్తామన్నారు.కృష్ణానది నీరు సముద్రంలోకి వృధాగా వెళుతుందని దానిని నిలుపుదల చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నా



రు. ఇందుకోసం పెద్ద పెద్ద ఆనకట్టలు నిర్మించాలంటే ఎక్కువ ఖర్చు చేయవలసి ఉన్నందున ఇటువంటి తక్కువ ఖర్చుతో సహజ సిద్ధంగా ఇంజక్షన్ బావులు నిర్మించు కుంటే చాలా ఉపయోగకరంగా ఉంటాయన్నా రు.అన్ని చెరువులను వర్షపు నీటితో నింపుకొని రైతులకు ఏలాంటి కొరత లేకుండా ఎల్లప్పుడూ సాగునీరు అందించే ఏర్పాట్లు చేయనున్నామ న్నారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట డ్వామా పిడి శివ ప్రసాద్, జలవనరుల శాఖ ఎస్ ఈ గుణకర్, భూగర్భ జల శాఖ డిడి విజయ వర్ధన్, ఏలూరు జిల్లా డిడి కోదండరాం, ఏడి బిందుశ్రీ హాలోతదితర అధికారులు అనధికా రులు రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల హక్కుల పునరుద్ధరణకు డిమాండ్

### ఏలూరులో నిరసన.. ఎమ్మెల్యే చంటికి వినతిపత్రం సమర్పణ

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు

ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల హక్కులను గత ప్రభుత్వం రద్దు చేసిందని ఆరోపిస్తూ, వాటిని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ గురువా రం ఏలూరులో నిరసన కార్యక్రమం నిర్వహిం చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విశ్రాంత ఉద్యో గుల అసోసియేషన్ ఏలూరు జిల్లా శాఖ, ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.రాష్ట్ర అసోసియేషన్ పిలుపు మేరకు స్థానిక కోటది బ్బ వద్ద విశ్రాంత ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు ఏలూరు శాసనస భ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి)ను ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. తమ సమస్యలను



ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కల్పించా లని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా అసోసి యేషన్ జిల్లా కార్యదర్శి కే. మహాలక్ష్ముడు, ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏ. అప్పలరాజు మాట్లాడు తూ కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం ప్రకటించిన 2025 సివిల్ పెన్షన్ వాలిడేషన్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్ నంబర్ 14–సీని ఉపసంహ రించుకోవాలని కోరారు.అలాగే కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పెన్షనర్లకు బకాయి ఉన్న నాలుగు డీఏలు, డీఆర్‌లు తక్షణమే చెల్లించాలని తెలిపారు. 11వ పీఆర్సీ బకాయి లు, పెండింగ్‌లో ఉన్న ఎర్న్ లీవ్ చెల్లింపులు ఇవ్వాలని, 12వ పీఆర్సీ కమిషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. కమిషన్ ఏర్పా టయ్యే వరకు 30 శాతం ఐఆర్ ప్రకటించా లని కూడా డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో జిల్లా కోశాధికారి డి. గంగాధర్ రావు, జిల్లా నాయకులు ఎన్. మధుసూదన రావు, కరీం, యూనియన్ నాయకులు బి. నారాయ ణరావు, బి. నాగేశ్వరరావు,ఎస్.ఎం.వి. సుబ్బారావు, కే. బాలాజీ, ఎం. సయ్యద్ బాజీ, సిహెచ్. యోహాన్ పాల్గొన్నారు.

## వేముల శ్రీను కుమార్తె ఓణీలు ఫంక్షన్ లో పాల్గొన్న పోలవరం శాసనసభ్యులు బాలరాజు



ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండలం కనకాపురం గ్రామా నికి చెందిన వేముల శ్రీను కుమార్తె ఓనిల (ఓణి) వేడుకలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొని బాలికను ఆశీర్వ దించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుటుం బ సభ్యులతో ముచ్చటించి, బాలికకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య, కొప్పుల నాగరాజు, ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, ఒరుసు శ్రీను మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నందమూరి విజయసాగర్ ప్రాజెక్టు అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

### సామాజిక కార్యకర్తల ఆధ్వర్యంలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజుకి వినతి

ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

పర్యావరణ పరిరక్షణ, భూగర్భ జల వనరుల పెంపు, సాగునీటి వసతి, రైతుల ప్రయోజనా లు, పర్యాటక కేంద్రం తదితర అన్ని హంగులు కలిగిన టీ నర్సాపురం నందమూరి విజయ సాగర్ ప్రాజెక్టును ప్రభుత్వం అభివృద్ధి చేయా లని దీనికై ఎమ్మెల్యే కృషి చేయాలని కోరుతూ టీ నర్సాపురం కి చెందిన సామాజిక కార్యక ర్తలు బర్రింకలపాడు పోలవరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చిర్రి బాలరాజు ని కలిసి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువ చ్చారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ నలభై ఏళ్ళ క్రితం అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ నం



దమూరి తారక రామారావు పేరుపై పెద్ద చెరువును నందమూరి విజయసాగర్ గా నామకరణం చేసి మధ్యతరహా ప్రాజెక్టుగా అభివృద్ధి చేశారని ఇటీవల రైతుల, సామాజిక కార్యకర్తల అభ్యర్థన మేరకు ప్రాజెక్టు కట్టపై పిచ్చి మొక్కలను తొలగించారని ఈ చర్య పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో చెరువులో పూడిక తీపించాలని తద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు టి నర్సాపురం ప్రాంత భూగర్భ జల వనరులు పెరుగుతాయనీ ఈ చర్య వ్యవసారంగానికి ఎంతో ప్రోత్సాహం అని దీంతోపాటు నలభై ఏళ్ల క్రితం నిర్వహించిన కట్ట సామర్థ్యం పెంచాలని, ఆక్రమణలు తొలగించి నీటి నిలువ సామర్థ్యం పెంచాలని, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే ని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామా జిక కార్యకర్తలు కొరివి శేషారావు, పింగుల మధు తదితరులు పాల్గొన్నారు.

## గోతులు పడ్డ వైవిలంక రహదారి పట్టించుకునే నాదుడే లేరా

### రెండేళ్ల నుంచి పట్టించుకోవడంలేదని గగ్గోలు పెడుతున్న గ్రామస్తులు



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా ఎలమంచిలి మండ లం ఏనుగువాని లంక గ్రామానికి వెళ్లే రహ దారి కేవలం ఒక కిలోమీటర్ పొడవునా నిర్మించకుండా వదిలేయడంతో గ్రామస్తులు, గ్రామానికి వచ్చి వెళ్లే వారు పలు అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఒక్కోసారి మోటార్ బైకులు, ఇతర వాహనాలు, ట్రాక్టర్లు వంటి లోడు వాహనాలు కూడా తిరగబడిపోవడం తో పలువురికి గాయాలైన సంఘటన కూడా జరుగుతున్నాయి. నియోజకవర్గంలో వందల కోట్ల నిధులతో రహదారులు నిర్మిస్తున్న సమయంలో ఈ కేవలం ఒక కిలోమీటర్ రహదారిని నిర్మించకపోవడం తమ దురదృ ష్టంగా భావిస్తున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ రోడ్డు నిర్మిం చేవారు మధ్యలో వదిలేస్తే అతనిపై చర్యలు తీసుకుని అయినా నిర్మాణాలు పూర్తి చేయా లి కాని గ్రామస్తులు ఇబ్బంది పెట్టడం ఏంటి అని మరికొందరు ప్రశ్నిస్తున్నారు. ఇదే పరిస్థితి వరిధనం నుంచి కాజా, పెదమామి డిపల్లి గ్రామాలకు వెళ్లే రహదారి మధ్యలో కూడా కేవలం 20 మీటర్ల రహదారిని వది లేశారు. కావున ఈ రెండు రహదారులను యుద్ధ ప్రాతిపదికన నిర్మించి ప్రజలకు ఇబ్బందుల నుండి గట్టెక్కించాలని ప్రజా ప్రతి నిధులను, ప్రభుత్వ అదికారులను కోరుతున్నారు.

## విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం రూ.19 కోట్ల అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న శాప్ చైర్మన్ అనిమిని. రవి నాయుడు

### శాప్ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి డైరెక్టర్లు



ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

విజయవాడలోని ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం (ఐ జి ఎం సి అభివృద్ధి పనులకు సంబంధించి శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర రవాణా మరియు క్రీడాశాఖ మంత్రి మం డిపల్లి రాంప్రసాద్ రెడ్డి , విజయవాడ పార్ల మెంటరీ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తో కలిసి శాప్ చైర్మన్ రవి నాయుడు శాప్ డైరెక్టర్ కొవ్వాస్ జదీశ్వరి పాల్గొన్నారు. అనంతరం శాప్ చైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడి యం ఆధునీకరణ ప్రాజెక్ట్‌లో భాగంగా స్టేడి యంలో ఫ్లడ్‌లైట్స్‌తో 400 మీటర్ల 8–లేన్ సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, లైటింగ్ తో 200 మీటర్ల 6–లేన్ వార్మప్ ట్రాక్, అత్యాధునిక టెన్నిస్ కోర్టులు, అంతర్జాతీయ ప్రమాణాల బాస్కెట్‌బాల్ కోర్టులు, ఆర్టిఫిషియల్ గ్రాస్ ఫుట్‌బాల్ మైదానం, రాత్రి వేళల్లో శిక్షణకు పూర్తి లైటింగ్ సౌకర్యం, జాతీయ, అంతర్జా తీయ స్థాయి పోటీల నిర్వహణకు తగిన మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. విజ యవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడి యం (ఐ జి ఎం సి ను అంతర్జాతీయ ప్రమా ణాలతో అత్యాధునిక క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింద ని తెలిపారు. ఈ సమగ్ర ఆధునీకరణ ప్రాజెక్ట్ పూర్తయిన అనంతరం ఐ జీ ఎంసి స్టేడియం రాష్ట్రంలోని ప్రముఖ క్రీడా వేదికగా, జాతీ య–అంతర్జాతీయ స్థాయి పోటీల నిర్వహణకు కేంద్ర బిందువుగా అవతరించనుందని పేర్కొ న్నారు.అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయక త్వంలో ఆంధ్రప్రదేశ్‌ను క్రీడా రంగంలో దేశా నికి ఆదర్శ రాష్ట్రంగా నిలబెట్టే దిశగా ప్రభు త్వం ముందుకు సాగుతోందని రవి నాయుడు తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా అంతర్జాతీయ ప్రమాణాల క్రీడా మౌలిక వసతుల నిర్మాణా నికి ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నా రని పేర్కొన్నారు. యువనేత, ఐటీ ఢ విద్యాశా ఖ మంత్రి శ్రీ నారా లోకేష్ యువత అభివృ ద్ధి, సాంకేతిక వినియోగం, క్రీడా రంగ ఆధుని కీకరణకు విశేష ప్రాధాన్యం ఇస్తున్నారని కొనియాడారు. భవిష్యత్ తరాలకు ప్రపంచ స్థాయి క్రీడా అవకాశాలు కల్పించాలనే దూరదృష్టితో ఆయన కార్యాచరణ రూపొందిస్తున్నారని తెలిపారు.

ప్రజాభూమి
కాకినాడ, తూర్పుగోదావరి 5
గురువారం 9, ఏప్రిల్ 2026

‘నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత’ కార్యక్రమంలో భాగంగా

# కాలువలు, చెరువులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

జిల్లాలో కాల్వలు, చెరువుల నీటి ప్రవాహానికి అడ్డంకిగా ఉన్న ఆక్రమణలు తొలగించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. ‘నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత’ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉంగుటూరు నియోజకవర్గంలోని నాచుగుంట గ్రామంలో పట్టెమ్మ చెరువును, పలు కాలువలు, చెరువులను స్థానిక ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఉంగుటూరు ఎంపిడిఓ కార్యాలయంలో ‘నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత’ కార్యక్రమం అమలుపై ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు తో కలిసి అధికారులతో కలెక్టర్ వెట్రిసెల్వి



సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ గ్రామాలలో సాగు, త్రాగునీటికి ఎటువంటి ఎద్దడి లేకుండా గ్రామాలలోని నీటి వనరులను పూర్తిస్థాయిలో నింపడం, శివారు ప్రాంతాలకు పూర్తి స్థాయిలో సాగు, త్రాగునీరు అందించడం ‘నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత’ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమన్నారు. గ్రామంలోని నీటి వనరులు ఎన్ని ఉన్నాయి , వాటిని పూర్తి నీటి నిల్వ సామర్థ్యంతో నీటిని నింపేందుకు తీసుకోవలసిన చర్యలపై గ్రామాల వారీగా నివేదిక అందించాలని, నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న గుర్రపుడెక్క, తూడు తొలగింపు, పూడికతీత, ఆక్రమణల తొలగింపు, చెరువు, కాలవల గట్లు పటిష్టం, తదితర పనులకు అవసరమైన ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ‘నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత’ కార్యక్రమం అమలుపై ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ప్రతిపాదనలు రూపొందించడం, పరిపాలన మంజూరు, పనులు పూర్తి, తదితర పనులు 100 రోజులలోగా పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఆదేశాల మేరకు ఉంగుటూరు నియోజకవర్గంలో నీటి సంరక్షణ పనులకు సంబంధించి ‘నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత’ కార్యక్రమంలో ప్రతిపాదనలు రూపొందించి సమర్పించడం జరుగుతుందన్నారు. వాటికి పరిపాలనా పరమైన అనుమతులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభించి నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఇరిగేషన్ శాఖ సూపెరింటెండింగ్ ఇంజనీర్ దేవప్రకాష్, తహసీల్దార్ పూర్ణ ప్రసాద్, ఎంపిడిఓ జి. మనోజ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఒరిస్సాకు తాబేళ్ల అక్రమ రవాణా

- 263 తాబేళ్లతో వాహనాన్ని సీజ్ చేసిన అటవీ శాఖ అధికారులు.



ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

ఏపీ నుంచి ఒరిస్సా రాష్ట్రానికి ఒక వాహనంలో అక్రమంగా తరలిస్తున్న వందలాది తాబేళ్లను అంబేద్కర్ కోనసీమ జిల్లా అటవీ శాఖ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. రావులపాలెం అటవీ శాఖ కార్యాలయంలో అమలాపురం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఈశ్వరరావు బుధవారం ఈ వివరాలను వెల్లడించారు. జిల్లా అటవీ శాఖ అధికారి ప్రసాదరావుకు వచ్చిన సమాచారం మేరకు మంగళవారం రాత్రి రామచంద్రాపురం, యానాం, రాజమండ్రి వెళ్ళే రహదారులపై మూడు బృందాలుగా అటవీ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలమూరు మండలం జొన్నాడ వద్ద తనిఖీలు నిర్వహించగా ఒక బొలేరో వాహనంలో తాబేళ్లను తరలిస్తున్నట్లు గుర్తించారు. 12 బస్తాల్లో 263 తాబేళ్లను స్వాధీనం చేసుకున్నారు. వాటిలో 20 తాబేళ్లు మృతి చెందాయి. వీటిని తరలిస్తున్న వ్యక్తులు పరారయ్యారని వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసామని రేంజర్ ఈశ్వరరావు తెలిపారు. స్వాధీనం చేసుకున్న తాబేళ్ళను కాలువలో వదిలిపెట్టినట్టు చెప్పారు.

# విక్రమాదిత్యవైపు కూటమి నేతల చూపు

ప్రజాభూమి ప్రతినిధి – తాళ్లపూడి

తెలుగుదేశం పార్టీ యువనేత అల్లూరి విక్రమాదిత్య నాయకత్వాన్ని కూటమి నేతలు కోరుకుంటున్నారనే వార్తలకు బలం చేకూరేలా తాళ్లపూడి మండలంలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. 2024 కూటమి నాయకత్వంలో ఏర్పడ్డ ఎన్డీఏ ప్రభుత్వంలో దిగువ శ్రేణి నాయకులకు తగిన ప్రాధాన్యత లేదనే నిరసనలు బాహాటంగా వినిపిస్తున్నా వాటిని నివారించే చర్యలు ఇంతవరకూ అధిష్టానం తీసుకోలేదు. తమను పట్టించుకోవడం లేదని అసంతృప్తితో ఉన్న కూటమి నేతలు, కార్యకర్తలు అల్లూరి విక్రమాదిత్యను ఆయన గృహంలో కలవడం చర్చనీయాంశం అయింది. తాళ్లపూడి మండలంలోని అన్నదేవరపేట విక్రమాదిత్య గృహం కేంద్రంగా కొత్త నాయకత్వం వైపు అడుగులు వేస్తున్నారు. కాబోయే ముఖ్యమంత్రిగా భావిస్తున్న ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సన్నిహితుల్లో ఒకరుగా యువ



నాయకులు అల్లూరి విక్రమాదిత్య పేరుపొందారు. నీతి, నిజాయితీ ఆధ్యాత్మిక భావన కలిగిన విక్రమాదిత్య నాయకత్వంలో పనిచేయడానికి ఆసక్తి చూపుతున్న వారి సంఖ్య పెరగడాన్ని చూస్తుంటే అసంతృప్తి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. మండలంలోని వివిధ గ్రామాల నుండి జనసేన బిజెపి టిడిపి నాయకులు గత వారం రోజులుగా కలవడం విశేషం. ఇప్పటికే కొవ్వూరు నియోజకవర్గంలో మూడు గ్రూపులుగా ఉన్న కూటమి నాయకులు మరో కొత్త నాయకత్వం వైపు వెళ్లడం చర్చనీయాంశమైంది. 2014 నుండి 2019 వరకు టీడీపీ అధికారంలో ప్రాధాన్యతను అధికారం అనుభవించిన నాయకులలో కొంతమంది తమకు ప్రాధాన్యత లేకుండా పోయిందని అసంతృప్తితో ఉన్నారు. ఇప్పటికే ఇసుక ర్యాంపులలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాపై కూటమి నాయకులే ఒకరిపై మరొకరు స్వయంగా కలెక్టర్ ఫిర్యాదు చేయడం జరిగింది. మద్యం అమ్మకాలలో 20 రూపాయల అదనంగా అమ్ముతున్నారని అనేక మంది ఆరోపిస్తున్నారు. కల్తీ మద్యం అమ్మడం కూడా జరుగుతోందని ప్రజలు వాపోతున్నారు. కొవ్వూరు నియోజకవర్గంలో ఇంత జరుగుతున్నా కనీసం సరిదిద్దే నాయకుడు లేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి ఎటువంటి చెడ్డ పేరు రాకుండా ఉండేందుకు తమ పోరాటం కొనసాగించే కృతనిశ్చయంతో కొత్త నాయకత్వం చేసే ప్రయత్నాలు ఏమేరకు ప్రభావం చూపుతాయో వేచి చూడాలి

## ఉపాధి హామీ పథకం కొనసాగించాలి : సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని బలపరచి కొనసాగించాలని సిపిఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేశాయి. ఈ మేరకు ఏప్రిల్ 10 నుంచి 12 వరకు అనంతపురం నుంచి బండ్లపల్లి వరకు నిర్వహించనున్న పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చాయి. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో ఆలమూరులో వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర



ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించడం వల్ల గ్రామీణ పేదలు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. గతంతో పోలిస్తే నిధుల కేటాయింపులు తగ్గడం, వేతనాలు ఆలస్యంగా చెల్లించడం వంటి సమస్యలు పెరిగాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులపై వేలాది మంది ఆధారపడుతున్నారని, వ్యవసాయ రంగ సంక్షోభం కారణంగా కార్మికులు ఈ పథకంపై ఎక్కువగా ఆధారపడుతున్నారని పేర్కొన్నారు. వేతనాలను తగ్గించడం, పనిదినాలపై స్పష్టత లేకపోవడం కార్మికులకు నష్టం కలిగిస్తోందన్నారు. ఈ పాదయాత్రలో సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొననున్నట్లు తెలిపారు. ప్రజలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు.

# ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలి

ఎంపిడిఓ వెంకట రామన్



ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

ఆత్రేయపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్ అధ్యక్షతన బుధవారం ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో ఉపాధి హామీ పథకం అమలు మరింత వేగవంతం చేయాలని ఆయన సూచించారు. సమావేశంలో ఎంపిడిఓ మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షించి, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను ప్రతి గ్రామంలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి కార్మికుడికి ఉపాధి అవకాశాలు కల్పించడం, చేపట్టిన పనులను సమయానికి పూర్తి చేయడం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ సి.హెచ్. విజయ రెడ్డి, సాంకేతిక సహాయకులు, మండలంలోని వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఇందుపల్లి, సాకుర్రు విద్యార్థులు ఎంపిక



ప్రజాభూమి ప్రతినిధి – అమలాపురం

శ్రీకాకుళం జిల్లా రాజం లో జరిగిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో సబ్ జూనియర్ భాగం లో అమలాపురం నుండి ఇందుపల్లి సాకుర్రు విద్యార్థులు ప్రతిభ కనబరిచి త్వరలో అమలాపురంలో జరిగే జాతీయ స్థాయి పోటీ లకు ఎంపిక కాబడినారు ఇందుపల్లి విద్యార్థులు 53 కేజీల భాగంలో సిహెచ్ సత్య గోపాల్, 56 కేజీల విభాగంలో బి బాలాజీ, అట్లాగే సాకుర్రు పాఠశాల నుండి ఏ అవినాష్ ఎంపిక కాబడినారు వీరిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యా శాఖ అధికారి .పి నాగేశ్వరరావు, రామ చంద్రపురం డివైఈవో పి .రామలక్ష్మణమూర్తి, కొత్తపేట డివైఈవో .కే వెంకటేశ్వరరావు డిస్ట్రిక్ట్ ఎగ్జామినేషన్ సెక్రటరీ. బి హనుమంతరావు గర్ల్స్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ మాకే భీమా రావు, ఇందుపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని లంకరాణి సాకుర్రు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొరబాబు జిల్లా వ్యాయామ ఉపాధ్యా య సంఘం సెక్రటరీ బీవీఎస్ మూర్తి. ఎస్ టి యు నాయకులు పల్లం రాజు, గ్రామ పెద్దలు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ లు విద్యార్థులను పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు వీరమల్లు నరసింహ రావు (బుజ్జి )లను అభినందించినారు,

# రబీ ధాన్యం కొనుగోళ్లకు పూర్తి ఏర్పాట్లు

- కొనుగోలు కేంద్రం ప్రారంభం – మండలం లో కోతలు 50% పూర్తి
- పంట మార్పిడిపై కలెక్టర్ కీర్తి చేకూరి పిలుపు



ప్రజాభూమి ప్రతినిధి – తాళ్లపూడి

తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్నీ ప్రారంభించారు, అనంతరం పిహెచ్సి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ కి చేశారు. రబీ సీజన్‌లో ధాన్యం కొనుగోళ్ల కోసం జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. తాళ్లపూడి మండలంలో ఇప్పటికే 50 శాతం కోతలు పూర్తయ్యాయని, మిగిలిన పంటలు కూడా కోతలకు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో తేమ శాతం సమస్యలు తలెత్తవని వెల్లడించారు. బుధవారం మలకపల్లి గ్రామంలో శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావుతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మెట్ట ప్రాంతాల్లో రైతులు వరి బదులు ఆయిల్ పామ్ సాగు వైపు మళ్లాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. వరి సాగులో వర్షాల వల్ల తేమ శాతం పెరగడం, పెట్టుబడి నష్టం వంటి సమస్యలు ఎదురవుతాయని, ఆయిల్ పామ్ సాగుతో అలాంటి ఇబ్బందులు తగ్గుతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జలధార కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా చెరువులను నింపి సాగు, త్రాగునీటి అవసరాలు తీర్చేలా చర్యలు తీసుకుంటు న్నామని కలెక్టర్ తెలిపారు. గ్రామస్థులు తమ అనుభవాలను పంచుకుంటూ చెరువుల నింపుదలకు సూచనలు ఇవ్వాలని కోరారు. ఇంటర్‌లింక్ ట్యాంకులు లేదా పంపింగ్ ద్వారా చెరువులు నింపే చర్యలకు ప్రజల భాగస్వామ్యం కీలకమన్నారు. కొవ్వూరు నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. సరిపడా సంచులు, సిబ్బందిని అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో చెల్లింపులు జమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మలకపల్లి గ్రామ పర్యటనలో భాగంగా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. టిబి వ్యాధిపై అవగాహన కల్పించే గోడ ప్రతులను ఆవిష్కరించారు. ముందస్తు పరీక్షలు, సరైన చికిత్సతో టిబిని పూర్తిగా నయం చేసుకోవచ్చని, ప్రభుత్వం ఉచితంగా మందులు అందిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. జిల్లా మేనేజర్ సిఎస్‌బి గణేష్ కుమార్, ఎలక్ట్రికల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కే తిలక్ కుమార్, ఇంచార్జి తహసిల్దార్ డి దుర్గాప్రసాద్, ఎంపీడీఓ చక్రపాణి రెడ్డి, మండల వ్యవసాయ అధికారి రుచిత, టుమెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, మద్దిపాటి ప్రకాష్, సిద్దా దుర్గాప్రసాద్, నామన పరమేష్, బేతిన నారాయణ, ఇందుగుల రామకృష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు గెడ్డం జగన్, బోడపాటి గంగరాజు, కోడి శంకర్రావు, తీగిరిపల్లి గోపి, బూరయ్య, అన్నమరెడ్డి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ మోడల్ విలేజ్‌గా మలకపల్లి

- కేంద్రం నుంచి రూ. కోటి నిధులు
- కలెక్టర్ కీర్తి చేకూరి

ప్రజాభూమి ప్రతినిధి – తాళ్లపూడి

ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం లోను, ఎస్సి, ఎస్టీ సూర్య ఘర్ యోజనలో ఎక్కువ మొత్తంలో గ్రామస్థులు సోలార్ యూనిట్ల ఏర్పాటుకు ముందుకు రావడం తో తూర్పు గోదావరి జిల్లా లో తొలి మోడల్ విలేజ్‌గా మలకపల్లి గ్రామానికి గుర్తింపు దక్కిందని, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పేర్కొన్నారు. బుధవారం మలకపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రధానమంత్రి ఎస్సీ-ఎస్టీ సూర్య ఘర్ యోజన ఉత్సవ్‌లో కలెక్టర్ కీర్తి చేకూరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం రెండు గృహాలలో ఏర్పాటు చేసిన సోలార్ యూనిట్లను ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన కోటి రూపాయల సోలార్ ప్రోజెక్టు ఏర్పాటుతో పిహెచ్సీ, పాఠశాలలు, వీధి దీపాలకు సోలార్ విద్యుత్ ఉచితంగా లభిస్తుందని, ప్రభుత్వ కార్యాలయాలకు తగ్గిన విద్యుత్ చార్జీల భారాన్ని గ్రామం లో అవసరమైన ఇతర అభివృద్ధి కార్యక్రమాల కు మళ్లించాలని కలెక్టర్ సూచించారు. కోటి రూపాయల ప్రాజెక్ట్ నిర్మించే ప్రదేశాన్ని కలెక్టర్ సందర్శించారు. దీనిలో భాగంన్ గానే పిపిసి కేంద్రాన్ని ప్రారంభించి, వ్యవసాయ, ప్రకృతి వ్యవ సాయం స్టాల్స్ ను ఆమె ధర్శించారు. ఆస్పత్రి స్థల దాత బంధువు సీనియర్ టీడీపీ నాయకులు కుంటముక్కల రాంబాబు ను కలెక్టర్ సమక్షంలో ఎమ్మెల్యే ముప్పిడి వెనక్తేశ్వరరావు సత్కరించారు. ఎస్సి ఎస్టీలుకు 2 కిలోవాట్ యూనిట్లు పూర్తి ఉచితం గాను , బి.సి, ఓ.సి ఇతరులకి 78 వేల సబ్సిడీ తోను సోలార్ యూనిట్లు వేయించు కోవచ్చని తెలిపారు. కొవ్వూరు నియోజక వర్గం నుండి మొత్తం11వేల131 మంది సోలార్ పట్ల ఆశక్తిగా ఉన్నారని అన్నారు. మలకపల్లి వచ్చిన జిల్లా కలెక్టర్ కీర్తి ని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు లకు మలకపల్లి సొసైటీ అధ్యక్షులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి టీడీపీ, స్థానిక నాయకులు పూల బొకేలతో



స్వాగతం పలికారు. మలకపల్లి గ్రామం సోలార్ మోడల్ విలేజ్‌గా ఎంపిక కావడం పట్ల కలెక్టర్ కీర్తి చేకూరి కృషి చేయటం పట్ల సుబ్బరాయ చౌదరి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తున్నదని, అందులో భాగంగా ఉచితంగా 2 కిలోవాట్ సోలార్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రూఫ్‌టాప్ ఉన్న ఇళ్ల యజమానులు ముందుకు వచ్చి ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కే తిలక్ కుమార్, డి.ఈ నారాయణ అప్పారావు, ఏ.డి.ఏ నాయక్, సివిల్ సప్లిస్ డి.ఎం గణేష్ కుమార్, ప్రకృతి వ్యవసాయ ప్రతినిది వరలక్ష్మి, ఇంచార్జి తహసిల్దార్ డి.దుర్గా ప్రసాద్, ఎంపీడీఓ వేణుగోపాలరెడ్డి మండల వ్యవసాయ అధికారి రుచిత, సీనియర్ టిడిపి నాయకులు మద్దిపట్ల శివరామకృష్ణ, మలకపల్లి సొసైటీ అధ్యక్షులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కొవ్వూరు ఏ.ఎం.సి చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, మండల టీడీప్ అధ్యక్షులు సిద్దా దుర్గాప్రసాద్, బీజేపీ అధ్యక్షులు ఇందుగుల రామకృష్ణ, నాయకులు మద్దిపాటి ప్రకాష్ , నామన పరమేష్ , బేతిన నారాయణ , స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు గెడ్డం జగన్ , బోడపాటి గంగరాజు , కోడి శంకర్రావు, తీగిరిపల్లి గోపి, బూరయ్య , అన్నమరెడ్డి సత్తిబాబు విద్యుత్ తదితరులు పాల్గొన్నారు.

# రవ్వ ప్లాంట్‌ను ముట్టడించిన నిరుద్యోగులు

- రెండు రోజులుగా కార్యకలాపాలు నిలిపివేత
- ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్
- స్పందించకపోతే ఉద్యమం ఉధృతం

ప్రజాభూమి ప్రతినిధి – అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం ఎస్ యానం గ్రామంలో ఉన్న వేదాంతం ఆయిల్‌కంపెనీ (రవ్వ ప్లాంట్) 100 ఉద్యోగాలు ఇస్తామని గత సంవత్సరం యాజమాన్యం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తెల్లవారుజాము నుండి గత రెండు రోజులుగా రవ్వ ప్లాంట్ ముట్టడించి కార్యకలాపాలు నిలిపివేశారు కార్మికులను కూడా వెళ్ళనీయకుండా అడ్డుకొని నిరసన ప్రదర్శన నిర్వహించి నిరవధిక ధర్నా చేపట్టారు రాత్రి వేళ కూడా ఆందోళనకారులు రవ్వ ప్లాంట్ వద్ద నిద్రాహారాలు చేశారు. ఈ సందర్భంగా ధర్నాకి నాయకత్వం వహించిన నాయకులు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా గ్రామస్తులకు ఒక్క ఉద్యోగం కూడా కల్పించకుండా ఇతర రాష్ట్రాల నుండి వందలాది మంది కార్మికులను దిగుమతి చేసుకుంటున్నారని 30 సంవత్సరాలుగా 1,50,000 కోట్ల రూపాయల సంపద తరలించకపోయి ఇప్పటికీ నడుస్తున్న రవ్వ ప్లాంట్లో గ్రామస్తులకు కేవలం 200 చిన్న స్థాయి ఉద్యోగాలు మాత్రమే కల్పించారని ప్లాంట్‌లో 700 మంది పైగా కార్మికుల పని చేస్తున్నారని మెజారిటీ శాతం ఇతర రాష్ట్రాల నుండి తీసుకొచ్చిన కార్మికులే ఉన్నారని ఆరోపించారు 15 సంవత్సరాలుగా గ్రామంలో ఉన్న నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని కోరుతూ అనేక సందర్భాలలో ఆందోళన నిర్వహించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మరియు ఆర్డీవో సమక్షంలో గ్రామస్తులతో చర్చలు జరిపి అనేక హామీలు ఇచ్చారని వాటిని అమలు చేయకుండా గ్రామ ప్రజల పట్ల నిరుద్యోగుల పట్ల వేదాంత యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు రవ్వ ప్లాంట్ వలన గ్రామంలో అన్ని రకాలుగా కాలుష్యం పెరిగి పంట భూములు నాశనం చేశారని గ్రామస్తులకు ఉపాధి లేకుండా కొల్లగొట్టారని ఇక్కడి నుండి వేలకోట్ల రూపాయల సంపద దోచుకుంటూ ఈ ప్రాంతాన్ని ప్రాంత ప్రజలను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేదాంత ఆయిల్ కంపెనీ విడుదల చేస్తున్న కాలుష్యం వలన అనేకమంది గ్రామ ప్రజలు భయంకరమైన వ్యాధులకు గురవుతున్నారని ఎస్ యానం గ్రామాన్ని స్మశానంలో చేశారని తెలిపారు. గత సంవత్సరం ఫిబ్రవరిలో స్థానిక శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు అమలాపురం ఆర్డిఓ సమక్షంలో వేదాంత ముఖ్యమైన అధికారులు గ్రామ ప్రజలతో చర్చలు జరిపి 2025 సెప్టెంబర్ లో 25 ఉద్యోగాలు 2026 మార్చ్ లో మరో 25 ఉద్యోగాలు కల్పిస్తామని చిరయానం ప్లాంటు అభివృద్ధిలోకి వస్తే మరో 50 ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని 2026 ఏప్రిల్ నెల వచ్చిన ఆ హామీలు ఇప్పటివరకు అమలు చేయలేదని దీనికి కారణం ప్లాంట్ లో పని చేస్తున్న ఇతర రాష్ట్రాలకు చెందిన ఉన్నత స్థాయి అధికారులు ఈ ప్రాంతం పట్ల తెలుగువారి పట్ల వివక్ష చూపుతూ నిర్లక్ష్యంగా



ఉంటున్నారని దీనికి ఉదాహరణ మను ఖాన్ అనే అధికారి చాలా నిర్లక్ష్యం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు వేదాంత అధికారులు ఎస్ యానం గ్రామస్తులకు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని వంద ఉద్యోగాలు వెంటనే కల్పించాలని ఎర్ర వంతెన నుండి ఎస్ యానం వరకు మెయిన్ రోడ్డు ను ఆధునికరించాలని గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసి గ్రీన్ ప్లాంట్ అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు కాలయాపన చేస్తూ హామీలు అమలు చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేసి ఎన్ని రోజులైనా రవ్వ ప్లాంట్ కార్యకలాపాలు అడ్డుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో దంగేటి చిట్టిబాబు లంకె భీమరాజు అయితా బత్తుల రాజశేఖర్ పి డి ఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ యానం గ్రామస్తులు రేవు తిరుపతిరావు జిల్లా దళిత ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి ఇసుకపట్ల రఘుబాబు చిలుకూరి రాంబాబు రాపాక నాగేశ్వరరావు పులిశెట్టి దొరబాబు పలచోళ్ళ పద్మనాభం జోగి రాజు పినిశెట్టి నరసింహారావు పెట్ట అప్పారావు ఉండ్రు సామేలు రేవు రాజేష్ ఉడుము కిషోర్ రేపు మనోహర్ బూల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజాభూమి

## అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా

6

గురువారం 09 ఏప్రిల్ 2026


## సాఫ్ట్ వేర్ ఇంజనీర్ ఉదారత

### -ఎన్.ఎస్.పి.ఆర్. కళాశాల విద్యార్థినులకు రూ. 25,000 ఆర్థిక సాయం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాల స్ఫూర్తితో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఆశా కోలగుండ నాగప్ప శెట్టి ఉదారత చాటుకున్నారు. పట్టణంలోని ఎన్.ఎస్.పి.ఆర్. మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థినుల హాస్టల్ ఫీజు నిమిత్తం ఆమె రూ. 25,000 ఆర్థిక సాయాన్ని బుధవారం అందజేశారు. ఇటీవలే ఆమె కెనడాలో " మిస్ట్రేస్ ఎలైట్ పిటైట్ గ్లోబల్ కెనడా" టైటిల్ గెలుచుకున్న ఆశాను రోటరీ సభ్యులు ఘనంగా అభినందించారు. వృత్తిరీత్యా సాఫ్ట్‌వేర్ రంగంలో రాణిస్తూనే, సామాజిక బాధ్యతతో విద్యార్థినుల ఉన్నత చదువులకు అండగా నిలవడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు కళ్యాణ్ కుమార్, కార్యదర్శి శ్రీధర్ గౌడ్, మాజీ అధ్యక్షులు గిరిధర్, ఇన్నర్ వీల్ అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, సభ్యులు భువనేశ్వరి, విద్య, కృష్ణవేణి, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రగతి అధ్యాపకులు పాల్గొన్నారు.

## మతం మారితే కులం పోతుందా....?

### -రౌండ్ టేబుల్ సమావేశంలో దళిత సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

మతం మారినంత మాత్రాన కులం పోతుందా అంటూ దళిత సంఘాల నాయకులు ప్రశ్నించారు. బుధవారం రెవల్యూషనరీ దళిత గిరిజనుల హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో ముస్లిం నగర్ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత ఐక్యవేదిక ప్రతినిధులు మాట్లాడుతూ, భారతదేశ ఉన్నత న్యాయస్థానం ఇటీవల దళిత క్రైస్తవ రిజర్వేషన్ను రద్దు అంశంపై పునః సమీక్షించాలని కోరారు. అదే విధంగా రిజర్వేషన్లు కొనసాగించాలని డిమాండ్ చేశారు. కులం వేరు, మతం వేరు అయినప్పుడు రిజర్వేషన్ రద్దు అనేది ఒక దుర్బుద్ధితో ప్రధానమంత్రి సుప్రీంకోర్టు ద్వారా రద్దు చేయించడమనేది దురదృష్టకరమని పేర్కొన్నారు. పార్లమెంటు సాక్షిగా పార్లమెంటులోనే ఒక ప్రధానమంత్రిగా బాధ్యతగా ఉంటూ రిజర్వేషన్ కే వ్యతిరేకమని మాట్లాడటం దళితులందరిని మోసం చేయడం తప్ప మరొకటి కాదన్నారు. ఇందుకు పార్లమెంటులో ఉన్న రిజర్వేషన్ పై ఎంపికైన ఎంపీలందరూ చర్చకు జరపమని పట్టుబట్టి రాష్ట్రపతికి మెమోరాండం సమర్పించాలని కోరారు. అసెంబ్లీలో రిజర్వేషన్ పై గెలిచిన ఎమ్మెల్యేలందరూ అసెంబ్లీలో చర్చ జరిపి గవర్నర్ విన్నవించాలని విజ్ఞప్తి చేశారు. తక్షణమే సుప్రీంకోర్టు దళిత క్రైస్తవుల రిజర్వేషన్ పట్ల పునః సమీక్షించి ఒక మంచి నిర్ణయం తీసుకోవాల్సిందిగా కోరుతున్నట్లు తెలిపారు. ఇదే విషయమై సోమవారం రోజున గ్రీవెన్స్ డేలో వినతి పత్రం అందించేందుకు పెద్దసంఖ్యలో దళితులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రేవల్లేషనరీ దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం జిల్లా కన్వీనర్ ఏ.శ్రీనివాసులు, దళిత సమైక్య జిల్లా అధ్యక్షులు ఎస్.నారాయణ, బీఎస్పీ పార్టీ రాష్ట్ర నాయకులు ఎం. శ్రీరాములు, జై భీమ్రావు భారత్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఊటుకూరు నాగరాజ్, ఆలిండియా బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు హరికుమార్, కెవిపిఎస్ పరిగి మండల నాయకులు కిరణ్, ఎమ్మెస్ ఎఫ్ నాయకులు మధు, నరసింహమూర్తి, రేవల్లేషనరీ యూత్ ఫ్రెండ్ నాయకులు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు ప్రణాళికపై అవగాహన



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలోని ప్రభుత్వ ఎన్. ఎస్.పి మ.ఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో బుదవారం సైన్స్ గ్రూపు విద్యార్థులకు భవిష్యత్తు ప్రణాళికపై అవగాహన సదస్సు నిర్వహించారు. బెంగళూరుకు చెందిన రేవా యూనివర్సిటీలో పనిచేస్తున్న బయోటెక్నాలజీ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ దామోదర రెడ్డి విద్యార్థినిలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. దామోదర రెడ్డి సికాగో యూనివర్సిటీ అమెరికాలో నోబెల్ ప్రైజ్ పొందిన శాస్త్రవేత్తలతో కలిసి పరిశోధనలు చేయడంతో పాటు డిఎన్ఏ నిర్మాణం కనుగొన్న వాట్సన్ క్రిక్ తో కలిసి పరిశోధనలు చేశారు. ఆయనతో పాటు అసిస్టెంట్ ప్రొఫెసర్, స్కాలర్ డాక్టర్ గౌతమి హయానిక విద్యార్థులకు చక్కని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రగతి, వైస్ ప్రిన్సిపాల్ జి.వెంకటేశులు, వృక్షశాస్త్రం అధ్యాపకులు జీ.భోజప్ప, భౌతికశాస్త్ర అధ్యాపకులు ఎల్ఆర్ రమేష్, జంతు శాస్త్ర అధ్యాపకులు ఏ.అమరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రూరల్ మండల పరిధిలోని తూమకుంట పారిశ్రామిక వాడలో ఓ గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమయింది. విషయం తెలిసిన వెంటనే హిందూపురం అప్ గ్రేడ్ సీఐ చంద్రాంజనేయులు సంఘటనా స్థలాన్ని చేరుకుని పరిశీలించారు. శవం పూర్తిగా కాలిపోయి ఉండడంతో గుర్తుపట్టలేని విధంగా ఉంది. ఎవరైనా హత్య చేసి ఇలా దహనం చేశారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ తెలిపారు. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

## సామాజిక రుగ్మతలపై కళాజాత



ప్రజాభూమి, హిందూపురం టౌన్

శ్రీ సత్య సాయి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా బాలల సంరక్షణ విభాగం, హిందూపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ సుధ వరలక్ష్మి ఆధ్వర్యంలో పట్టణంలోని రహమత్ పురం కమ్యూనిటీ హాలు లో కళాజాత బృందంచే వివిధ సామాజిక రుగ్మతలపై కళాజాత నిర్వహించారు. కళాజాత బృందం బాల్య వివాహాలు, కౌమార దశలో గర్భధారణ వల్ల చోటుచేసుకునే అనర్థాలు, బాల్య వివాహ చట్టాలు, వాటి అమలుపై కళాజాత బృందం జానపద గేయాలు, నాటిక రూపంలో ప్రదర్శించారు. బాల్యవివాహ దురాచారంపై, యుక్త వయసులో గర్భధారణ వల్ల బాలికకు, పుట్టబోయే బిడ్డకు, బాలిక తల్లిదండ్రికి సమాజపరంగా, కుటుంబ పరంగా, ఆర్థికంగా, మానసికంగా ఎలాంటి అనర్థాలు జరుగుతున్నాయని కళ్ళకు కట్టినట్టుగా కళాజాత బృందం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైజర్లు అనిత, సరస్వతి, రహమత్ పురం 15, 16వ వార్డు మహిళా సంఘ సభ్యులు, సి.ఆర్.పి.లు ,గర్భవతులు ,బాలింతలు, స్థానిక అంగనవాడి సిబ్బంది, మెప్మా సీఈఓ గంగులయ్య, పిఓ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అత్యాధునిక వైద్యంలో నారాయణ హెల్త్ సాధించిన గొప్ప మైలురాయి




ప్రజాభూమి ప్రతినిధి,అనంతపురం : బెంగుళూరు ప్రధాన కార్యాలయంగా డాక్టర్ దేవి ప్రసాద్ శెట్టి గారిచే స్థాపితమైన నారాయణ హెల్త్ ప్రపంచ ఆరోగ్య సంరక్షణా రంగంలో ఒక పేరొందిన వైద్యశాలగా ప్రసిద్ధమైనది. అత్యాధునిక వైద్య విధానాలతో 10,000 పైగా ఆర్థోపెడిక్ మరియు వెన్నెముక శస్త్రచికిత్సలను దిగ్విజయంగా నిర్వహించి గొప్ప మైలురాయిని సాధించినది. ఇది నారాయణ హెల్త్ వైద్య సామర్థ్యతలను మరింత బలోపేతం చేసింది. నారాయణ హెల్త్ 1,000కు పైగా రోబోటిక్ కీళ్ళ మార్పిడి శస్త్ర చికిత్సలతోపాటు 10,000 సంక్లిష్టమైన ఆర్థోపెడిక్ మరియు వెన్నెముక చికిత్సలను విజయవంతంగా నిర్వహించిఈ రంగంలో చికిత్సలకు కేంద్ర బిందువుగా మారింది. నారాయణ హెల్త్ 10,000కు పైగా ఆర్థోపెడిక్ మరియు వెన్నెముక శస్త్రచికిత్సల మైలురాయిని సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసిన పత్రికా సదస్సులో డాక్టర్ అభినందన్ ఎస్. పునిత్, నారాయణ హెల్త్, సీనియర్ కన్సల్టెంట్, క్లినికల్ లీడ్ -- ఆర్థ్రోప్లాస్టీ మాట్లాడుతూ, ఆధునికమైన నాణ్యత కలిగిన ఆరోగ్యసంరక్షణను అందరికి అందుబాటులోనికి తీసుకురావటం తమ లక్ష్యం అన్నారు. రోబోటిక్ వంటి అత్యాధునిక సాంకేతికతలతో మరియు నిపుణులైన వైద్యసిబ్బంది సహకారంతో మేము నిర్వహిస్తున్న వైద్యవిధానాలు ఈ మైలురాయి సాధనకు నిదర్శనం అన్నారు. రోబోటిక్ సహాయక శస్త్రచికిత్సలు అత్యంత క్లిష్టమైన కేసులలో పేషంట్లు త్వరితంగా కోలుకోవటానికి మరియు మెరుగైన దీర్ఘకాలిక ఫలితాల సాధనకు వీలు కల్పిస్తుంది అన్నారు. నారాయణ హెల్త్ ఈ మైలురాయి సాధించిన సందర్భంగా విజయవంతంగా ఇటీవల నిర్వహించిన మోకాలి ఆర్థరైటిస్ మరియు అరుదైన వెన్నెముక కణితికి సంబంధించిన క్లిష్టమైన రెండు కేసులు గురించి వివరించారు. అందులో ఆరు నెలలుగా తీవ్రమైన మోకాలు నొప్పితో బాధపడుతున్న 69 సంవత్సరాల ఇ్యా.చంద్రప్ప కేసు ఒకటి.చంద్రప్ప నడవలేక పోయేవారు, ఇది అతని జీవనసరళి పైన తీవ్రప్రభావం చూపింది. అతన్ని పరీక్షించిన నారాయణ హెల్త్ వైద్య బృందం ఎడమ మోకాలిలో ఆస్టియో ఆర్థరైటిస్ ఉన్నట్లు గుర్తించారు. డాక్టర్ అభినందన్ ఎస్. పునిత్ సారథ్యంలో ఆర్థోపెడిక్ బృందం పూర్తి మోకాలి మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. శస్త్రచికిత్స జరిగిన రోజునే రోగి నడవగలిగారు మరియు క్రమంగా కోలుకుని, మెరుగైన స్థితిలో హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయ్యారు. మరో కేసు గత రెండు సంవత్సరాలుగా దీర్ఘకాలిక నడుము నొప్పితో బాధపడుతున్న 53 ఏళ్ల మోహన్‌రాజ్ గారిది. ఆయన రెండు కాళ్లు బలహీనంగా ఉండటంతో నడవడానికి చాల ఇబ్బంది పడుతూవచ్చారు. అన్ని సమగ్ర పరీక్షలు అనంతరం, పారాస్పైనల్ నందు ఎపిథెలియోయిడ్ హెమాంజియోమా అనే ఒక అరుదైన వెన్నెముక కణితి బహుళ వెన్నెముక స్థాయిలలో వ్యాపించినట్లు గుర్తించారు. డాక్టర్ శశిధర్ బి కె నాయకత్వంలో వెన్నెముక శస్త్రచికిత్స బృందం, ట్యూమర్ సర్జన్లు డాక్టర్ సుమన్ బైరేగౌడ, డాక్టర్ అంజనా రెడ్డిలతో కలిసి, అత్యాధునిక ఓ-ఆర్మ్ గైడెడ్ న్యూరో నావిగేషన్ మరియు మల్టీమోడల్ అడ్వాన్స్‌డ్ న్యూరోమానిటరింగ్ మార్గదర్శకత్వంలో కణితిని తొలగించి బహుళ-స్థాయి వెన్నెముక స్థిరీకరణతో కూడిన అత్యంత అధునాతన శస్త్రచికిత్సను దిగ్విజయంగా నిర్వహించారు. ఈ అధునాతన సాంకేతికతలు మరియు అత్యంత శిక్షణ పొందిన నిపుణుల బృందం, రోగి తన కాళ్ళలో పూర్తి శక్తిని తిరిగి పొందేలా చేసి, మెరుగైన ఫలితాలను మరియు భద్రతను కల్పించాయి. శస్త్రచికిత్సకు ముందు, డిజిటల్ సబ్‌ట్రాక్షన్ యాంజియోగ్రఫీ చేయటం వలన కణితికి రక్త సరఫరాను తగ్గించి శస్త్రచికిత్సను సులభంగా చేయుటకు సహకరించింది. శస్త్రచికిత్స అనంతరం రోగి కోలుకుని, హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయ్యి తన కాళ్ళ పైన నడుచుకుంటూ హాయిగా ఇంటికి వెళ్ళారు . ఈ సందర్భంగా డాక్టర్ శశిధర్ బి.కె. మాట్లాడుతూ, గతంలో క్లిష్టమైన వెన్నెముక శస్త్రచికిత్సలు చేయటం చాల కష్టంగా ఉండేది అన్నారు. ఇప్పుడు అత్యాధునిక రోబోటిక్ సాంకేతిక సహాయంతో మెరుగైన ఫలితాలు సాధించగలుగుతున్నాం అన్నారు. ఇది శరీరంలోని కీలకమైన భాగాలను స్పష్టంగా చూసేందుకు వీలు కల్పించిన, పరిసర భాగాలకు ఎలాటి నష్టం వాటిల్లకుండా కాపాడుతుంది అన్నారు. ఈ విధమైన శాస్త్ర చికిత్స రోగి త్వరితంగా కోలుకోవటానికి మరియు మెరుగైన ఫలితాల సాధనలో కీలక పాత్రను పోషిస్తుంది అన్నారు. నారాయణ హెల్త్ ఈ మైలురాయి సాధించటంలో ఆర్థోపెడిక్ మరియు వెన్నెముక సంరక్షణలో ముందస్తు రోగ నిర్ధారణ, అత్యాధునిక వైద్య ఆవిష్కరణలు, సమగ్ర సంరక్షణపై నిరంతర దృష్టి సారించటం ద్వారా వైద్య రంగంలో తన స్థానాన్ని మరింత పటిష్ట పరచుకుంటున్నాది. ఈ మైలురాయి, నారాయణ హెల్త్ తమ వైద్య సంస్థలు అన్నింటిలోను నిరంతరం రోగి సంరక్షణకు ఉత్తమ వైద్య సేవలను అందిస్తూనే, క్లిష్టమైన వెన్నెముక మరియు ఆర్థోపెడిక్ వంటి సమస్యలకు అధునాతన శస్త్రచికిత్స పరిష్కారాలను అందరికి అందుబాటులోకి తీసుకురావడానికి కట్టుబడి ఉందని నొక్కి చెబుతోంది.

## సర్వజనాస్పత్రిలో ఏర్పాటు చేసిన అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ తొలి వార్షికోత్సవం





ప్రజాభూమి ప్రతినిధి అనంతపురం


అనంతపురం ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో ఏర్పాటు చేసిన అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ తొలి వార్షికోత్సవ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ తో కలిసి పాల్గొనడం జరిగిందన్నారు. అనంతపురం కరువుకు పేరుగాంచిన జిల్లా పౌష్టికాహారం కొరత వల్ల కొన్ని సందర్భాల్లో తల్లులు తమ పిల్లలకు సరిపడా పాలు ఇవ్వలేని పరిస్థితులు ఎదురవుతున్నాయిన్నారు. ఇలాంటి సమయంలో మదర్స్ మిల్క్ బ్యాంక్ ఎంతో మంది శిశువులకు జీవనాధారంగా నిలుస్తోంది. ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా విజయవంతంగా కొనసాగుతున్న ఈ సేవా కార్యక్రమం మరింత పురోగతి సాధించాలని ఆకాంక్షిస్తున్నాను. వెనుకబడిన ప్రాంతం అనే ముద్రను తొలగించేలా ప్రతి తల్లి ముందుకు వచ్చి తల్లిపాలు దానం చేయాలని కోరుతున్నాను. గత ఏడాదిలోనే 450 లీటర్ల తల్లిపాలు సేకరించి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిన అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ సిబ్బందిని అభినందిస్తున్నాను. వచ్చే ఏడాదిలో కనీసం 2,000 లీటర్ల పాల సేకరణ లక్ష్యంగా పెట్టుకుని మరింత మందికి సహాయం అందించాలని సూచించాను. ఆస్పత్రి, మిల్క్ బ్యాంక్ అభివృద్ధికి నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది. త్వరలో విశ్రాంతి భవనం ప్రారంభించడంతో పాటు, ఒక సంస్థ సహకారంతో రూ.30 లక్షల వ్యయంతో 130 మందికి వినికిడి పరికరాలు అందించనున్నట్లు తెలియజేశాను. ఈ సేవా కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహిస్తున్న డాక్టర్ గుజ్జల హేమలత, ఆస్పత్రి సిబ్బంది, ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ విజయేశ్వరి, ఆర్.జే.ఎస్ స్టీల్ ప్రతినిధి నరేంద్ర, తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించే ప్రతినిధి డాక్టర్ పాయల్ బిశ్వాస్, ప్రభుత్వ హాస్పిటల్ కమిటీ మెంబర్ మిద్దుల నరసింహులు, రత్నమయ్య, క్యాటరింగ్ రమణ, నర్సింగ్ ఏ.ఎన్.ఎం విద్యార్థులు, ఆస్పత్రి సిబ్బంది కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## "ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర మంత్రి కేశవ్ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహణ"



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

ఉరవకొండలోని మంత్రి పయ్యావుల కేశవ్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన "ప్రజాదర్బార్" కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, నాయకులు తమ సమస్యలను మంత్రి తెలియపరిచారు. మంత్రి స్వయంగా వారి సమస్యలను శ్రద్ధగా విని వినతిపత్రాలను స్వీక రించిన వెంటనే. ఫోన్ ద్వారా ప్రజల సమస్యలను త్వరితగతిన



పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన మంత్రి ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తమ ప్రభుత్వానికి అభివృద్ధి , సంక్షేమం రెండూ సమానంగా ముఖ్యమని, అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటూ, రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

## అంబేద్కర్ జయంతిని జయప్రదం చేద్దాం

### -కరపత్రాల విడుదల

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పెనుకొండలో ఈ నెల 14వ తేదీన మంగళవారం బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 136వ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ భవన్ వద్ద జయంతికి సంబంధించిన కరపత్రాలను ప్రజాసంఘాల నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశానికి దశ, దిశ, మార్గదర్శకాలను సూచించడానికి రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి అంబేద్కర్ అన్నారు. ఇంతటి మహోన్నత వ్యక్తి జయంతి వేడుకలను రాయలేలిన రాజ్యంలో ఏర్పాటు చేశామన్నారు. జయంతి సందర్భంగా పెనుకొండలోని వై జంక్షన్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు జై భీమ్ ర్యాలీ ఏర్పాటు చేశామన్నారు. ర్యాలీ అనంతరం భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసినట్లు వివరించారు. వేడుకలకు ప్రజాసంఘాల నాయకులతో పాటు అంబేద్కర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు నాగరాజు శ్రీనివాసులు, అబ్దుల్ రెహమాన్, ఉదయ్ కుమార్, మున్నా, బేకరీ గంగాధర్, పార్వతమ్మ, ఎస్ డి జి ఎస్ కళాశాల ఎంబీఏ ప్రిన్సిపాల్ నాగేంద్ర కుమార్, నాగరాజు, కృష్ణ ఇతర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.




## ముగిసిన ఉరుసు ఉత్సవాలు

### -దర్గా పీఠాధిపతికి సన్మానం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణ సమీపంలో లేపాక్షి మండలం కల్లూరు వద్ద వెలసిన హజరత్ సయ్యద్ మొహమ్మద్ యూసుఫ్ వుల్లా షా కమల్ పాష ఖాద్రీ ఉత్సవాలు మంగళవారం రాత్రి ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా కోలార్ కు చెందిన నాసిర్ బృందంచే ఖవ్వాలి కార్యక్రమాన్ని దర్గా పీఠాధిపతి గురువు శిష్యులు రఫిక్ వుల్లా కమల్ పాష్ ఖాద్రీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఇదే సందర్భంగా హిందూపురం అహలే సున్నతుల్ జమాత్ కమిటీ ఆధ్వర్యంలో దర్గా పీఠాధిపతిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రపంచంలో భారతదేశం అగ్రరాజ్యంగా నిలబడాలంటే దేశవ్యాప్తంగా హిందూ, ముస్లిం, క్రైస్తవులు ఐక్యంగా ఉన్నప్పుడే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ నిర్వాహకులు మస్తాన్ కమల్ పాషా ఖాద్రీ, సున్నతుల్ జమాత్ కమిటీ అధ్యక్షులు మహబూబ్ దౌలా సాహెబ్ చిస్తి, వారీస్ వుల్లా, అబ్దుల్ రెహమాన్, షబ్బీర్, ఇస్మాయిల్ తో పాటు కమిటీ నిర్వాహకులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

### -డ్రిప్పు పరికరాలు, అరటి మొక్కలు దగ్ధం



ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరుమండలంలోని పి. చింతలపల్లి గ్రామంలో బుధవారం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టిన ఘటన కలకలం రేపింది. ఈ అగ్ని ప్రమాదంలో పలువురు రైతులకు నష్టం వాటిల్లింది. స్థానిక రైతు చంద్రశేఖర్ రెడ్డికు చెందిన సుమారు 70 వేల విలువైన డిప్పు పరికరాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. అదేవిధంగా మల్లికార్జున రెడ్డికు చెందిన సుమారు 1000 అరటి మొక్కలు అగ్నికి ఆహుతయ్యాయి. మరో రైతు రామకృష్ణారెడ్డికు చెందిన మూడు చీనీ చెట్లు కూడా కాలిపోయాయి. ఈ ఘటనతో గ్రామంలో ఆందోళన నెలకొంది. రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది యాదృచ్ఛిక అగ్ని ప్రమాదమా లేక కావాలనే నిప్పు పెట్టారా అన్న దానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సమాచారం అందుకున్న వెంటనే స్థానికులు అగ్నిని అదుపు చేయడానికి ప్రయత్నించారు. అయితే అప్పటికే మంటలు వ్యాపించడంతోపరికరాలు మరియు అరటి పిలకలు పూర్తిగా కాలిపోయాయి.

## ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి వినతి పత్రం సమర్పించిన భారతీయ జనతా పార్టీ శింగనమల నియోజకవర్గం కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి



ప్రజాభూమి, పుట్లూరు.

శింగనమల నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాలలో చాలా మంది రైతులు వ్యవసాయము మీద ఆధారపడి జీవిస్తున్నారు. ఈ రైతులు పండించిన అరటి,మొక్క జొన్న, వేరుశనగ,బత్తాయి పంటలకు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు,ఎంఎల్ఏ చొరవ తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు పోవాలని ,4000 వేల కోట్ల తో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేయాలని,ఈ నిధి వలన రాష్ట్రములో ఉన్న ప్రతి రైతుకు పంటకు గిట్టు బాటు ధర వస్తుంది. అలాగే పుట్లూరు మండలములో సుబ్బరాయుడు సాగర్ నుండి రామలింగాయపల్లి మీదుగా జాజి వంక మీదుగా పుట్లూరు చెరువుకు కాలువ నిర్మాణం చేపట్టాలని, ఈ కాలువ నిర్మాణం వలన 5 గంటలలో నీరు పుట్లూరు చెరువుకు చేరే అవకాశం ఉంది.ఇప్పుడు దాదాపు 15 కిలోమీటర్లుచుట్టి రావడం వలన ,చివరలో ఉన్న కోమటికుంట్ల ,గరుగుచింతలపల్లి చెరువులకు నీరు అందడం లేదు.కావున ఈ కాలువ నిర్మాణం వెంటనే చేపట్టాలని,అలాగే పుట్లూరు మండలంలో పొలాలకు బేలుకు ట్రాక్టర్లతో తీసుకు పోవాడానికి రైతులకు అనుమతి కల్పించాలని ఎంఎల్ఏను కోరడం జరిగినది. ఈ కార్యక్రమములో గురిజాల రాజశేఖర్ రెడ్డి,రామిరెడ్డి నరసింహారెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఉత్తమ రెడ్డి, రామనాథ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7
గురువారం 09 ఏప్రిల్ 2026

# రాజధాని విషయంలో వైకాపాది సెల్ఫ్ గోలు కాగా టిడిపిది సెల్ఫ్ డబ్బా

## - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్ తులసి రెడ్డి

ప్రజా భూమి, కడప సిటీ :

రాజధాని అమరావతి విషయంలో వైకాపాది సెల్ఫ్ గోల్ కాగా టిడిపిది సెల్ఫ్ డబ్బా అని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం కడపలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాజధాని అమరావతి విషయంలో వైకాపా పార్టీ గందరగోళంలో, అయోమయంలో, కన్ఫ్యూజన్లో ఉందని అన్నారు. 2019 ఎన్నికలకు ముందు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అని చెప్పారు.అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర రాజధాని విశాఖపట్నం మార్చాలని సర్వ ప్రయత్నాలు చేసి జగన్మోహన్ రెడ్డి వైఫల్యం చెందాడు. మూడు ముక్కలాట ఆడి రాష్ట్ర ప్రజలను గందరగోళం లేక నెట్టాడు. ప్రస్తుతం మావిగన్ అనగా మచిలీపట్నం విజయవాడ గుంటూరు అంటూ కొత్త పళ్ళాయి అందుకున్నాడు. బహుశా రేపు శ్రీవిపుల్ అనగా శ్రీకాకుళం విజయవాడ పులివెందుల అనొచ్చు, ఎల్లుండి శ్రీకాకుళం విజయవాడ కుప్పం అనొచ్చు. మొత్తంమీద రాజధాని విషయంలో వైకాపా విధానం నవ్వుల పాలైంది. రాజధాని విషయంలో టిడిపి సెల్ఫ్ డబ్బా వాయించుకోవడం ఎక్కువైంది.గత పది సంవత్సరాలుగా రాజధాని అమరావతి నుండే పరిపాలన సాగుతోంది. ప్రధానమంత్రి రెండు సార్లు శంకుస్థాపన కూడా చేశారు.ఇది కొత్తది కాదు.అయినప్పటికీ ఏదో అద్భుతం సాధించినట్లు సంబరాలు చేసుకోవడం,డబ్బా కొట్టుకోవడం ఎబెట్టుగా ఉంది. విభజన చట్టంలో సెక్షన్ 94 సబ్ సెక్షన్ 3 ప్రకారము రాజధానిలో రాజభవన్,రాష్ట్ర సచివాలయం, శాసనమండలి భవనం, శాసనసభ భవనం, హైకోర్టు,ఇతర మౌలిక సదుపాయాలకు కేంద్ర



ప్రభుత్వము గ్రాంట్ రూపంలో నిధులు ఇవ్వాలి. దానికోసం కృషి చేయాలని కూటమి ప్రభుత్వానికి తులసి రెడ్డి సూచించారు.అదేవిధంగా రాజధాని కోసం భూములు ఇచ్చినటువంటి రైతులకు ఇంకా వారికి కేటాయించిన రెసిడెన్షియల్ ప్లాట్స్,కమర్షియల్ ప్లాట్లు లేఅవుట్లు వేయలేదు, అభివృద్ధి పరచలేదు. వెంటనే ఆ పని చేయాల్సిన అవసరం ఉంది. విభజన చట్టంలో సెక్షన్ 46 సబ్ సెక్షన్ 3 ప్రకారము రాయలసీమకు,ఉత్తరాంధ్రకు కేంద్ర ప్రభుత్వం బుందేల్ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ నిధులు ఇవ్వాలి. విభజన చట్టంలో సెక్షన్ 85 సబ్ సెక్షన్ రెండు ప్రకారము కృష్ణానది యాజమాన్యం బోర్డు కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేయాలి. విభజన చట్టంలో 13వ షెడ్యూల్ ప్రకారము కడప జిల్లాలోసెయిల్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్, దుగరాజపట్నం వద్ద మేజర్ ఓడరేవు నిర్మించాలి.కాబట్టి చట్టంలో ఉండి అమలు కాని అంశాల మీద ప్రత్యేక దృష్టి సారించాలని తులసి రెడ్డి కూటమి ప్రభుత్వానికి సూచించారు.మీడియా సమావేశంలో కడప అసెంబ్లీ సమన్వయకర్త జకరయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కదిరి ప్రసాద్ గౌడ్,విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి మహిళా విభాగం మాజీ జిల్లా అధ్యక్షురాలు శ్యామలమ్మ, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పాల్సుధాకర్,నాగరత్న,శ్రీనివాసులు అమర్నాథ్ రెడ్డి,బండారు వెంకటేశు, నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# మావిగన్ పై ఐవిఆర్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేయగల దమ్ము, ధైర్యం చంద్రబాబుకు ఉందా....?

## వైయస్సార్ సిపి రాష్ట్ర ప్రచార సంయుక్త కార్యదర్శి చాపాటి లక్ష్మీ నారాయణరెడ్డి ఆగ్రహం

ప్రజాభూమి పోరుమామిళ్ల :



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిని అతి తక్కువ ఖర్చుతో, వేగవంతంగా అభివృద్ధి చేసేందుకు వై.ఎస్ జగన్ వదిలిన రామబాణం...తారక మంత్రం 'మావిగన్'అని అలాంటి గొప్ప ప్లాన్ పై కనీసం రాష్ట్ర ప్రజల, మేధావుల అభిప్రాయాలను తెలుసుకోకుండా వైయస్సార్సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పై ట్రోల్స్ చేయడం, నీచ విమర్శలు, రోత రాతలు రాయడం సిగ్గు,చరం లేనివారికే ఉంటాయి టిడిపి అభ్యర్థుల ఎంపికకు,ప్రజాభిప్రాయ సేకరణకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ (ఐవిఆర్)ను ఉపయోగిస్తారని, అదే తరహాలో దమ్ము, ధైర్యం ఉంటే మావిగన్ పై ఐవిఆర్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రచార సంయుక్త కార్యదర్శి చాపాటి లక్ష్మీనారాయణరెడ్డి బహిరంగసవాల్ విసిరారు. పోరుమామిళ్ల పట్టణంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వై.ఎస్ జగన్ మీభార్యలుకారని చెబితే గుడ్డిగా నమ్మి కట్టుకున్న ఇల్లాలిని వదిలి, చెల్లిగా భావించి, మళ్లీ పెండ్లి సంబంధాలను చూడడానికి వెనుకాడని వెన్నుముక లేని బ్యాచ్ వైయస్సార్ సిపి లో తయారైందని బూతులు కిట్టు (ఏబీఎన్ రాధాకృష్ణ) మాటలు మహిళల ఆత్మగౌరాన్ని దెబ్బతీశాయని, ఇలాంటి నీచ, నికృష్ట భాష వాడిన బూతుల కిట్టుకి వైయస్సార్ సిపి శ్రేణులు, మహిళలు గుణపాఠం చెబుతారని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. చంద్రబాబు,ఎల్లో మీడియా ప్రత్యేక హోదా ఇవ్వలేదని నాడు ప్రధాని నరేంద్ర మోడీని నీచ భాషలతో తిట్టి, 2024 ఎన్నికల్లో బిజెపితో పొత్తు పెట్టుకున్నారని... మరి బిజెపి రాష్ట్రానికి ఏమిచ్చిందని ఆయన సూటిగా ప్రశ్నించారు. టిడిపి శ్రేణులు, ఎల్లో మీడియా నాడు చంద్రబాబు చెబితేనే నరేంద్ర మోడీని నీచంగా తిట్టారని...నేడు మళ్లీ చంద్రబాబు చెబితేనే ఆహా, ఓహో, అద్భుతం, మహాద్భుతం అంటూ చిడతలు వాయిస్తున్నా రన్నారు. మరి దీనిపై వారంతపు పలుకుల్లో బూతుల కిట్టు టిడిపి శ్రేణుల్ని, చంద్రబాబును విమర్శించే దమ్ము, ధైర్యం ఉందా? మీలో ఏ ఒక్కడికైన ఉందా?అని ఆయన మండిపడ్డారు..లేకుంటే వైయస్సార్సీపి శ్రేణులకు,వై.ఎస్ జగన్ కు ముఖ్యంగా మహిళలకు బూతుల కిట్టు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్ర ప్రజల దృష్టిలో చరిత్రహీనుడివి కాకతప్పదని ఆయన హెచ్చరించారు. బూతుల కిట్టు జగన్ ను తక్కువగా అంచనా వేస్తున్నావు,భారతదేశంలోని అతి పెద్ద పార్టీ అయిన కాంగ్రెస్ ను, కాంగ్రెస్ చీఫ్ సోనియా గాంధీని ఎదిరించి,16నెలలు జైలు జీవితం అనుభవించి మళ్లీ తిరిగి లేచిన కెరటంలా ముఖ్యమంత్రి అయిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.దీనిని గుర్తించి ఏబీఎన్ రాధాకృష్ణ మసలుకోవాలని ఆయన హితవు పలికారు. జగన్ అధికారంలో ఉన్నా...లేకున్నా జనం ప్రభంజనంలా జగన్ వెంటే నడుస్తున్నా రని...జగన్ ఓడినా,ఒంటరిగా పోటీ చేసి 40 శాతం ఓట్లను సాధించారని, అలాంటి జగన్ అధికారంలో లేకున్నా బాహుబలి,కడప పులిబిడ్డ, ఎవరికి తలవంచదని, నీ రోత మాటలకు భయపడతారా? అని సుతిమెత్తగా మందలించారు. చంద్రబాబు,ఏబీఎన్ రాధాకృష్ణ లు జగన్ పై విషయం చిమ్మి, గ్లోబెల్స్ ప్రచారం చేసి జగన్ ను ఓడించాలను కోవడం పగటి కలలేనని ఫినోలెక్స్ పక్షిలా తిరిగి లేచి జగన్ ముఖ్యమంత్రి కావడం తూర్పున సూర్యుడు ఉదయించడం ఎంత వాస్తవమో అంతే వాస్తవమని చాపాటి లక్ష్మీనారాయణరెడ్డి తేల్చి చెప్పారు.

# పోలీసు బలగాలతో అర్ధరాత్రి కడప నగరంలోని ఆలంఖాన్ పల్లి , అల్మాస్ పేట, మాసాపేట లలో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్

- తనిఖీల్లో 30 ద్విచక్ర వాహనాలు, కత్తి స్వాధీనం
- జిల్లాలో రౌడీయిజానికి తావులేదు
- కడప నగరంలోని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన జిల్లా ఎస్.పీ
- రౌడీ మూకలపై కఠిన చర్యలు తీసుకుంటాం
- జిల్లా ఎస్.పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పీ.ఎస్



ప్రియభూమి, కమిటీ :

శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే లక్ష్యంగా జిల్లా ఎస్.పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ఐ.పీ.ఎస్నేతృత్వంలో పోలీస్ బలగాలతో మంగళవారం అర్ధరాత్రి వరకూ కడప నగరంలోని పలు ప్రాంతాలలో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించి పలువురు అనుమానితుల,పాత నేరస్థుల ఇళ్లలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ముందుగా ఆలంఖాన్ పల్లి లో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ లో ఆయనఅనుమానితులు, పాత నేరస్థుల ఇళ్లలో స్వయంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అల్మాస్ పేట సర్కిల్ వద్ద నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించి ఆయన గట్టిగా వార్నింగ్ ఇచ్చారు. రౌడీ యిజానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లా బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు.ఈసందర్భంగా మీడియా తో మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రిపూట రోడ్లపై అనవసరంగా తిరుగుతూ న్యూసెన్స్ చేసే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో రౌడీయిజానికి తావులేదని ఎస్.పీ తెలిపారు. గంజాయి బ్యాచ్ పై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇటీవల బద్వేలు, కమలాపురం లలో గంజాయి బ్యాచ్ లపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయడం జరిగిందని ఆయన వివరించారు. నగరంలో నిర్వహించిన కార్డన్ అండ్ సర్చ్, అర్ధరాత్రి వాహన తనిఖీల్లో 30 ద్విచక్ర వాహనాలను, ఓ కత్తిని స్వాధీనం చేసుకున్నారు. ఆపరేషన్ లో ప్రొద్దుటూరు ఏ.ఎస్.పీ విబుకృష్ణఐ.పీ.ఎస్, స్పెషల్ బ్రాంచ్ డీ.ఎస్.పి ఎన్ .సుధాకర్, మైదుకూరు డీ.ఎస్.పీ రాజేంద్రప్రసాద్, కడప నగరంలోని సి.ఐ లు, జిల్లాలోని సి.ఐ లు, ఎస్.ఐ లు , స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# పత్రిక కార్యాలయంపై దాడి హేయం

## -జనసేన నేత అతికారి క్రిష్ణ

ప్రజాభూమి, సిద్ధవటం: వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న మీడియాపై దాడులు చేయడం ఆ పార్టీ రాక్షస స్వభావానికి నిదర్శనమని రాజంపేట పార్లమెంట్ జనసేన సమన్వయకర్త అతికారి కృష్ణ మండిపడ్డారు. బుధవారం సిద్ధవటంలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అమరావతి రాజధాని విషయంలో గత ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, ఈ వాస్తవాలను బయటపెడుతున్నందుకే ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దౌర్జన్యానికి దిగారని ఆరోపించారు. పత్రికా స్వేచ్ఛను కాలరాస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వ తీరును విమర్శిస్తూ, చేతకాని మాటలు మాట్లాడి పరువు పోగొట్టుకోవద్దని హితవు పలికారు. ప్రజాస్వామ్యంలో మీడియాను నాలుగో స్తంభంగా భావిస్తామని, అలాంటి మీడియాపై దాడులు



చేయడం వైసీపీకి అలవాటుగా మారిందని ఆయన విమర్శించారు. ప్రభుత్వ తప్పులను ప్రశ్నిస్తే భౌతిక దాడులకు దిగడం వారి రాక్షస మనస్తత్వాన్ని సూచిస్తుందని మండిపడ్డారు. రాజధాని విషయంలో అప్పటి వైసీపీ ప్రభుత్వం ప్రజలను పూర్తిగా వంచించిందని, రాష్ట్రాన్ని అభివృద్ధిలో వెనక్కి నెట్టిందని ఆరోపించారు. ఈ విషయాలపై నిజాలు ప్రచురిస్తున్నందుకే ఆంధ్రజ్యోతి కార్యాలయంపై కక్షగట్టి దాడులు చేస్తున్నారని తెలిపారు. మీడియా సంస్థలపై, విలేకరులపై దాడులు చేయడం అంటే రాజ్యాంగం కల్పించిన పత్రికా స్వేచ్ఛను కాలరాయడమేనని కృష్ణ పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు వంటివని, తక్షణమే ప్రభుత్వం స్పందించి దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి ఎవరైనా సహకరించడం ఇష్టం లేకపోతే మౌనంగా ఉండాలే తప్ప, అసందర్భమైన ప్రజలను తప్పుదోవ పట్టించే మాటలు మాట్లాడుతూ పరువు పోగొట్టుకోవడం సరైన పద్ధతి కాదని ఆయన హెచ్చరించారు.

# పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు

## బద్వేల్ డివిజనల్ అభివృద్ధి అధికారి వెంకట శేషయ్య

ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల పంచాయతీలో పారిశుద్ధ్యం మెరుగుకు సిబ్బంది అధికారులు సమిష్టిగా కష్టపడాలని బద్వేల్ డివిజనల్ అభివృద్ధి అధికారి వెంకట శేషయ్య పేర్కొన్నారు. మంగళవారం మండల అభివృద్ధి కార్యాలయం పరిధిలోని శ్రీ శక్తి భవన్లో పోరుమామిళ్ల పంచాయతీ సిబ్బంది సచివాలయ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేజర్ పంచాయతీలో నిధులను పారదర్శకంగా ఖర్చు చేయడంతో పాటు తాగునీరు పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తమకు కేటాయించిన ప్రాంతాల్లో పారిశుద్ధ్యం విధుల్లో తప్పక పాల్గొనాలని చెప్పారు. సచివాలయ పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వీరిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. పనిచేయని వారికి జీతాలు నిలిపివేయాలని ఆదేశించారు. ప్రతిరోజు నిరంతర పర్యవేక్షణ చేస్తూ పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. క్రమంలో ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో, పోరుమామిళ్ల పిడిఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




# సర్పంచ్ గా చిత్తా రవి ప్రకాష్ రెడ్డి సేవలు మరువలేనివి



ప్రజాభూమి పోరుమామిళ్ల :

రంగసముద్రం గ్రామ సర్పంచ్గా సేవలందించిన చిత్తా రవి ప్రకాష్ రెడ్డి పదవీకాలం ముగిసిన సందర్భంగా, రెడ్డి నగర్లోని శ్రీ కోదండ రామాలయం కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి ప్రకాష్ రెడ్డి ఆయన సతీమణి ఆరోగ్య రాణి ని ఆలయ మర్యాదలతో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువా, నూతన వస్త్రాలు, పంచరత్నావలి మెమొంటోతో ఘనంగా సత్కరించారు. ఆయన గ్రామాభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలు, ఆలయ అభివృద్ధికి చేసిన సేవలను వక్తలు ప్రశంసించారు. రెడ్డినగర్ ప్రాంతంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసినందుకు ఆయన సేవలను కొనియాడారు. అనంతరం ఆలయ మర్యాదలతో స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు పాలకొలను రామసుబ్బారెడ్డి, గౌరవ అధ్యక్షుడు చాపాటి లక్ష్మీనారాయణరెడ్డి, కమిటీ నిర్వాహకులు రామ్మోహన్ రెడ్డి, సిద్ధమూర్తి రాజారెడ్డి, పాలకొలను రమణారెడ్డి, ప్రగతి శ్రీనివాసులు, పెద్దిరెడ్డి విజయ నరసింహారెడ్డి, నారిసెట్టి నాగేంద్ర, సుబ్బారెడ్డి, నారాయణరెడ్డి, పోలు రాజారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తోట ప్రసాద్, వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రెడ్డి నగర్ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆకాశం నుంచి ఖాకీ నిఘా.. 'డ్రోన్' జల్లెడలో అన్నమయ్య జిల్లా!

## నేరగాళ్ల గుండెల్లో వణుకు.. సామాన్యుడికి భరోసా..


## -జిల్లా ఎస్పీ సరికొత్త వ్యూహం.



మదనపల్లి, ప్రజాభూమి :-ఏప్రిల్ 08: అన్నమయ్య జిల్లాలో అసాంఘిక శక్తుల ఆటకట్టించేందుకు పోలీసు యంత్రాంగం సరికొత్త 'అస్త్రం' పట్టింది. నేరగాడు ఏ పొదలో దాక్కున్నా, ఏ గల్లీలో నక్కినా కనిపెట్టేలా, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాలతో 'డ్రోన్ ఆపరేషన్' మొదలైంది. ఇకపై నేరం చేసి తప్పించుకోవడం అసాధ్యమన్నట్లుగా, ఆకాశం నుంచి డేగ కన్నుతో జిల్లా పోలీసులు పహారా కాస్తున్నారు. జాతరైనా.. బడివద్దైనా..అంతా రికార్డ్! సాధారణంగా రద్దీగా ఉండే జాతరలు, తిరునాళ్లలో దొంగతనాలు, ఆకతాయిల అల్లర్లు ఎక్కువగా జరుగుతుంటాయి. జిల్లాలో జరుగుతున్న ఉత్సవాల్లో జనసమూహాన్ని పర్యవేక్షించేందుకు డ్రోన్లను ఉపయోగిస్తున్నారు. అటు పాఠశాలల వద్ద విద్యార్థుల భద్రతను పర్యవేక్షించడం, ఇటు నిర్మానుష్య ప్రాంతాల్లో అక్రమ కార్యకలాపాలు జరగకుండా చూడటంలో ఈ డ్రోన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. కెమెరా కంటికి చిక్కకుండా ఎవరూ తప్పించుకోలేరని పోలీసులు హెచ్చరిస్తున్నారు. అడుగు బయటపెడితే 'డ్రోన్' నిఘానే! జిల్లాలోని ప్రతి అంగుళాన్ని గాలిలో తేలియాడే కెమెరాలతో జల్లెడ పడుతున్నారు. శివారు ప్రాంతాల్లోని పొదలు, వాగుల వెంబడి డ్రోన్ కెమెరాల నిఘా కొనసాగుతుంది. ఎస్పీ పర్యవేక్షణలో శిక్షణ పొందిన డ్రోన్ ఆపరేటర్లు నిరంతరం దృశ్యాలను విశ్లేషిస్తూ, క్షేత్రస్థాయిలోని అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నారు. సాంకేతికతతో రక్షణ కవచం:"ప్రజల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యత. సాంకేతికతను జోడించడం వల్ల నేరాల నియంత్రణ సులభతరం అవుతుంది. అనుమానాస్పద వ్యక్తులు కనబడితే స్థానిక పోలీస్ స్టేషన్ కు లేదా 100/112 కు సమాచారం ఇవ్వాలని, ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. పోలీసుల ఈ 'హైటెక్' గస్తీతో నేరస్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతుండగా, సామాన్య ప్రజలు మాత్రం హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆకాశం నుంచి పహారా కాస్తున్న పోలీసుల తీరుపై జిల్లావ్యాప్తంగా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

# అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

## -ఎస్సై హారిక



ప్రజాభూమి, సిద్దవటం: మండల కేంద్రమైన సిద్దవటంలోని ఆకుల వీధి సమీపంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై హారిక తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని రేషన్ బియ్యాన్ని సేకరించి ఆటోలో తరలిస్తున్నట్లు అందిన సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 6 బస్తాల రేషన్ బియ్యాన్ని, రవాణాకు వాడుతున్న ఆటోను సీజ్ చేశారు. నిందితుడిని కడప సమీపంలోని కృష్ణాపురానికి చెందిన సయ్యద్ మహమ్మద్గా గుర్తించారు. అతనిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై వివరించారు.

# ముమ్ముడిగుంటపల్లి ఎస్సీ కాలనీలో పేరుకుపోయిన మురుగునీరు

## అంటువ్యాధుల భయం



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని శాఖరాజుపల్లి పంచాయతీ పరిధిలోని ముమ్ముడిగుంటపల్లి ఎస్సీ కాలనీలో తాగునీటి మోటార్ వద్ద మురుగునీరు నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మురుగునీరు స్తంభించి దుర్వాసన వస్తోందని, దోమల బెడద వల్ల విష జ్వరాలు సోకే ప్రమాదం ఉందని కాలనీ నివాసి శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మురుగునీటిని తొలగించి బ్లీచింగ్ చల్లాలని వారు కోరారు.దీనిపై పంచాయతీ సెక్రటరీ సంధ్య స్పందిస్తూ.. రెండు రోజుల్లో మురుగునీటిని పూర్తిగా తొలగించి, అంటువ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ మరియు అబిట్ పిచికారీ చేయిస్తామని హామీ ఇచ్చారు.

# కడప ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన మురళిని కలిసిన కుప్పాల



ప్రజాభూమి, సిద్దవటం: కడప ఆర్డీవోగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మురళిని సిద్ధవటం మండలానికి చెందిన టీడీపీ నాయకులు, ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్డీవోకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో గ్రామీణ అభివృద్ధి, పంచాయతీ వ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలని, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య ఆర్డీవోను కోరారు.

ప్రజాభూమి



# రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై సంబంధిత హెచ్ఓడిలతో సమీక్ష సమావేశం నిర్వహణ

### జిల్లా ప్రజల అభివృద్ధే లక్ష్యంగా పనులు వేగవంతం చేయాలి -: జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.






తిరుపతి, ఏప్రిల్ 08: జిల్లా కు రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై జాయింట్ కలెక్టర్. ఆర్. గోవింద రావు, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు లతో కలసి సంబంధిత హెచ్ఓడిలతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్. డా, ఎస్. వెంకటేశ్వర్. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరం నుండి జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా,మునిసిపల్ కమిషనర్లు, రెవెన్యూ డివిజన్, మండల, తదితర అధికారులతో వర్చువల్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై అన్ని సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హెచ్సిఎం ద్వారా మంజూరైన పనులు ప్రజలకు నేరుగా ఉపయోగపడే విధంగా వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. ప్రతి శాఖ తమకు కేటాయించిన పనులపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, నిర్ణీత గడువుల్లో పూర్తి చేయాలని తెలిపారు. ప్రత్యేకంగా మౌలిక సదుపాయాలు, నీటి సరఫరా, విద్య, వైద్యం, వ్యవసాయం, రహదారులు, పరిశ్రమలు వంటి కీలక రంగాల్లో మంజూరైన పనులను ప్రాధాన్యతగా తీసుకుని అమలు చేయాలని సూచించారు. ప్రాజెక్టుల పురోగతిపై వారానికొకసారి సమీక్ష నిర్వహించి, ఎటువంటి ఆలస్యం లేకుండా ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. అలాగే, పనుల అమలులో పారదర్శకత పాటిస్తూ, ప్రజలకు సమగ్ర సమాచారం అందుబాటులో ఉంచాలని చెప్పారు. సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారులకు నివేదించి పరిష్కారం పొందాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన మంజూరుల వివరాలు, ప్రస్తుత పురోగతి, ఎదురవుతున్న సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో ఏ ఎస్పి రావిమనోహరచ్చారీ, తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్, తిరుపతి,నెల్లూరు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్లు విజయ్ భరత్ రెడ్డి, ఎల్. శివకుమార్, ఇరిగేషన్ డి ఈ, రాధా కృష్ణా, ఆర్ అండ్ బి ఎస్ ఈ, రాజా నాయక్, డి ఎమ్ అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద రావు, సివిల్ సప్లై అధికారి శేషు రాజు, ఏ పి ఎమ్ ఐ పి పి డి చిన్న రెడ్డయ్య, గృహనిర్మాణం శాఖ పి డి, ఎస్ డబ్ల్యు ఎస్ కోఆర్డినేటర్ జగదీష్,పంచాయతీ రాజ్ ఎస్ ఈ మధుసూదన్, అటవీ శాఖ అధికారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జలధార-జలహారతి కార్యక్రమాన్ని సమగ్రంగా అమలు చేయాలి

### ప్రతి నీటి బొట్టును కాపాడటం ద్వారా భవిష్యత్తు తరాలకు నీటి భద్రత కల్పిద్దాం :జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.




రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల అనంతపూర్ జిల్లాలో ప్రారంభించిన జలధార--జలహారతి, నీటి సంఘాల బాధ్యత కార్యక్రమంను జిల్లాలో సమగ్రంగా, ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని మిని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా, రెవెన్యూ డివిజన్, మండల, ఎంపీడీ ఓ లు ఇరిగేషన్ సిబ్బంది, వి ఏ ఓ లు, డ్వామా, హార్టికల్చర్, ఆర్ డబ్ల్యు ఎస్, ఏ పి ఎమ్ లు,మున్సిపల్ కమిషనర్లు, తదితర అధికారులతో వర్చువల్ గా జిల్లాలో జలధార - జల హారతి పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జలధార జలహారతి కార్యక్రమం రాబోయే 4--5 సంవత్సరాలకు అత్యంత కీలకమని పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలో విజయవంతంగా అమలు చేసిన జలధార నమూనాను ఉదాహరణగా తీసుకొని, ప్రతి చెరువు, కాలువ, వాగులను పరస్పరం అనుసంధానం చేసి వర్షపు నీటి ప్రతి బొట్టును సంరక్షించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇరిగేషన్ శాఖతో సమన్వయం చేసుకుని బేసిన్ స్థాయిలో శాస్త్రీయ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించినట్లయితే భూగర్భ జలాల స్థాయి గణనీయంగా పెరుగుతుందని, తద్వారా సాగుభూమి విస్తీర్ణం పెరిగి రైతుల ఆదాయం పెరుగుతుందన్నారు. పశుసంవర్ధక రంగం, పాల ఉత్పత్తి విస్తరిస్తుందన్నారు. విద్యుత్ వినియోగం తగ్గి ప్రభుత్వానికి వ్యయభారం తగ్గుతుందని తెలిపారు. గ్రామీణ వలసలు తగ్గి స్థానిక ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. జలధార--జలహారతి కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేసేందుకు 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. మొదట ప్రాధాన్యత గల పనులను గుర్తించి, దశలవారీగా అమలు చేయాలని సూచించారు. కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో కమిటీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ స్థాయి కమిటీలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ -- చైర్మన్ గా వ్యవహరించగా పంచాయతీ కార్యదర్శి -- కన్వీనర్ గా వ్యవహరించగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ ది అమలు బాధ్యత అని అన్నారు. వీఆర్వో, అగ్రికల్చర్ ఢ హార్టికల్చర్ అసిస్టెంట్లు సభ్యులు గా, నీటి సంఘాల ప్రతినిధులు ప్రత్యేక ఆహ్వానితులు గా ఉంటారని గ్రామ స్థాయిలో పనుల గుర్తింపు, అమలు, పర్యవేక్షణ బాధ్యత ఈ కమిటీకి ఉంటుందని తెలిపారు. మండల స్థాయి కమిటీ లో ఎంపీడీవో చైర్మన్ గా వ్యవహరించగా తహసీల్దార్ సభ్యుడు గా ఉంటారని, మండల అగ్రికల్చర్ అధికారి, హార్టికల్చర్ అధికారి, ఇరిగేషన్ శాఖ ప్రతినిధి, ఏపీవో (డిఆర్డిఏ ) -- కన్వీనర్ గా ఉంటారన్నారు. ఈ కమిటీ మండల స్థాయిలో సమన్వయం, పనుల పురోగతి సమీక్ష, సాంకేతిక మార్గదర్శకత్వం చూసుకోవాలన్నారు. జిల్లా స్థాయి కమిటీలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా వ్యవహరిస్తారని, జాయింట్ కలెక్టర్లు -- సభ్యులు గా, ఇరిగేషన్, వ్యవసాయం, హార్టికల్చర్, పంచాయతీరాజ్, ఐ=ణూ, రెవెన్యూ శాఖల అధికారులు సభ్యులు గా ఉంటారన్నారు. ఈ కమిటీ జిల్లా స్థాయిలో ప్రణాళిక, నిధుల వినియోగం, సమగ్ర పర్యవేక్షణ బాధ్యత ఈ కమిటీ ది అన్నారు. ఇటీవల ఎన్నికైన నీటి సంఘాల ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. స్థానిక పరిస్థితులపై వారి అవగాహనను ఉపయోగించుకోవడం ద్వారా పనుల ఫలితాలు మరింత మెరుగుపడతాయని తెలిపారు. చెరువుల ప్రస్తుత స్థితి, నీటి నిల్వశాతం అవసరమైన పనుల గుర్తించి చెరువులను వివిధ శ్రేణులుగా వర్గీకరించి ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. మండల కార్యాలయాల్లో కాకుండా చెరువుల వద్దే ఫీల్డ్ స్థాయిలో సమావేశాలు నిర్వహించి, రైతులతో ప్రత్యక్షంగా చర్చలు జరపాలని సూచించారు. స్థానిక సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అగ్రికల్చర్, హార్టికల్చర్ శాఖలు బ్యాక్ ఎండ్ సపోర్ట్ అందించాల్సిన అవసరం ఉందని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో నీటి వనరుల సంరక్షణతో పాటు స్థిరమైన వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్, ఇరిగేషన్ డి ఈ, రాధా కృష్ణా, ఎస్ శివారెడ్డి జిల్లా పంచాయతీ అధికారి శ్రీమతి సుశీలా దేవి, డ్వామా పిడి శ్రీనివాసరావు, డి ఆర్ డి ఏ పిడి శోభన్ బాబు, వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద రావు, ఏ పి ఎమ్ ఐ పి పి డి చిన్న రెడ్డయ్య, పంచాయతీ రాజ్ ఎస్ ఈ మధుసూదన్, పాసు సంవర్ధక శాఖ అధికారి రవి కుమార్, విద్యుత్ శాఖ, భూగర్భ శాఖ అధికారి సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తోట్టంబేడు శాఖా గ్రంధాలయాన్ని సందర్శించిన ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు.








తొట్టంబేడు శాఖా గ్రంథాలయము లోని రికార్డులను హాజరు రిజిస్టర్ లను తనిఖీ చేసి రీడర్స్ తో ప్రత్యేకంగా సమావేశమై వారితో ముచ్చటించి గ్రంథాలయంలో వసతులు ఎలా ఉన్నాయో పత్రికలు అందుబాటులో ఉన్నాయా ఎగ్జామ్స్ కి సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయా అనే విషయాలను వారి ద్వారా తెలుసుకోవడం స్థానిక గ్రంథాలయ అధికారి ద్వారా ప్రస్తుతం గ్రంథాలయంలో ఉన్న పుస్తకాల విషయాలు కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కి సంబంధించిన పుస్తకాలు వివరాలను అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా గ్రంథాలయాలను అభివృద్ధి చేయాలని లక్ష్యముతో ఉన్నారు కాబట్టి గ్రంథాలయాలని రీడర్స్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ అయ్యే విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరుతున్నామన్నారు విద్యార్థి దశ నుంచే గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు అదేవిధంగా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు .నాయకత్వంలో విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ .సారధ్యంలో ప్రస్తుతం ఉన్న ఆధునిక యుగంలో గ్రంథాలయాల్లో కూడా డిజిటల్ లైబ్రరీలుగా మార్చే ఆలోచన ప్రభుత్వం దృష్టిలో ఉందన్నారు అదేవిధంగా అక్కడ ఉన్న పాత గ్రంథాలయ భవనాన్ని పరిశీలించి అతి త్వరలో నూతనంగా నిర్మితమవుతున్న గ్రంథాలయ భవనము అందుబాటులోకి వస్తుందని అన్నారు. అనంతరం పక్కనే నిర్మాణంలో ఉన్న గ్రంథాలయ భవనాన్ని చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి పరిశీలించి స్థానిక గ్రంథాలయ అధికారికి భవనానికి సంబంధించి చేయాల్సిన పనుల గురించి పలు సూచనలు చేశారు భవన నిర్మాణం కొరకు అదనంగా మూడు లక్షల రూపాయలు నిధులను ప్రస్తుత బడ్జెట్లో పెట్టి అనుమతులు కూడా మంజూరు చేసాం భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారుల ద్వారా కాంట్రాక్టర్ ని ఆదేశించారు అతి త్వరలో భవనాన్ని పూర్తిచేసి మంత్రినారా లోకేష్ . స్థానిక శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి . ల ద్వారా ప్రారంభోత్సవం చేయించి అతి త్వరలో పాఠకులకు కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కు ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తామని చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి . తెలిపారు వారి వెంట గ్రంథాలయ అధికారి ఎ.హరిక్రిష్ణ పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీఓ ఏఓ ప్రసాద్

ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం



వరదయ్యపాలెం మండలంలో ప్రత్యేక అధికారిగా ఎంపీడీఓ ఏఓ ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు,స్థానిక నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సంప్రదాయ పద్ధతిలో సత్కరించారు. కొత్త బాధ్యతలను స్వీకరించిన ఆయనకు అభినందనలు వెల్లువెత్తాయి. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఎంపీడీఓ ఏఓ ప్రసాద్ చిలమత్తూరు పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల పురోగతిని సమీక్షించి, నాణ్యత ప్రమాణాలను పాటించాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన పేర్కొన్నారు.ఇంతకుముందు ఇంచార్జి ఎంపీడీఓగా పనిచేసిన అనుభవం ఆయనకు ఉండటం వల్ల, ప్రస్తుత బాధ్యతల్లో మరింత సమర్థవంతంగా వ్యవహరిస్తారని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించే దిశగా ఆయన పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ,అభివృద్ధి పనులను వేగవంతం చేయడమే తన లక్ష్యమని ఎంపీడీఓ ఏఓ ప్రసాద్ తెలిపారు. మండలంలో సమగ్ర అభివృద్ధి సాధనకు అందరి సహకారం అవసరమని ఆయన కోరారు.

# ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే బొజ్జల

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.






ఈరోజు స్థానిక పిఆర్ గెస్ట్ హౌస్ నందు నియోజకవర్గ ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన ప్రజలు తమ సమస్యలను విన్నవించుకోగా, వాటన్నింటినీ ఓపికగా విని, సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ పరిష్కారం దిశగా ఆదేశాలు జారీ చేశాను. ముఖ్యంగా పెన్షన్లు, రేషన్ కార్డులు, సాగునీటి సమస్యలు మరియు ఇతర వ్యక్తిగత సమస్యలపై వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. ప్రజలకు ఏ కష్టం వచ్చినా, ఏ సమస్య ఉన్నా నేరుగా నన్ను కలిసి చెప్పుకోవచ్చని, మీ సమస్యల పరిష్కారానికి మీ ఎమ్మెల్యేగా నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇస్తున్నాను. మన ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం, మీ సంక్షేమమే మా లక్ష్యం.

# న్యాయవాది పూజారి ఎల్లయ్యను హత్య చేసిన దుండగులను శిక్షించాలి

### సత్యవేడు న్యాయవాదుల బార్ అసోసియేషన్ సెక్రటరీ రాజ

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.



అన్నమయ్య జిల్లా కేవీ పల్లి మండలం వడ్డీపల్లి గ్రామానికి చెందిన అడ్వకేట్ పూజారి ఎల్లయ్యను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని తిరుపతి జిల్లా సత్యవేడు న్యాయవాదుల బార్ అసోసియేషన్ సెక్రటరీ రాజా కోరారు. న్యాయవాది ఎల్లయ్య ఇంటిపై దాడి చేసి హత్య చేసిన ఘటనను నిరసిస్తూ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మహేష్ ఆధ్వర్యంలోబుధవారం విధులను బహిష్కరించి కోర్టు వెలుపల బార్ అసోసియేషన్ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా న్యాయవాది రాజా మాట్లాడుతూ న్యాయవాదులపై దాడులు పెరుగుపోతుండడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు. రాను రాను న్యాయవాదులకు రక్షణ కరువయ్యే పరిస్థితి వచ్చింది అన్నారు.అందువల్ల న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముందు ముందు న్యాయవాద వృత్తిలోకి భవిష్యత్తు తరాలు రావాలంటే రక్షణ పరంగా చట్టం అవసరం అన్నారు. న్యాయవాది పూజారి ఎల్లయ్యను హత్య చేసిన దుండగులను గుర్తించి తగిన శిక్ష పడేలా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.హత్యకు గురైన అన్యాయవాది ఎల్లయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇందులో బార్ అసోసియేషన్ సభ్యులు కుబేరన్ వెంకటేశ్వర్లు,లోకేష్, మునిశేఖర్, శివానందం, బాలకృష్ణారెడ్డి, వెంకటేష్, శ్రావణ్, విగ్నేష్, దినకరన్, కిషోర్, అజిత్, అమోస్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.



ఏర్పేడు మండలం చిందేపల్లి గ్రామంలో మంగళవారం నాడు ప్రమాదవశాత్తు ఆరేళ్ళ పాప నీటి కుంటలో పడిపోయి చనిపోయిన సంఘటన పట్ల ప్రగతి సంస్థ డైరెక్టర్ కె. వి. రమణ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి సానుభూతి తెలియజేయజేసి తన వంతుగా ఆర్థిక సహాయం అందజేశారు. విషయం తెలుసుకున్న ఏర్పేడు మండల తెలుగు దేశం పార్టీ ఇంచార్జీ నాగరాజునాయుడు బాధిత కుటుంబానికి తనవంతు ఆర్థిక సహాయాన్ని ప్రగతి సంస్థ ద్వారా అందజేశారు. ఈ సంధర్భంగా ప్రగతి సంస్థ ఏర్పేడు మండల కో ఆర్డినేటర్ శిరీష మాట్లాడుతూ ఈ విషాద సమయంలో బాధిత కుటుంబానికి అందరూ అండగా నిలబడాలని, తమకు తోచిన సహాయాన్ని అందించాలని దాతలను కోరారు.

# మండలంలో అవసరమైన చోట చలివేంద్రాలు ఏర్పాటు చేయండి

### సులూరుపేట డివిజనల్ అభివృద్ధి అధికారి జాల్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.




వేసవి తీవ్రత పెరుగుతున్న దృశ్య మండలంలో అవసరమైనచోట చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని తిరుపతి జిల్లా సూళ్లూరుపేట డివిజనల్ అభివృద్ధి అధికారి జాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పలు అంశాలపై పరిపాలన అధికారి త్రివిక్రమరావుతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈసారి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందువల్ల దీనిపై ఆయా పంచాయతీలలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ముఖ్యంగా ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలు ఉదయం పనులకు వెళ్లి 10:30 గంటలకు ఇండ్లకు చేరుకోవాలన్నారు.ఈ మేరకు ఉపాధి అధికారులు పర్యవేక్షించాలన్నారు. జలధార పథకంలో నీటిని సంరక్షించడానికి ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికను ప్రకటించిందన్నారు.ఇందులో బాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లాలో జనాధార పథకాన్ని ప్రారంభించినట్టు ఆయన చెప్పారు.అయితే ఈ పథకం లక్ష్యాన్ని చేరుకోవడానికి ఇరిగేషన్ అధికారులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. జూన్లో తొలకరి ప్రారంభం అవుతుంది కాబట్టి అన్ని శాఖల అధికారులు ప్లాంటేషన్పై కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తారన్నారు.దీనిపై టార్గెట్ కూడా తప్పనిసరిగా ఉంటుందని వివరించారు. తద్వారా 50 శాతం రాష్ట్రాన్ని గ్రీన్ కవరేజ్ కిందకు తేవాలనేదే ప్రభుత్వం ఉద్దేశం అన్నారు.మండలంలో ఎక్కడ కూడా తాగునీటి కొరత లేకుండా ఆయా పంచాయతీ సెక్రెటరీ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మండలంలో ప్రస్తుతం ఆర్డబ్ల్యూఎస్ పరిధిలో 172 బోర్లు ఉండగా ఇందులో మరమ్మతుకు గురైన 20 బోర్ బావులను బాగు చేయించడానికి చర్యలు తీసుకుంటామన్నారు.డిప్యుటేషన్పై ఇతర ప్రాంతాల్లో పనిచేస్తున్న పంచాయతీ సెక్రెటరీ వెనక్కి పిలిపించడానికి తగు చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# సి కె పల్లి పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గా ఎంఈఓ బాధ్యతలు

### సత్కరించిన కూటమి నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం



రామచంద్రపురం మండలం సికె పల్లి పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గా మండల విద్యాశాఖ అధికారి మార్కొండ నాయుడు ను ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ నియమించారు. ఏప్రిల్ రెండవ తేదీతో సర్పంచులు పదవీకాలం ముగియడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లను నియమించారు. బుధవారం స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎంఈఓ మార్కొండ నాయుడిని, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కూటమి నాయకులు సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, వేసవికాలం ప్రారంభం అవడంతో ముఖ్యంగా పంచాయతీ గ్రామాలలో త్రాగునీటిపై ప్రత్యేక దృష్టి సారించి నీటి సమస్య లేకుండా చేస్తానన్నారు. పంచాయతీలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పవన్, పంచాయతీ సెక్రటరీ శిరీష, కూటమి నాయకులు బి. కోటేశ్వర్ రెడ్డి,బి. రామకృష్ణారెడ్డి, ఎస్ ప్రభాకర్, కుప్పారెడ్డి, బాబయ్య, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

# జర్నలిస్టుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తాం

## జర్నలిస్టుల హక్కులను సాధించుకుందాం - మీడియా కమిషన్ కోసం పోరాడుదాం .ఆంజనేయులు




ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.
రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం స్పందించి వెంటనే హెల్త్ కార్డులు, ఇల్లు లేని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, ఇవే కాకుండా చాలీచాలని వేతనంతో సమాజం కోసం శ్రమించే జర్నలిస్టులకు అన్ని ప్రయోజనాలు కలుగజేసే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు అన్నారు. బుధవారం తిరుపతి నగర పరిధిలోని చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయం వేదికగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ తిరుపతి జిల్లా మొదటి కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంజనేయులు జర్నలిస్టుల సంక్షేమానికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండల కేంద్రాలలో ఫెడరేషన్ నాయకత్వాన్ని బలపరుస్తూ జర్నలిస్టులకు ముఖ్యంగా అవసరమైన ప్రతి అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, అలానే ఈ హెల్త్ కార్డుకు మంజూరు చేసే నిధులు కూడా ప్రభుత్వం 20 లక్షలకు పెంచాలని ఇదివరకే విజ్ఞప్తి చేశామన్నారు. ముఖ్యంగా జర్నలిస్టులకు మీడియా కమిషన్ ఏర్పాటుతోనే పూర్తి హక్కుల లబ్ధి, రక్షణ ఉంటుందని ఆంజనేయులు స్పష్టం చేశారు. జర్నలిస్టుల ప్రయోజనాలే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ పనిచేస్తుందని స్పష్టం చేశారు. నూతనంగా ఎన్నికైన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ తిరుపతి జిల్లా కమిటీకి ఎన్నికల అధికారిగా వ్యవహరించిన ఆదిమూలం శేఖర్ నుండి జిల్లా నూతన కమిటీ నాయకత్వం నియామకపు పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి. చెంగల్రాయులు(గాంధీ), వలిగలం గోపి,ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్టింగ్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కె.మునిరాజా, సీనియర్ జర్నలిస్టులు ఆలూరు గిరిధర్, మోహన్ రావు,పానేటి చెంగల్రాయులు, ప్రసాద్ రెడ్డి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గ ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా ఎస్.జయచంద్ర, జయప్రసాద్, కోశాధికారి బీమయ్యలను ఎన్నికయ్యారు.

**నూతన కమిటీ ఎన్నిక....:** ఏపీ బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన తిరుపతి జిల్లా అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దాచేపల్లి కిరణ్, కార్యదర్శిగా ఎస్.అశోక్ రాజు, కోశాధికారిగా రమణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కన్వీనర్ కొట్టే మునిరాజా వారికి శుభాకాంక్షలు తెలిపారు. పెద్ద సంఖ్యలో జిల్లా నలుమూలల నుండి ఫెడరేషన్ సభ్యులు హాజరయ్యారు.

# మిషన్ శక్తి డ మిషన్ వాత్సల్య పథకాల అమలుపై జిల్లా స్థాయి శిశు సంక్షేమ -రక్షణ కమిటీ సమావేశం

## మహిళలు, బాలల భద్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత -- సమన్వయంతో ముందుకు సాగుదాం

## మహిళలు, బాలల భద్రత --సమాజ అభివృద్ధికి పునాది : జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్




ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.
మహిళలు, బాలల సంక్షేమం, రక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ అమలు చేస్తున్న మిషన్ శక్తి మరియు మిషన్ వాత్సల్య పథకాల పురోగతిని సమీక్షించేందుకు జిల్లా స్థాయి శిశు సంక్షేమ మరియు రక్షణ కమిటీ సమావేశం నిర్వహించి సంబంధిత శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు మరియు బాలల భద్రత, సంక్షేమం సమాజ అభివృద్ధికి మూలస్థంభమని పేర్కొన్నారు. మహిళల సాధికారత, ఆర్థిక స్వావలంబన, భద్రత కోసం మిషన్ శక్తి ద్వారా చేపట్టిన చర్యలు గ్రామ స్థాయి వరకు ఫలితాలు ఇవ్వాలని, అదే విధంగా మిషన్ వాత్సల్య ద్వారా ప్రతి బాలుడికి రక్షణ, సంరక్షణ, విద్య, ఆరోగ్యం వంటి మౌలిక హక్కులు అందేలా సమగ్ర చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో మహిళలు, బాలలపై జరిగే అన్యాయాలను అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా బాల్య వివాహాలు, బాల కార్మికత్వం, పిల్లలపై హింస, నిర్లక్ష్యం వంటి సమస్యలను పూర్తిగా నిర్మూలించే దిశగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సంఘటనను గంభీరంగా పరిగణించి తక్షణ స్పందన ఇవ్వాలని స్పష్టం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలు, బాలల గృహాలు, ఆశ్రయ గృహాలు, ఫోస్టర్ కేర్ కేంద్రాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అక్కడి పిల్లలకు నాణ్యమైన ఆహారం, ఆరోగ్య సేవలు, విద్య, మానసిక మద్దతు అందుతున్నాయో లేదో నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. బాలల సంక్షేమ సంస్థల్లో ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. మహిళల భద్రత కోసం ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ సేవలు, శక్తి టీమ్స్, మహిళా పోలీస్ సహాయ కేంద్రాలు, కౌన్సెలింగ్ సేవలపై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. బాధితులకు తక్షణ సహాయం అందేలా స్పందన వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, స్కూల్స్, కాలేజీలు, గ్రామ సచివాలయాల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మహిళలు, బాలల హక్కులపై ప్రజల్లో చైతన్యం పెంచాలని తెలిపారు. బాలల ట్రాకింగ్, డ్రాప్‌అవుట్ నివారణ, బాలల విద్యలో కొనసాగింపు వంటి అంశాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లల పునరావాసం, కౌన్సెలింగ్, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి, వారికి భవిష్యత్‌లో స్థిరమైన జీవనోపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి కేసును సున్నితంగా, బాధ్యతగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని, పునరావాసంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. శాఖల మధ్య సమన్వయం, సమయపాలన, బాధ్యతాయుతంగా ఈ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ పి.డి. వసంతాబాయి, డీఎస్పీ శ్రీలత, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి బాలకృష్ణ నాయక్, సీపీఓ రాజశేఖర్, సెట్విన్ అధికారి యశ్వంత్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి రాజా సోము, సమగ్ర శిక్షా అభియాన్ అధికారి గౌరీశంకర్, క్రీడాశాఖ అధికారి శశిధర్, కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ చిన్న లాలప్ప, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి లోకనాథం, ఐటీడీఏ పి.ఓ శ్రీనివాస్, శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వెంకటగిరి పట్టణంలో ఘనంగా 'పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన' పథకం ప్రారంభం-పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

ప్రజా భూమి ప్రతినిధి వెంకటగిరి.
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల అభ్యున్నతి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయని వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ .స్పష్టం చేశారు. బుధవారం వెంకటగిరి పట్టణము, 3వ వార్డు, బొప్పపురం ఎస్సీ కాలనీ నందు ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల ఇళ్లపై 2కే డబ్ల్యూ సోలార్ రూఫ్ టాప్ యూనిట్లను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. మొత్తం రూ. 92.28 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ సోలార్ ప్యానెల్స్ శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ .మాట్లాడుతూ గతేడాది వరకు





కేవలం 50 లేదా 100 యూనిట్లుగా ఉన్న ఉచిత విద్యుత్‌ను, ఈ రోజు కూటమి ప్రభుత్వం పేదల కష్టాలను గుర్తించి 200 నుంచి 300 యూనిట్ల వరకు ఉచితంగా అందిస్తోందన్నారు. పవర్ లూమ్స్ (మగ్గాలు) కార్మికులకు సైతం 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను ప్రభుత్వం అందిస్తోందని గుర్తుచేశారు. ఈ సోలార్ యూనిట్ల ద్వారా భవిష్యత్తులో విద్యుత్ బిల్లుల భారం పూర్తిగా తప్పుతుందని ఆయన భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వం అమరావతి రాజధానిని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి సర్వనాశనం చేసిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు దూరదృష్టితో మరో 20 ఏళ్ల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అమరావతిని అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నారని, ప్రధాని నరేంద్ర మోదీ మద్దతుతో రాజధాని పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వ పాపాలను, అప్పులను ప్రక్షాళన చేసి, రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పట్టాలెక్కిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఈ ఈ, ఏ ఎం సి ఛైర్మన్, మాజీ ఏ ఎం సి ఛైర్మన్, పట్టణ అధ్యక్షులు, రాష్ట్ర చేనేత డైరెక్టర్, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్, క్లస్టర్ ఇంచార్జీ, యూనిట్ ఇంచార్జీలు, పట్టణ కమిటీ నాయకులు, జనసేన పట్టణ అధ్యక్షులు, 3వ మాజీ కౌన్సిలర్, వార్డ్ ఇంచార్జీ, 3వ వార్డు నాయకులు, మహిళా నాయకులు, స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, విద్యుత్ శాఖ అధికారులు, లబ్ధిదారులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# తమిళనాడు ఎన్నికల్లో ఐ ఎన్ డి ఐ ఏ కూటమి దే విజయం

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.
పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి .ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు . ఆధ్వర్యంలో తమిళనాడు రాష్ట్రం, తిరువల్లూర్ జిల్లా, పొన్నేరి నియోజకవర్గము నందు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొరై చంద్రశేఖర్ గెలుపు కొరకు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు.డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ తమిళనాడు నందు జరుగుతున్నటువంటి సార్వత్రిక ఎన్నికలలో ఐ ఎన్ డి ఐ ఏ కూటమి దే విజయమని ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నారని రాబోవు రోజుల్లో తమిళనాడులో, అదేవిధంగా భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ విజయం తధ్యమని తెలిపారు.శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ తమిళనాడు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలుపొందుతారని అదేవిధంగా భారత దేశంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని రాబోవు రోజులు కాంగ్రెస్ పార్టీవేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గండవరపు రమేష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మ దేవదానం, జిల్లా అధికార ప్రతినిధి పర్వతాల శ్రీను గౌడ్, ఓబిసి జిల్లా అధ్యక్షులు బాలరాజు, జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు ఎస్.కె .రాజిక్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, తడ మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.



# తిరుచానూరులో ప్రిన్స్ ఎంక్లేవ్ అపార్ట్‌మెంట్ ప్రారంభం - అభివృద్ధి దిశగా మరో అడుగు

ప్రజా భూమి ప్రతినిధి తిరుచానూరు.
తిరుచానూరు పంచాయతీ పరిధిలోని వివేకానంద నగర్‌లో నిర్మితమైన ప్రిన్స్ ఎంక్లేవ్ అపార్ట్‌మెంట్‌ను ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రారంభించారు. ఈ సందర్భంగా అపార్ట్‌మెంట్ యజమానులు, స్థానిక నాయకులు కలిసి ఘన స్వాగతం పలికారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించగా, వాటిలో ఎమ్మెల్యే





పాల్గొని అపార్ట్‌మెంట్ యజమానులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే, తిరుచానూరు ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఆధునిక వసతులతో కూడిన నివాస సముదాయాలు పెరుగుతున్నాయన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ప్రిన్స్ ఎంక్లేవ్ వంటి నాణ్యమైన నిర్మాణాలు పట్టణ అభివృద్ధికి దోహదపడతాయని, నివాసితులకు సౌకర్యవంతమైన జీవన వాతావరణం అందిస్తాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రాంత అభివృద్ధికి అవసరమైన చర్యలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అపార్ట్‌మెంట్ యజమానులు, నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ముని లక్ష్మమ్మకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నివాళులు



ప్రజా భూమి ప్రతినిధి,
తిరుపతి రూరల్
తిరుపతి రూరల్ మండలం తుమ్మల గుంట పంచాయతీ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు యాదవ్ గారి తల్లి ముని లక్ష్మమ్మ ఆకస్మికంగా మృతి చెందారు. ఆ విషయం తెలుసు కున్న చంద్రగిరి నియోజక వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆమె పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారి రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి కూడా వున్నారు.

# చంద్రగిరి పోలీసు స్టేషన్ పరిధిలో ఇటీవల కాలం లో వరుస విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు చోరీలు.



ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి.
విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లు చోరీలకు గురవడంతో పంటపొలాలు నీళ్లు లేక ఎండిపోతు రైతుకు తీవ్ర నష్టం, కన్నీళ్లే మిగులుతుంది. ఒక ట్రాన్స్ఫార్మర్ దొంగతనానికి గురైతే అదే స్థానంలో ఇంకో ట్రాన్స్ఫార్మర్లు విద్యుత్ అధికారులు అమర్చడానికి పట్టే సమయానికి పంట ఎండిపోతున్న పరిస్థితి. వరుస ట్రాన్స్ఫార్మర్ల దొంగతనానికి పాల్పడుతున్న వారిపై చర్యలు చేపట్టిన పోలీస్ యంత్రాంగం. గత నెల రోజులుగా ప్రత్యేక టీం లు ఏర్పాటు చేసి రాత్రి పగలు తేడా లేకుండా దొంగతనాలకు పాల్పడుతున్న వారికోసం గాలింపు చర్యలు చేపట్టారు. చంద్రగిరి, రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని సుమారు 60 పైగా ట్రాన్స్ఫార్మర్లు చోరీకి గురయ్యాయని అంచనా. వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వారి ఆచూకీ తెలియడంతో ఎంతో శ్రమించి పట్టుకున్న పోలీసులు. దొంగల ముఠా పట్టుకుని ప్రధాన సూత్రధారులు ఎవరు అనే కోణం లో విచారిస్తున్న పోలీసులు. ట్రాన్స్ఫార్మర్ల దొంగలను పట్టుకోవడంతో ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు. కొంతమంది కులాలను అడ్డం పెట్టుకొని ట్రాన్స్ఫార్మర్ల దొంగలను తప్పించే ప్రయత్నం చేస్తున్నారు.

# జ్యోతి నగర్‌లో నూతన బోరు ఏర్పాటు -- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆదేశాలతో త్రాగునీటి సమస్యకు ఉపశమనం...



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.
రేణిగుంట మండలంలోని జ్యోతి నగర్, రమణ విలాస్ సర్కిల్ వద్ద త్రాగునీటి సమస్య పరిష్కారానికి కీలక చర్యగా నూతన బోరు ఏర్పాటు చేపట్టారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు,రేణిగుంట తెలుగు దేశం పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా ఆధ్వర్యంలో బోరు త్రవ్వక పనులు ప్రారంభించి, పూజలు నిర్వహించిన అనంతరం బోరు ఏర్పాటు చేశారు.ఈ బోరు ఏర్పాటు ద్వారా గ్రామంలో త్రాగునీరు, సాగునీటి సమస్యలు కొంతవరకు తగ్గుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తీసుకున్న చర్యకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ బోరు ఏర్పాటు చేసినట్లు నాయకులు తెలిపారు. జ్యోతి నగర్ ప్రజలు ఇబ్బందులు పడకుండా అవసరమైన సదుపాయాలు కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవి చంద్ర, ఆర్డబ్ల్యుసి సిద్ధారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ పుష్ప నాదం, యూనిట్ ఇంచార్జి బాబు, మేరీ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# నా ఇంటి నాకు ఇప్పించి న్యాయం చేయండి



ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట:
జన్మనిచ్చిన కన్న తల్లి కూతురుతో కలిసి తనను ఇంటి లోకి రానివ్వకుండా ఇంటితో నీకు ఎటువంటి సంబంధం లేదు అని అంటున్నారని కరకంబాడి పంచాయతీ బీసీ కాలనీకి చెందిన సిద్ధార్థ అనే వ్యక్తి ఆవేదన వ్యక్తం చేశాడు. బుధవారం కరకంబాడి బీసీ కాలనీలోని తమ ఇంటి ముందు నిలబడి మీడియాకి తన గోడును తెలిపాడు. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ 2016 నుంచి కష్టపడి ఒక ఇంటిని నిర్మించుకోవడం ప్రారంభించామని అయితే 2021లో ఇంటికి సంబంధించిన మెటీరియల్ తీసుకొని రావడానికి వెళ్తుండగా తిరుపతి లోని రమీ గెస్ట్ లైన్ సమీపంలో నాకు రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో నేను ఒక కన్ను కోల్పోవడమే కాకుండా, 21 రోజుల పాటు కోమాలోకి వెళ్లాను. కోమా నుంచి బయటకు వచ్చినా సుమారు ఆరు నెలల పాటు స్పృహ సరిగ్గా లేక ఎక్కడ ఉన్నానో కూడా తెలియని స్థితిలో గడిపాను. ఆరోగ్యం బాగైన తర్వాత ఇంటికి వచ్చేసరికి తాను నిర్మించుకున్న ఇంట్లోనే తనకు చోటు లేకుండా పోయిందని ఆవేదన చెందాడు. మా అమ్మ, అక్క కలిసి ఇంటితో నీకు ఎటువంటి సంబంధం లేదని నువ్వు ఇంట్లోకి రావడానికి వీల్లేదని అంటున్నారని తెలిపారు. ఈ ఇల్లు నువ్వు కట్టింది కాదని, అసలు ఈ ఇంటికి నీకు సంబంధమే లేదంటూ బయటకు గెంటివేస్తున్నారు. అంతేకాకుండా ఇంటికి వస్తే చంపేస్తామని బెదిరిస్తున్నారని అన్నారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడి వస్తే ఇప్పుడు నన్ను నా సొంత ఇంటికే రాకుండా చేస్తున్నారని తెలిపారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఎవరు స్పందించలేదని, సంబంధిత ఉన్నతాధికారులు తనకు న్యాయం చేయాలని కోరారు.

# తిరుచానూరు పంచాయతీ పరిధిలోని జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పులివర్తి నాని



ప్రజా భూమి ప్రతినిధి, తిరుచానూరు
తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు పంచాయతీలో సుమారు 20 సంవత్సరాలుగా ... దీర్ఘకాలికంగా ఉన్న రోడ్డు సమస్యను తీర్చిన ఎమ్మెల్యే పులివర్తి నాని.లక్ష్మీ నగర్ అభివృద్ధిలో భాగంగా పూర్తయిన , జరుగుతున్న సిసి రోడ్లు పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతతో కూడిన పనులు చేయాలని అధికారులను గుత్తేదారును ఆదేశించారు. పంచాయతీలో అక్కడక్కడ చెత్త పేరుకుపోయి ఉండడంతో అధికారులను హెచ్చరించారు. లక్ష్మీ నగర్ లో ఆకస్మిక తనిఖీ చేసి... రిజిస్టర్లను పరిశీలించారు. సమస్యలతో వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రతి ఒక్క అధికారి అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

తిరుపతి, చిత్తూరు 10

గురువారం 09 ఏప్రిల్ 2026


# యువత డ్రగ్స్ కు బానిస కాకుండా విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించిన చిత్తూరు ఎస్పీ

ప్రజా భూమి ప్రతినిధి పూతలపట్టు.



దేశానికి రేపటి పౌరులైన నేటి విద్యార్థులను మత్తు పదార్థాల బారిన పడకుండా, ఆరోగ్యకరమైన మరియు బాధ్యతాయుతమైన జీవితాన్ని గడపేలా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో చిత్తూరు జిల్లా పోలీసులు ప్రత్యేకంగా "డ్రగ్స్ అవగాహన కార్యక్రమాలు" నిర్వహిస్తున్నారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ఎస్.ఆర్. రాజశేఖర్ రాజు . పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల్లో మత్తు పదార్థాల నివారణపై విస్తృత ప్రచారం కొనసాగుతోంది. ఈ క్రమంలో ఈరోజు పూతలపట్టు మండలంలోని వేము ఇంజనీరింగ్ కాలేజీలో డ్రగ్స్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.



ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది విద్యార్థులు మరియు కాలేజీ యాజమాన్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూతలపట్టు ఇన్స్పెక్టర్ డి.గోపి .మాట్లాడుతూ, నేటి యువతలో గాంజా, ఇతర మత్తు పదార్థాల వినియోగం పెరుగుతున్నది ఆందోళనకర విషయమని పేర్కొన్నారు. మత్తు పదార్థాలు ఆరోగ్యాన్ని మాత్రమే కాదు, వ్యక్తి భవిష్యత్తును, కుటుంబాన్ని, సమాజాన్ని కూడా దెబ్బతీస్తాయని వివరించారు. ముఖ్యంగా విద్యార్థులు సరదా కోసం లేదా ఒత్తిడి కారణంగా మత్తు పదార్థాలకు అలవాటు పడటం భవిష్యత్తులో తీవ్రమైన సమస్యలకు దారి తీస్తుందని హెచ్చరించారు. ఒకసారి అలవాటు పడితే బయటపడటం చాలా కష్టం అవుతుందని, అది చదువు, కెరీర్, వ్యక్తిగత జీవితం అన్నింటిపై ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు. ఎన్ డి పి ఎస్ .చట్టం ప్రకారం మత్తు పదార్థాలను కలిగి ఉండటం, వినియోగించడం, సరఫరా చేయడం, విక్రయించడం అన్నీ చట్టవిరుద్ధమని, అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన శిక్షలు విధించబడతాయని స్పష్టం చేశారు. చిన్న తప్పిదం చేసినా భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని విద్యార్థులకు తెలియజేశారు. ఈగల్ టీం అధికారులు మాట్లాడుతూ విద్యార్థులు ఎవరైనా మత్తు పదార్థాల వినియోగం లేదా సరఫరా జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని భరోసా ఇచ్చారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండండి -- మీ భవిష్యత్తును కాపాడుకోండి" అనే నినాదాన్ని ప్రతి విద్యార్థి ఆచరణలో పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఈగల్ స్క్వాడ్ ఇన్‌చార్జ్ అధికారి జి. ప్రసాద్ , చిత్తూరు టౌన్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కీర్తన . ఈగల్ టీమ్ హెడ్ కానిస్టేబుల్ గిరి . పాల్గొని విద్యార్థులకు మత్తు పదార్థాల ప్రమాదాలు మరియు ఎన్ డి పి ఎస్ .చట్టంపై అవగాహన కల్పించారు.

# శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంకు రూ.10 లక్షలు విరాళం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



తిరుపతికి చెందిన కె.అనంతమ్మ పుట్టినరోజు సందర్భంగా, వారి కుమార్తె శారద .తన కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంకు రూ.10 లక్షలు విరాళం అందించారు.ఈ మేరకు విరాళం డిడిని తిరుపతిలోని శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం ఆసుపత్రిలో డైరెక్టర్ డా.శ్రీనాథ్ రెడ్డికి దాత అందజేశారు. ఈ కార్యక్రమంలో డా.భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీడబ్ల్యూజేఎఫ్‌లో కీలక నియామకాలు -- తిరుపతి ఈసీ మెంబర్లుగా ముగ్గురు జర్నలిస్టుల ఎంపిక

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాడు కండ్రిగ



ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో తిరుపతి జిల్లాకు సంబంధించిన ఈసీ మెంబర్ల ఎంపిక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, సత్యవేడు నియోజకవర్గ అధ్యక్షుడు బోర్ర వేణు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎస్సార్ 7 టీవీ బుచ్చినాయుడు కండ్రిగ రిపోర్టర్ బెల్లంకొండ రామచంద్రయ్యను తిరుపతి జిల్లా ఈసీ మెంబర్‌గా ఎంపిక చేసి డిక్లరేషన్ ఫారం అందజేశారు. అలాగే ప్రజాభూమి ప్రతినిధి బి.ఎన్. కండ్రిగ రిపోర్టర్ ఈ. చంద్రబాబు వరదయ్యపాలెం స్టార్ నైన్ రిపోర్టర్ యువరాజును కూడా తిరుపతి జిల్లా ఈసీ మెంబర్లుగా నియమిస్తూ డిక్లరేషన్ ఫారాలను అందించారు. ఈ సందర్భంగా ఎంపికైన వారు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచిన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తామని, సమస్యలు ఎదురైనపుడు అందరం ఐక్యంగా ముందుండి పరిష్కారం కోసం పనిచేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా సత్యవేడు నియోజకవర్గంలో త్వరలో జరగబోయే నియోజకవర్గ కమిటీ సమావేశానికి ఏడు మండలాల జర్నలిస్టులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ దొంగతనాల ముఠాను అరెస్ట్ చేసిన నాయుడుపేట పోలీసులు

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట.



తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్., ఆదేశాల మేరకు, జిల్లాలో జరుగుతున్న వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ దొంగతనాలపై ప్రత్యేక దృష్టి సారించి నాయుడుపేట పరిధిలో ముఠాను అరెస్టు చేశారు. అడిషనల్ ఎస్పీ (క్రైమ్స్) ఎ. శ్రీనివాసులు .ఆధ్వర్యంలో, డిఎస్పీ జి. చెంచు



బాబు .పర్యవేక్షణలో, సిఐ టి. వెంకటేశ్వర్లు నాయకత్వంలో ప్రత్యేక బృందం 08-04-2026 న మల్లాం జంక్షన్ వద్ద నిందితులను అదుపులోకి తీసుకున్నారు. మొత్తం 6 మంది నిందితులు మరియు ఇద్దరు బాలురను పట్టుకొని, వారి వద్ద నుండి సుమారు 350 కిలోల రాగి (రూ.4.20 లక్షలు), ఒక మోటార్ సైకిల్, 3 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. దొంగ సొత్తు కొనుగోలు చేసిన ఇద్దరిని కూడా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో, నిందితులు ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి రాగి వైర్లను దొంగిలిస్తూ, తిరుపతి జిల్లా వ్యాప్తంగా 8 కేసుల్లో 35 ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడైంది. ఈ చర్యల వల్ల రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలనుకూడా ఎదుర్కొంటున్నరు. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న పోలీసు బృందాన్ని జిల్లా ఎస్పీ అభినందిస్తూ, రైతుల ఆస్తులను లక్ష్యంగా చేసుకుని నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సచివాలయ సేవల్లో వేగం -పారదర్శకతకు ప్రాధాన్యం

## కోటకాడపల్లె సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

ప్రజా భూమి బ్యూరో మదనపల్లి

అన్నమయ్య జిల్లా పెద్దమండెం మండలం కోటకాడపల్లె గ్రామ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలో ఏయే శాఖల కార్యదర్శులు ఉన్నారు, సిబ్బంది హాజరు, ప్రజలకు అందుతున్న సేవలు, రికార్డుల నిర్వహణ, వినతులు--ఫిర్యాదుల పరిష్కార విధానాన్ని కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... సచివాలయ సిబ్బంది ప్రతిరోజూ సమయానికి విధులకు హాజరై ప్రభుత్వం అమలు చేస్తున్న ఫేషియల్ అటెండెన్స్ విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ఈ విధానం ఖచ్చితంగా అమలు చేస్తే సేవలలో పారదర్శకత, బాధ్యత మరింత పెరుగుతాయన్నారు. అలాగే ప్రజల నుంచి వచ్చిన వినతులు, ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా నిర్ణీత గడువులో పరిష్కరించి, సచివాలయ సేవలు సులభంగా, వేగంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామస్థుల సమస్యలపై ప్రతి సిబ్బంది బాధ్యతతో స్పందించాలని తెలిపారు. భూ రికార్డులు, ల్యాండ్ రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్, వాటిని సక్రమంగా నవీకరించాలని అధికారులకు సూచించారు. భూ వివరాలు స్పష్టంగా ఉంటే వివాదాలు తగ్గి ప్రజలకు సేవలు సులభంగా అందుతాయని పేర్కొన్నారు. సచివాలయంలోని అన్ని శాఖల వివరాలను డిజిటల్ విధానంలో నవీకరించడంతో పాటు పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించాలని చెప్పారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గ్రామ ప్రజలకు అవగాహన పెంచి అర్హులందరికీ లబ్ధి చేకూరేలా కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు, ఎంపీడీవో, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఏర్పేడు సర్పంచుల పదవీకాలం ముగింపు

## - ఘనంగా వీడ్కోలు పలికిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.





శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని ఏర్పేడు మండల సర్పంచుల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో,వారిని గౌరవిస్తూ మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో 'సర్పంచుల అభినందన సభ' ను పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పేడు మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన ఆముదురు వై సుబ్బమ్మ, అంజిమేడు టి మోహన్ రెడ్డి, బండారుపల్లి జీవిత, చెన్నంపల్లి లక్ష్మి, చిందేపల్లి పెంచలయ్య, చింతలపాలెం బాల ప్రసాద్ యాదవ్, గుడిమల్లం సుబ్రహ్మణ్యం, గుండ్ల కండ్రిగ జయముని, ఇసుక తాగేలీ గురవమ్మ, జంగాలపల్లి నారాయణ, కోబాక బుజ్జమ్మ, కొత్త వీరాపురం చంద్రకళ, కందాడు శ్రీదేవి, కుక్కలగుంట కృష్ణయ్య, మాధవ మాల బాలాక్షి బేగం, మడిబాక చంగల్ రాజు, మన్న సముద్రం వనజమ్మ, మర్రి మంద గ్లోరీ ఉష, ఎండి పుత్తూరు వెూహన్ ప్రియా, మీర్లపాక గంగాధర్, మోదుగులపాలెం జయరామయ్య, మునగల పాలెం మంజు, ముసిలిపాడు నిర్మల, నచ్చనేరి ముని రామయ్య,పాగాలి రాజేశ్వరి, పల్లం గోపాల్, వంగూరు లక్ష్మీప్రసన్న, పాపా నాయుడుపేట లలిత, పాతవిరాపురం మంజుల,పెనగడ్డం స్రవంతి, పెనుమల్లం రాజమ్మ, రాజుల పాలెం సుభాష్ చంద్రబోస్, రావిల్ల వారి కండ్రిగ రాధాకృష్ణయ్య, సరస్వతి కండ్రిగ స్వాతి, సీతారాంపేట నిర్మల,వికృతమాల రుక్మిణి, ఏర్పేడు శివయ్య సర్పంచులు అందరికీ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి .మాట్లాడుతూ, గత ఐదేళ్ల కాలంలో తనపై నమ్మకంతో ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో సర్పంచులు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. పార్టీలకు అతీతంగా, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల పంపిణీలో వారు చేసిన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. అంతకుముందు, తమపై పూర్తి విశ్వాసంతో తమకు సర్పంచ్ పదవులను కట్టబెట్టి, గ్రామాల అభివృద్ధికి దిశా నిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి .కి సర్పంచులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మధుసూదన్ రెడ్డి .ని గజమాలతో సత్కరించి, పుష్పాభిషేకం నిర్వహించి తమ ఆత్మీయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ తమకు సర్పంచులుగా పనిచేసే అవకాశం కల్పించి, నిరంతరం అండగా నిలిచిన మధుసూదన్ రెడ్డి .కి ఎప్పటికీ రుణపడి ఉంటామని సర్పంచులు ఉద్వేగంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల ఇంచార్జ్ గున్నేరీ కిషోర్ రెడ్డి, ఏర్పేడు మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్, శంకర్ రెడ్డి, గురునాథం ,శ్రీనివాసులు, ప్రభు, శ్రీనివాసులు యాదవ్, జనార్దన్ యాదవ్, రత్న యాదవ్, సుబ్రమణ్యం, రామ్మూర్తి, మునిరెడ్డి, పెరుమాళ్, చిన్న, భాస్కర్ రెడ్డి, మునిరత్నం, నాగార్జున రెడ్డి, బిల్లు బత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

## కూడళ్లలో అవసరమైన ప్రతి చోట లైటింగ్ ఏర్పాటు చేయాలి

## హైవే కనెక్టివిటీ రోడ్ల కిరువైపులా చెట్లపొదలు తొలగించాలి

## -జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

ప్రజాభూమి బ్యూరో అన్నమయ్య



చిన్నమండెం మండలంలో రోడ్డు భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం చిన్నమండెం మండలంలో రోడ్డు భద్రత అంశంపై అధికారులతో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి రోడ్డు భద్రత అంశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏఏ ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్లు ఉన్నాయి, లైటింగ్, సూచిక బోర్డులు, కూడలల్లో లైటింగ్ సౌకర్యం ఉందా లేదా, హైవేకు కనెక్టివిటీ రహదారిలలో మరియు మలుపులలో రోడ్డు కిరువైపులా చెట్ల పొదలు పెరిగిన అంశాలు తదితరాలను కలెక్టర్ విస్తృతంగా పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా దాదాపు 40 ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్లు ఉన్నాయని అధికారులు కలెక్టర్కు వివరించారు. ముఖ్యమైన కూడళ్లలో, మలుపుల వద్ద, స్పీడ్ బ్రేకర్లు ఉన్న ప్రాంతంలో సూచిక బోర్డులు, తప్పనిసరిగా లైటింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. హైవే కనెక్టివిటీ గ్రామీణ రోడ్ల కిరువైపులా చెట్లపొదలు తొలగించాలన్నారు. ఇందుకు సంబంధించి రవాణా, పంచాయతీ, విద్యుత్తు, పోలీసు, ఇతర సంబంధిత శాఖలన్నీ సమన్వయంగా రోడ్డు భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధి కోసం సుమారు 4000 చదరపు అడుగుల టైల్స్‌ను ఉచితంగా అందించేందుకు సోమానీ టైల్స్ కంపెనీతో ఎమ్మెల్యే సంప్రదించి ఏర్పాట్లు చేశారు

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి రూరల్..



శ్రీకాళహస్తి మండలంలోని అక్కుర్తి గ్రామం, జెడ్పీ హై స్కూల్ పాఠశాలను ఇటీవల స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న పెండింగ్ పనులను 90 రోజులలో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు మొదటి అడుగుగా, పాఠశాల అభివృద్ధి కోసం సుమారు 4000 చదరపు అడుగుల టైల్స్‌ను ఉచితంగా అందించేందుకు సోమానీ టైల్స్ కంపెనీతో ఎమ్మెల్యే సంప్రదించి ఏర్పాట్లు చేశారు. ఈ చర్య పాఠశాల అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుంది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు ఎమ్మెల్యే సేవా దృక్పథాన్ని అభినందిస్తూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పాఠశాల అభివృద్ధికి ఉచితంగా టైల్స్ అందించిన సోమానీ టైల్స్ కంపెనీకి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.



# మల్లయోధుడికి ఘన సత్కారం

## -గ్రేట్ గామా అవార్డు అందుకున్న పహిల్వాన్ రఫీక్ ఖురేషీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణానికి చెందిన ప్రతిభావంతుడైన మల్లయోధుడు పహిల్వాన్ రఫీక్ ఖురేషీకి-2026 సంవత్సరానికి గాను ప్ర తిష్టాత్మక మైన గ్రేట్ గామా (గులాం ముహమ్మద్ బక్ష్ భట్) పురస్కారం ప్రదానం చేశారు. అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ అధ్వర్యంలో బుధవారం పట్టణంలోని కేహెచ్ ప్యారేడైజ్ లో జామియా మసీదు ముతవల్లీ అస్లాం అధ్యక్షతన సంస్థ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్ ఖాన్, లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్ చేతుల మీదుగా రఫీక్ ఖ్ ఖురేషీకి అవార్డుతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉమర్ ఫారూఖ్ ఖాన్ మాట్లాడుతూ, రఫీక్ ఖురేషీ మల్లయుద్ధంలో అసాధారణ ప్రతిభ కనబరిచారని కొనియాడారు. హిందూపురంలో 13, ములబాగల్ 2, కోలార్ లో 2, పెనుకొండలో 4 కుస్తీలతో మొత్తం 21 పోటీల్లో విజేతగా నిలవడం గొప్ప సాధన అని ప్రశంసించారు. యువత ఆరోగ్యవంతంగా ఉండేందుకు కరాటే, రెజ్లింగ్, కుస్తీలు వంటి దేశీయ క్రీడల ను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. శారీరక దృఢత్వం దేశానికి బలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, దళిత నాయకుడు శ్రీరాములు, బహుజన నాయకుడు హరి, కరాటే మాస్టర్ ఫైరోజ్, రెజ్లింగ్ కోచ్ ఉసామా ఖాన్, జిమ్ ట్రైనర్ ఇమ్రాన్, పహిల్వాన్ సాదిక్, హనీఫ్, ఫయాజ్, సైఫుల్లా తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మండలం తుమకుంటలోని ఎన్టీఆర్ పారిశ్రామిక వాడ పరిధిలో ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని చెత్త దిబ్బల తొలగింపు కార్యక్రమాన్ని డిప్యూటి ఎంపిడిఓ శివకుమార్ అద్వర్యంలో బుధవారం నిర్వహించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యగా ఏపీఐఐసీ రహదారి పక్కన పేరుకుపోయిన చెత్తను ప్రత్యేకంగా శుభ్రం చేయించినట్లు శివకుమార్ వివరించారు. గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను మెరుగుపరచడం ద్వారా ప్రజలకు ఆరోగ్యకర వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. దీంతో పాటు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కెంచరాయప్ప, సచివాలయ కార్యదర్శులు, కార్మికులు పాల్గొన్నారు.

# జిల్లాలో మాతృ మరణాలను నివారించేందుకు వైద్యాధికారులు తగిన చర్యలు తీసుకోవాలి

## -:జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.



జిల్లాలో మాతృ మరణాలను నివారించేందుకు వైద్యాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ నియ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు, క్రిమినల్ కేసులు ఉంటాయని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టరేట్ లో ని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారితో కలిసి జిల్లా స్థాయి మాతృ మరణాల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బంగారుపేట మరియు నారాయణ వనం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో జరిగిన మాతృ మరణములపై చోటుచేసుకున్న మాతృ మరణంపై స్పందిస్తూ, 50 పడకల ఆసుపత్రులు అన్నింటిలో జనరల్ మెడిసిన్ విభాగంలో అనుభవగ్నులైన వైద్య నిపుణులను, గైనకాలజిస్ట్ లను, అనస్తీసియా, ఆసుపత్రికి తగినంత వైద్య సిబ్బందిని ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా నియమించుకోవాలని ఆదేశించారు.

ప్రజాభూమి
జనరల్ 11
గురువారం 09 ఏప్రిల్ 2026

# నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులకు తీరని అన్యాయం

ప్రజాభూమి, పులివెందుల



2025 డిఎస్సి పోస్టులు భర్తీ చేసిన తర్వాత వెంటనే మరొక టెట్ మరియు డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులు కోటి ఆశలతో ప్రిపరేషన్ చేయడం మొదలుపెట్టారు. కచ్చితంగా డీఎస్సీలో మంచి సంఖ్యలో పోస్టులు భర్తీ అవుతుందని ఆశతో అందరూ కోచింగ్ సెంటర్ల వైపు అడుగు లేయడం కూడా జరిగింది. జిల్లాల స్థాయిలో ఉన్నత విద్యాశాఖ అధికారులు పత్రికల ద్వారా ఇచ్చిన ప్రకటనల సమాచారం ప్రకారం దాదాపు 11 వేల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. అన్ని పోస్టులు భర్తీ చేస్తారేమో అనే ఆశతో నిరుద్యోగులు ఎన్నో ఆశలు పెట్టుకొని ప్రిపరేషన్ చేయడం మొదలుపెట్టారు. కానీ ప్రభుత్వం పరాభవ నామ సంవత్సరం ఉగాది పండుగ రోజు ఇచ్చిన జాబ్ క్యాలెండర్ లో చూస్తే కేవలం 2535 పోస్టులు మాత్రమే భర్తీ చేస్తామని ప్రకటించడం జరిగింది. ఈ పోస్టులలో కూడా గత డీఎస్సీలో కొన్ని క్యాటగిరీ లలో అభ్యర్థులు లేక నిలిచిపోయిన పోస్టులను కూడా ఇందులో కలిపి చూపిస్తున్నారు. ూ+ు మరియు స్కూల్ అసిస్టెంట్ నిరుద్యోగ అభ్యర్థులు రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల మంది ఉండగా కేవలం 2535 పోస్టులు మాత్రమే భర్తీ చేస్తామని చెప్పడం నిరుద్యోగులకు తీవ్ర ఆశనిపాతం కలిగించింది. ప్రభుత్వం ఉన్న ఖాళీలను అన్నిటిని కూడా భర్తీ చేసే దిశగా చర్యలు తీసుకోవాలి. గత డీఎస్సీ అపాయింట్మెంట్స్ ఇచ్చిన రోజున వెంటనే మరొక టెట్ మరియు డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో నిరుద్యోగ అభ్యర్థులు చాలామంది ఆశతో ప్రిపరేషన్ చేస్తుండగా ప్రస్తుతం అక్టోబర్ లో నోటిఫికేషన్ ఇస్తామని చెప్పడం వలన కొంతమందికి వయసు కూడా దాటిపోతుంది అందువలన ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగాల వయస్సు పరిమితిని పెంచాలి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన కుంటు పడకుండా వెంటనే నోటిఫికేషన్ ఇచ్చి పోస్టులు భర్తీ చేయాలి. విద్యా సంవత్సరం మధ్యలో నోటిఫికేషన్ ఇవ్వడం వలన ప్రైవేటు ఉద్యోగాలు చేసుకుంటున్న నిరుద్యోగులు పోటీ పరీక్షలకు పోటీ పడలేకపోతున్నారు. కాబట్టి విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే నోటిఫికేషను ఇచ్చి పోస్టులను భర్తీ చేయాలి.తెలుగు పండిత శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులకు కూడా అర్హతను ఇవ్వాలి.

# వైసీపి పార్టీ అరాచకాన్ని అదుపులో ఉంచండి

–టిడిపి అధినేతకు కొమరా విజ్ఞప్తి..



ప్రజాభూమి, ఒంటిమిట్ట: అమరావతి రాజధాని స్థానంలో మావిగన్ ను .,రాజధానిగా చేయాలని ప్రతిపాదనను తెరపైకి తెచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా , దేశవ్యాప్తంగా నవ్వుల పాలు కావడంతో మావిగన్ పార్టీ నేతలు రోడ్లపైకి ఎక్కి నిరసనలు ఆందోళనలు చేయడం సిగ్గుచేటు అని రాజంపేట నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.. ఒంటిమిట్టలో బుధవారం మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారం ఇంకా మూడు సంవత్సరాలు ఉందన్న విషయాన్ని మరిచి వైయస్సార్ పార్టీ నాయకులు నోటికి వచ్చిన విధంగా మాట్లాడుతూ విద్వేష పూరిత ప్రసంగాలతో రెచ్చగొడుతూ ఏబీఎన్ ఆంధ్రజ్యోతి మీడియా సంస్థలపై దాడికి దిగడం, ఏబీఎన్ రాధా కృష్ణ కుటుంబ సభ్యులపై నీచాతి నీచంగా మాట్లాడుతూ ,ఆ పార్టీ దిగజారుడు రాజకీయాలను చేస్తోందని అన్నారు. వైయస్సార్ పార్టీ మాజీ మంత్రులు కొందరు తమ నోటికి అడ్డు అదుపు లేకుండా దూషణల పర్వం కొనసాగించడంతో ఈ రాష్ట్రంలో ఒక ఆశాంతియుత వాతావరణం నెలకొనేలా చేస్తుందని అన్నారు. ప్రతి చిన్న విషయాన్ని భూతద్దంలో చూపిస్తూ జగన్ పార్టీ విద్వేషాలను రెచ్చగొడుతూ తాము అధికారం లోకి వస్తే అధికారుల భరతం పడతామని ప్రత్యక్షంగా బెదిరింపుల పర్వానికి దిగడం ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సక్రమంగా లేదనే భావన కలుగ చేస్తుందని అన్నారు. పోలీస్ శాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి వైఎస్సార్ పార్టీ నాయకుల విద్వేష ప్రసంగాలకు వారి దూకుడు చర్యలను అరికెట్టక పోవడం వల్లే పత్రికా సంస్థలపై ఆ పార్టీ నాయకులు దాడికి ప్రయత్నించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు గారు, అరాచక వైయస్సార్ పార్టీ అక్రమ విధానాలకు ఆ పార్టీ నాయకుల దౌర్జన్యాలకు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ కఠినంగా అణచి వేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు బడుగు బలహీన వర్గాలు అలాగే గ్రామస్థాయిలో ఉన్న పార్టీ శ్రేణులు భయభ్రాంతులకు గురయ్యే ప్రమాదం ఉందని వెంకట నరసయ్య అన్నారు. తక్షణం పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చి వైయస్సార్ పార్టీ అరాచకాలకు, అక్రమాలకు, దౌర్జన్యాలకు ఫుల్ స్టాప్ పెట్టాలని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కి, రాష్ట్ర కల్లుగీత మాజీ డైరెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# చంద్రబాబు నాయుడు ఆస్తులు పెంచుకోవడానికి అమరావతి

## మావిగన్‌తో రాష్ట్ర ప్రజలకు మేలు జరుగుతుంది

## అక్రమ కేసులతో అణిచివేయాలని చూస్తే తిరగబడదాం

## ప్రజలను మభ్యపెట్టడంలో బీటెక్ పట్టా పొందిన వ్యక్తి బీటెక్ రవి

## కడప ఎంపీ వైయస్ అవినాష్‌రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



స్థానిక ఎస్సీ ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో కౌన్సిలర్లు, సర్పంచుల పదవి కాలం ముగియడంతో ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, తొండూరు మండల వైకాపా ఇంచార్జ్ వైయస్ మదన్ మోహన్ రెడ్డి లు హాజరై కౌన్సిలర్లు సర్పంచులకు దుశ్శాలవాతో ఘనంగా సత్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఏపీ పునర్విభజన చట్టంలో చేసిన చిన్న మార్పులను పెద్ద విషయంగా చూపిస్తూ కూటమి నేతలు సంబరాలు చేసుకోవడం




ఆశ్చర్యకరమని ఎంపీ విమర్శించారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల లోని ప్రజల మీద లక్షల కోట్లు అప్పుచేసి అమరావతి లోని నాలుగు గ్రామాలకు వేల కోట్లు నిధులు దుర్వినియోగం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఆరోగ్యశ్రీకి, ఫీజు రివర్మెంట్, పంట బీమా పింఛన్ పంపిణీ ఏ దానికి డబ్బులు లేకుండా ఖజానాను డ్యూటీ చేస్తున్నారన్నారు.అదే చట్టంలో ఉన్న కీలక అంశాలపై మాత్రం కూటమి నేతలు మౌనం పాటిస్తున్నారని ఆయన విమర్శిం చారు. కడపలో ఉక్కు కర్మాగారం, ఉత్తరాంధ్ర-- రాయలసీమ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, ప్రత్యేక ప్రతిపత్తి వంటి హామీల గురించి ఎప్పుడైనా ప్రశ్నించారా అని నిలదీశారు. అమరావతిని రాజధానిగా ప్రకటించడం వల్ల ప్రజలకు పెద్దగా లాభం ఏమీ కలగలేదని, నాలుగు గ్రామాల పరిధిలో లక్ష ఎకరాల భూసేకరణకు ప్రయత్నించ డం సమంజసం కాదన్నారు.ఇప్పటికే 50 వేల ఎకరాలు సేకరించగా, లక్ష ఎకరాల అభివృద్ధికి సుమారు రూ.2 లక్షల కోట్లు అవసరమవుతా యని, ఇది సాధ్యమయ్యే అంశమా అని ప్రశ్నించారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల ప్రజలపై భారీ అప్పులు మోపి ఒకే ప్రాంత అభివృద్ధి చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో వైయస్ఆర్‌సీపీ ప్రతిపాదిస్తున్న మావిగన మోడల్‌నే రాష్ట్ర భవిష్యత్తుకు అనుకూ లమని అవినాష్ రెడ్డి వివరించారు. మచిలీపట్నం పోర్టు, గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం, విజయవాడ--గుంటూరు మధ్య పెరుగుతున్న అభివృద్ధి, జాతీయ రహదారులతో అనుసంధానం కలిపి ఒక క్లస్టర్‌గా అభివృద్ధి చేస్తే రాష్ట్రానికి పెద్ద ప్రయోజనం ఉంటుందని తెలిపారు.రాష్ట్రంలో పథకాలు అన్ని నిలబడిపోయాయని ఖజానా మొత్తం ఖాళీ చేశారన్నారు. పథకాలు ప్రవేశపెట్ట కున్న రెండు సంవత్సరాల వ్యవధిలోనే దాదాపు మూడు లక్షల45 కోట్ల రూపాయలు తెలుగుదేశం పార్టీ అప్పు చేసిందన్నారు. మన వైకాపా ప్రభుత్వం లో రాయలసీమ ఎత్తిపోత గల పథకానికి శంకుస్థా పన చేసి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పనులను పట్టించుకోవడం లేదన్నారు. జీవనాడి అయిన రాయలసీమ ఎత్తిపోతల పథకం పూర్తిచే సేందుకు కలసికట్టుగా నిరసనలు తెలియజేసి దుర్భిస్తా పరిస్థితుల నుండి సురక్షిత పరిస్థితిలోకి తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని ఆయన కోరారు. మభ్య పెట్టడంలో పట్టా బీటెక్ పట్టా పొందిన రవి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో పులివెందులకు నీరు తెచ్చా అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అబద్దాలు చెప్పడంలో పట్టా పొందాలని చెప్పవచ్చున్నారు. పులివెందుల నియోజకవర్గం వైకాపా ప్రభుత్వం లో అభివృద్ధి పరచామని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించడం లేదని ఆయన గుర్తు చేశారు. అరటి రైతుల కోసం బనానా కూల్ స్టోరేజ్ను నిర్మిస్తే వాటిని వాడుకోలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. అన్ని హాశీగులతో మెడికల్ కళాశాలను నిర్మిస్తే 50 సీట్లు కేటాయించలేని దద్దమ్మ ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అన్నారు. మాటలు మాత్రం అధిక పార్టీ నాయకులు పెద్దగా మాట్లాడతారన్నారు. ఎన్నడూ లేని విధంగా అరటి ధరలు పడిపోయాయని, ప్రభుత్వం ఏమైనా చర్యలు చేపట్టిందా అని ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వంలో మన ప్రాంతానికి నీరు తెచ్చేందుకు ఎన్నో నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అలాగే వైకాపా ప్రభుత్వంలో 66 లక్షల పింఛన్లు పంపిణీ చేసేవారమని, కూటమి ప్రభుత్వం 6 లక్షల పింఛన్లు తగ్గించిందన్నారు.తెలుగుదేశం పార్టీ ఏర్పడినప్పటి నుంచి మన వైకాపా నాయకులు, కార్యకర్తలపై ఎన్నో అక్రమ కేసులు బనాయించా రని రెడ్బుక్ రాజ్యాంగం పేరుతో ఎంతోమంది నాయకులను ఇబ్బందులకు గురి చేశారన్నారు. ప్రతి కార్యకర్త రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని అణిచివేస్తే తిరగబడడానికి సిద్ధంగా ఉండాలన్నారు. పోరాట అందరి పోరాట ప్రతిమను గమనిస్తూ వస్తున్నామని కలసికట్టుగా ఐక్యమత్యం తో ముందుకు సాగుదాం అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తప్పుడు కేసులు, బెదిరింపులు ప్రలోభాలకు గురిచేసిన మన రాష్ట్రానికి మొత్తానికి బలమైన సందేశాన్ని పులివెందుల నుంచే పంపుదా మన్నారు. ఈ ఐదు సంవత్సరాలు అద్భుతంగా పనిచేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదా లు తెలుపుతున్న అన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైకాపా నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల సేవలు అభినందనీయం-ఎంపీ వైఎస అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



గ్రామ పంచాయతీలలో సర్పంచ్‌లు, కౌన్సిలర్ల సేవలు ఎంతో అభినందనీయమని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. పదవీకాలం పూర్తిచేసుకున్న ప్రజాప్రతి నిధులను గౌరవించడం ఆనందదాయకమని తెలిపారు. మాజీ ముఖ్యమం త్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల నియోజకవ ర్గంలోని సర్పంచ్‌లు, కౌన్సిలర్లకు పులివెం దులలోని ఎస్‌సిఎస్‌ఆర్ కళ్యాణ మండపంలో బుధవారం ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులను శాలువాలు, పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వేంపల్లె మాజీ సర్పంచ్ జలకం వెంకటలక్షుమ్మను ఎంపీ అవినాష్ రెడ్డి ఘనంగా సత్కరించి, ఆమె చేసిన సేవలను కొనియాడారు. వేంపల్లె గ్రామ అభివృద్ధికి ఆమె చేసిన కృషి విశేషమని, ముఖ్యంగా తాగునీటి సమస్యల పరిష్కారంలో చూపిన చొరవ ప్రశంసనీయమని అన్నారు. గ్రామానికి అవసర మైన మౌలిక వసతుల కల్పనలో ఆమె పాత్ర ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ప్రజలతో సాన్నిహి త్యంగా మెలిగి వారి సమస్యలను పరిష్కరించ డంలో ఆమె ప్రదర్శించిన చొరవ ఇతరులకు మార్గదర్శకంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి, వేంపల్లె వైసీపీ మండల కన్వీనర్ చంద్రఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొని మాజీ సర్పంచ్ వెంకట లక్షుమ్మను అభినందించారు.

# నేడు వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ప్రారంభం

## -మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు, ప్రయాణికుల వేసవి తాపానికి ఉపశమనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు కార్యక్రమం నిర్వహిం చడం జరిగింద ని మున్సిపల్ మాజీ చైర్మన్ వరప్రసాద్ తెలిపా రు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి , మునిసిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్ రెడ్డి పాల్గొనడం జరుగుతుందన్నారు. గురువారం ఉదయం 07:00 గంటలకు స్థానిక మోర్ సూపర్ మార్కెట్ ( పడగొట్టిన బస్ స్టాండ్ దగ్గర) అనంత రం 07:30 నిమిషాలకు స్థానిక పార్నపల్లి బస్ స్టాండ్ దగ్గర ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించడం జరుగుతుంది అన్నారు. కావున కార్యకర్తలు , నాయకులు అభిమానులు అందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# రాయలసీమ యువతకు బంగారు అవకాశం

## క్రీడా ప్రతిభను నిరూపించుకునే సమయం

## వైస్సార్సీపీ కడప జిల్లా ఉపాధ్యక్షుడు డి వి శశికాంత్ రెడ్డి



ప్రజా భూమి తొండూరు :

రాయలసీమ ప్రాంతంలో క్రీడా నైపుణ్యం కలిగిన యువతకు ఒక గొప్ప అవకాశం అందుబాటులో ఉంది. ఈ ప్రాంతానికి చెందిన ప్రతిభావంతమైన యువకులు తమ క్రీడా సామర్థ్యాన్ని నిరూపించుకునేందుకు ఈ అవకాశాన్ని తప్పక సద్వినియోగం చేసుకోవాలని వైస్సార్సీపీ కడప జిల్లా ఉపాధ్యక్షుడు డి వి శశికాంత్ రెడ్డి సూచిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ ఆదివారం పులివెందులలోని వైయస్సార్ క్రికెట్ స్టేడియంలో రాయలసీమ క్రికెట్ టోర్నమెంటును జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించను న్నారని, యువత ముందుకు రావాల్సిన సమయం రాయలసీమలో ఎన్నో క్రీడా ప్రతిభలు ఉన్నప్పటికీ సరైన అవకాశాలు అందక చాలా మంది యువకులు వెనుకబడిపోతున్నారు. ఇప్పుడు లభించిన ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని యువత తమ ప్రతిభను చూపించి రాష్ట్రం, దేశ స్థాయిలో రాణించాలని, యువత క్రీడల వైపు మరింతగా దృష్టి సారించి తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. సరైన శిక్షణ, క్రమశిక్షణ మరియు కృషి ఉంటే క్రీడల ద్వారా గొప్ప స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. ఈ నేపథ్యంలో రాయలసీమ ప్రాంతానికి చెందిన క్రీడా నైపుణ్యం కలిగిన ప్రతి యువకుడు ముందుకు వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శశికాంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

# మదనపల్లిలో అత్యాధునిక 'క్రైమ్ పోలీస్ స్టేషన్' ప్రారంభం

## రిబ్బన్ కత్తిరించి ప్రారంభించిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

## నేరాల నియంత్రణ, ఆస్తిపాస్తి కేసుల ఛేదనలో వేగం.

## స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటిన ఎస్పీ

మదనపల్లి, ప్రజాభూమి,



జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, పెండింగ్‌లో ఉన్న క్లిష్టమైన నేర పరిశోధనలను త్వరితగతిన కొలిక్కి తెచ్చేందుకు మదనపల్లిలోని బీటీ కళాశాల ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా క్రైమ్ పోలీస్ స్టేషన్' ను బుధవారం జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఘనంగా



ప్రారంభించారు. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం ఎస్పీ రిబ్బన్ కత్తిరించి స్టేషన్‌లోకి ప్రవేశించారు. అనంతరం స్టేషన్ ఆవరణలో పర్యావరణ పరిరక్షణను కాంక్షిస్తూ ఆయన మొక్కను నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో జరుగుతున్న చోరీలు, కఠినమైన ఆస్తిపాస్తి నేరాలు (ప్రాపర్టీ అఫెన్సెస్) మరియు దీర్ఘకాలంగా పరిష్కారం కాని కేసులను వేగవంతంగా ఛేదించడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక క్రైమ్ స్టేషన్‌ను తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఎస్పీ క్రైమ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గారితో మాట్లాడుతూ.. "నేరస్థులను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ, బాధితులకు త్వరితగతిన న్యాయం చేకూర్చేలా ఈ క్రైమ్ స్టేషన్ పనిచేయాలి. టెక్నాలజీని వాడుకుంటూ, క్షేత్రస్థాయిలో పక్కా ఆధారాలతో నేరాలను ఛేదించి, ప్రజల సొత్తును వారికి అప్పగించడంలో క్రైమ్ విభాగం కీలక పాత్ర పోషించాలి. అధికారులకు, సిబ్బందికి అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించాం, ఇకపై ఫలితాల్లో జిల్లా పోలీస్ యంత్రాంగం ముందంజలో ఉండాలి." అని ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రైమ్ ఇన్స్‌పెక్టర్ ఎం. చంద్రశేఖర్, వన్ టౌన్ ఇన్స్‌పెక్టర్ కె. రాజారెడ్డి, తాలూకా ఇన్స్‌పెక్టర్ కె. కళా వెంకటరమణ, డిసిఆర్బి ఇన్స్‌పెక్టర్ ఏ. ఆదినారాయణ రెడ్డి, రెడ్ శాండిల్ టాస్క్ ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ ఏ. మోహన్ కుమార్ పాల్గొన్నారు. అలాగే క్రైమ్ ఎస్ఐలు నరసింహుడు, మోహన్ నాయక్, రమేష్, తాలూకా ఎస్ఐ రామకృష్ణారెడ్డి మరియు సిసిఎస్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం

## - జనసేన పార్టీ నాయకుడు పోతిరెడ్డి చలపతి

ప్రజాభూమి, వేంపల్లె



ఇడుపులపాయ జనసేన పార్టీ నాయకుడు పోతిరెడ్డి చలపతి తన తల్లి పోతిరెడ్డి రామలక్షుమ్మ రెండవ వర్ధంతి సందర్భంగా అనాధ వృద్ధు లకు అన్నదానం నిర్వహించారు. బుధవారం స్థానిక పాత గండి రోడ్డులోని మదర్ థెరిసా అనాధ వృద్ధాశ్రమంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన తల్లి వర్ధంతిని అనాధ వృద్ధాశ్రమంలో జరుపుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ అనాధలను ఆదరించి, వారికి తోడుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోతిరెడ్డి నిఖిలేంద్ర రాయల్, గుర్రప్ప, కొండయ్య, మారుతి, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 3జి సమావేశాన్ని వాయిదా వేయమని ఎమ్మార్వో కు వినతిపత్రం సమర్పించిన రింగ్ రోడ్డు భూ బాధితులు

ప్రజాభూమి,పులివెందుల



వేముల మండలం వేల్పుల గ్రామంలో ఇంటర్‌చేంజ్ స్థలంలో భూములు ఉన్న వేల్పుల, బెస్తవారిపల్లె గ్రామాల రైతులు బెంగళూరు-- విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ హైవేకు సంబంధించిన 3జి సమావేశాన్ని వాయిదా వేయమని మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో



ఎన్ హెచ్ ఎ భూ సేకరణ అధికారి వెంక టపతి,తహశీల్దార్ రెడ్డి లక్ష్మి లకు వినతిపత్రం సమర్పించారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ గౌరవ హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పుపై మేము డివిజన్ బెంచ్‌లో రీ అప్పీల్ దాఖలు చేసినందున, మా అప్పీల్ ప్రస్తుతం విచారణలో ఉంది. కాబట్టి గౌరవ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో మా రీ అప్పీల్ తుది నిర్ణయం వచ్చే వరకు 3జి సమావేశాన్ని వాయిదా వేయాలని రింగ్ రోడ్డు భూ భాధితులంతా కోరారు.ఈ కార్యక్రమంలో రింగ్ రోడ్డు కు సంబంధించిన వేల్పుల,బెస్తవారిపల్లె గ్రామ రైతులు పాల్గొన్నారు.

# వైకాపా నుండి 10 కుటుంబాలు టిడిపిలోకి చేరిక

## పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన మా రెడ్డి జోగి రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుపరిపాలనకు, పులివెందుల నియోజకవర్గ సమగ్రాభివృద్ధి కోసం పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి చేస్తున్న అహర్నిశల కృషికి ఆకర్షితులై బుధవారం పెండ్లురు గ్రామానికి చెందిన 10 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కల్లూరు చంద్రవర్ధన్ రెడ్డి,చంద్రసేన రెడ్డి, సుగుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినఈ కార్యక్రమంలో వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి, తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి సమక్షంలో వారు పార్టీ తీర్థం పుచ్చుకున్నా రు.?వైసీపీని వీడి టీడీపీలో చేరిన వారిలో గొల్లపల్లి గంగులయ్య (నడిపోడు), తత్తాల ఉత్తయ్య, గొల్లపల్లి గంగుల్లయ్య (రన్), నందిమడలం వినోద్ కుమార్, గొల్లపల్లి కృష్ణమ్మ, కప్పల యోగేంద్ర, కప్పల లక్ష్మయ్య, నందిమడలం జోజప్ప తదితరు లు ఉన్నారు. పార్టీలో చేరిన వారికి నాయకులు పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించా రు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడు తూ చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకా లకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయు డు తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారుల అత్యుత్సాహంపై ఎంపీ బాలశౌరి నిప్పులు..

జనసైనికుడి ఇంటిని నేనే నిర్మిస్తా





మచిలీపట్నం, (ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా)

కృష్ణా జిల్లా మచిలీపట్నంలో జనసైనికుడు శ్రీపతి వెంక టాచలం నిర్మిస్తున్న ఇంటిని అధికారులు కూల్చివేయడంపై ఎంపీ వల్లభనేని బాల శౌరి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా, కనీస ఆధారాలు చూపకుండా నిరుపేద కార్యకర్త ఇంటిని కూల్చివేయడం అధికారుల విజ్ఞతకే విడిచిపెడుతున్నానని ఆయన మండిపడ్డారు. బాధితుడికి అండగా ఉంటానని, తన సొంత ఖర్చులతో ఆ ఇంటిని తిరిగి నిర్మించి ఇస్తానని ఎంపీ ప్రకటించి తన ఉదారతను చాటుకున్నారు. అధికారుల తీరుపై ఎంపీ ఆగ్రహం6వ డివిజన్‌కు చెందిన జనసైనికుడు వెంకటాచలం తన కష్టార్జితంతో రూపాయి రూపాయి కూడబెట్టుకుని ఇంటిని నిర్మించుకుంటున్నారని, అటువంటి కట్టడాన్ని నేలమట్టం చేయడం దారుణమని బాలశౌరి ఆవేదన వ్యక్తం చేశారు.సివిల్ వివాదంలో ఏకపక్ష నిర్ణయం ఇద్దరు వ్యక్తుల మధ్య ఉండాల్సిన సివిల్ వివాదాన్ని పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.అత్యుత్సాహం నోటీసు లు లేకుండా కూల్చివేతకు దిగడం అధికారుల అత్యుత్సాహానికి నిదర్శనమని, ఇది జనసైనికుల మనోభావాలను దెబ్బతీసిందని ఆయన అన్నారు.కూటమిలో విభేదాలు లేవు.. అంతా ఒక్కటేఈ ఘటనను ఆసరాగా చేసుకుని కూటమిలో విభేదాలు ఉన్నాయని కొందరు చేస్తున్న ప్రచారాన్ని బాలశౌరి తీవ్రంగా ఖండించారు. మా కూటమిలో ఎటువంటి విభేదాలు లేవు. మేమంతా ఒక్కటే. చిన్న చిన్న సమస్యలు తలెత్తినప్పుడు అందరం కూర్చుని సామరస్యంగా పరిష్కరించుకుంటాం. స్వా ర్థ రాజకీయాల కోసం అవాస్తవాలు ప్రచారం చేయడం సిగ్గుచేటు.— వల్లభనేని బాలశౌరి, ఎంపీకార్యకర్తే నా బలంబాధిత కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఒక జనసేన కార్యకర్తగా తాను వెంకటాచలంకు పూర్తి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నా కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా మేమంతా ఏకమై అండగా నిలుస్తాం. కూల్చిన చోటే మళ్ళీ ఇల్లు నిలబడుతుంది, అది కూడా నా సొంత ఖర్చులతో అని ప్రకటించడంతో కార్యకర్తల్లో కొత్త ఉత్సా హం నెలకొంది. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ జనసైనికులు కార్యకర్తలు పాల్గొన్నారు .

# ఎంపీ వల్లభనేని బాలసౌరిని కలిసిన ప్రజాభూమి కృష్ణ జిల్లా బ్యూరో అనంత సురేష్

## వార్తా సేకరణలో నిష్పాక్షికంగా వ్యవహరించాలి.. పత్రికా సేవలను కొనియాడిన ఎంపీ

మచిలీపట్నం (ప్రజాభూమి)



మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి గారిని 'ప్రజా భూమి' కృష్ణా జిల్లా బ్యూరో అనంత సురేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం మచిలీపట్నంలోని ఎంపీ నివాసంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా ప్రజా భూమి దినపత్రిక జిల్లాలో చేపడుతున్న సేవల గురించి, పత్రికా గమనం గురించి ఎంపీకి సురేష్ వివరించారు.బ్యూరోగా బాధ్యతలు చేపట్టిన సురేష్‌కు అభినందనలుకృష్ణాజిల్లా బ్యూరోగా బాధ్యతలు చేపట్టిన అనంత సురేష్‌ను ఎంపీ బాలసౌరి ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను వెలుగులో కి తెస్తూ, నిష్పాక్షికమైన వార్తా సేకరణతో పత్రికకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాం క్షించారు.ప్రజా భూమి పత్రికపై ప్రశంసలువార్తల ప్రచురణలో ప్రజా భూమి అనుసరిస్తున్న శైలిని ఎంపీ కొనియాడారు. సమాజ హితం కోరే పత్రికలకు ఎప్పుడూ తన సహకారం ఉంటుందని తెలిపారు. బాధ్యతాయుతమైన జర్నలిజంతో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా నిలవాలని అనంత సురేష్‌కు ఎంపీ సూచించారు.ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ పలువురు ప్రముఖులు మరియు ఎంపీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే మా లక్ష్యం మంత్రి కొల్లు రవీంద్ర

**రూ. 8 కోట్లతో తాగునీటి సమస్యకు పరిష్కారం..**

**గోపు సత్యనారాయణ, గోపీచంద్, కుంచె దుర్గాప్రసాద్‌తో కలిసి పర్యటన**

మచిలీపట్నం రూరల్ (ప్రజా భూమి):



మచిలీపట్నం నియోజకవర్గంలోని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర భూగర్భ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశా రు. బుధవారం మచిలీపట్నం రూరల్ మండలం పోతిరెడ్డిపాలెం గ్రామపంచాయతీలో మంత్రి రవీంద్ర పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.తాగునీటి ఇబ్బందులకు చెక్‌పర్యటన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, మచిలీపట్నం పరిసర ప్రాంతాల్లో సమ్మర్ స్టోరేజ్ ద్వారా ప్రతి గ్రామానికి తాగునీరు అందించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టామని తెలిపారు.తాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారానికి ఆర్‌డబ్ల్యూఎస్ (RWS) శాఖకు రూ. 8 కోట్ల నిధులు మంజూరయ్యాయని వెల్లడించారు.ఈ నిధులతో మంచినీటి సరఫరాలో ఉన్న సాంకేతిక ఇబ్బం దులను అధిగమించి, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు.అభివృద్ధిలో భాగస్వాములవ్వాలిఈ కార్యక్రమంలో మచిలీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి రవీంద్ర చేస్తున్న కృషి అభినందనీయమని, గ్రామాల రూపురేఖలు మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ గ్రామ పర్యటనలో మంత్రి కొల్లు రవీంద్రతో పాటు పలువురు ప్రముఖ నేతలు పాల్గొన్నారుగోపు సత్యనారాయణ (జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి) గొర్రెపాటి గోపీచంద్ మాజీ గ్రంథాలయ చైర్మన్,కుంచె దుర్గాప్రసాద్ (మార్కెట్ కమిటీ చైర్మన్)కాగితే వెంకటేశ్వరరావు (మండల పార్టీ అధ్యక్షులు)తలారి సోమశేఖర్ (క్లస్టర్ ఇంచార్జ్), వాలిశెట్టి తిరుమలరావు మేక గంగాధరరావుకాటం మధు కమ్మెల మధువీరితో పాటు పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు ఈ పర్యటనలో పాల్గొన్నారు.

# బ్రాహ్మణ యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దండి

**మంత్రి సవితకు డైరెక్టర్ పి.వి. ఫణి కుమార్ విజ్ఞప్తి**

**బ్రాహ్మణ నిరుద్యోగ యువతకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించాలి**

**పేద బ్రాహ్మణుల అంత్యక్రియలకు 'మట్టి ఖర్చులు' పథకాన్ని పునరుద్ధరించాలి**

**మంత్రికి వేద ఆశీర్వచనం అందజేసిన ఫణి కుమార్, బుచ్చి రాంప్రసాద్**





విజయవాడ (ప్రజాభూమి కృష్ణాజిల్లా బ్యూరో) బ్రాహ్మణ నిరుద్యోగ యువత పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వి. ఫణి కుమార్ రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవితను కోరారు. బుధవారం నాగార్జున యూనివర్సిటీలోని డాక్టర్ హెచ్.హెచ్. డైక్ మన్ ఆడిటోరియంలో నిర్వహించిన ఎంఎస్ఎంఈ అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. మంత్రికి సమస్యల విన్నపంఈ సందర్భంగా బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ కె. బుచ్చి రాంప్రసాద్‌తో కలిసి పి.వి. ఫణి కుమార్ మంత్రి సవితను వేద ఆశీర్వచనాలతో ఆశీర్వదించారు. అనంతరం బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.పారిశ్రామికాభివృద్ధి: ప్రతి ఇంటి నుండి ఒకరిని పారిశ్రామికవేత్తగా చూడాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆశయానికి అనుగుణంగా, బ్రాహ్మణ యువతకు బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకే రుణాలు అందేలా చూడాలని కోరారు. అవగాహన సదస్సులు: ఈడబ్ల్యూఎస్ కార్పొరేషన్ ద్వారా ప్రతి జిల్లాలోనూ పారిశ్రామిక అవకాశాలపై బలంగా ప్రచారం నిర్వహించాలని ఫణి కుమార్ మంత్రికి సూచించారు.'మట్టి ఖర్చులు' పథకం పునరుద్ధరణగత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నిరుపేద బ్రాహ్మణులు మరణించినప్పుడు వారి అంత్యక్రియల నిమిత్తం 'మట్టి ఖర్చులు' అందించే పథకం ఉండేదని ఫణి కుమార్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం ద్వారా ఆ పథకాన్ని తిరిగి అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన మంత్రిని ప్రత్యేకంగా కోరారు.సానుకూలంగా స్పందించిన మంత్రిడైరెక్టర్ పి.వి. ఫణి కుమార్ వివరించిన సమస్యలపై మంత్రి సవిత సానుకూలంగా స్పందించారు. బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, పారిశ్రామిక రుణాల విషయంలో అధికారులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఫణి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. బ్రాహ్మణ సంక్షేమమే ధ్యేయంగా కార్పొరేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు అందిస్తామని ఆయన పేర్కొన్నారు.

# మచిలీపట్నంలో ప్రతిరోజూ మంచినీరు అందించాలి

**లంకిశెట్టి బాలాజీ డిమాండ్**

**15 ఏళ్లుగా రోజు విడిచి రోజు సరఫరా చేయడంపై ఆగ్రహం**

**30 రోజుల పన్ను కట్టి 15 రోజులే నీళ్లు తీసుకోవడమేంటి?**

**స్మశాన వాటికల అభివృద్ధికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి**



మచిలీపట్నం, (ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా ):

కృష్ణా జిల్లా ముఖ్య కేంద్రమైన మచిలీపట్నంలో దశాబ్దాలుగా వేధిస్తున్న మంచినీటి సమస్యను పరిష్కరించి, నగర ప్రజలకు ప్రతిరోజూ నీరు అందేలా చర్యలు తీసుకోవాలని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ డిమాండ్ చేశారు. బుధవారం మచిలీపట్నంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన అధికారుల వైఫల్యాలను ఎండగట్టారు.15 ఏళ్ల నిరీక్షణకు చరమగీతం పాడాలిఈ సందర్భంగా లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ.. గత 15 ఏళ్లుగా ప్రభుత్వాలు మారుతున్నా బందరు ప్రజల దాహార్తి మాత్రం తీరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

అసంబద్ధమైన పన్నులు: నగరపాలక సంస్థ నెలకు 30 రోజుల చొప్పున రూ.100 పన్ను వసూలు చేస్తూ, కేవలం 15 రోజులు మాత్రమే (రోజు విడిచి రోజు) అది కూడా 30 నిమిషాలే నీటిని వదలడం ప్రజలను వంచించడమేనని ప్రశ్నించారు.

పెరిగిన జనాభా - తరగని వనరులు: గతంలో పేర్ని కృష్ణమూర్తి గారి హయాంలో నిర్మించిన తారకటూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకే నేటికీ దిక్కని, పెరిగిన జనాభాకు అనుగుణంగా కొత్త ట్యాంకులు నిర్మించడంలో పాలకులు, అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. అదే ట్యాంక్ నుండి పెడన, బందరు రూరల్ ప్రాంతాలకు నీటిని తరలించడం వల్ల నగరవాసులకు నీరు సరిపోవడం లేదని వివరించారు.ఎంపీ, కలెక్టర్‌లకు విజ్ఞప్తినీతి నిజాయితీతో పనిచేసే జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రత్యేక అధికారిగా స్పందించి మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు. అలాగే, ఎంపీ వల్లభనేని బాలశౌరి కేంద్రం నుండి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి మచిలీపట్నానికి శాశ్వత మంచినీటి పరిష్కారం చూపాలని సూచించారు. "పనికిరాని విషయాల కోసం ప్రెస్ మీట్లు పెట్టే నేతలు, ప్రజల ప్రాథమిక అవసరమైన మంచినీటి కోసం ఎందుకు పోరాడటం లేదు?" అని ఆయన నిలదీశారు.స్మశాన వాటికల అభివృద్ధిమంచినీటితో పాటు నగరంలోని వివిధ సామాజిక వర్గాల స్మశాన వాటికలను ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేయాలని లంకిశెట్టి బాలాజీ కోరారుబైపాస్ రోడ్డులోని హిందూ స్మశాన వాటిక.బందరు కోటలోని క్రిస్టియన్ స్మశాన వాటిక.బుట్టయ్యపేట, మలకాపట్నంలోని ముస్లిం ఈద్గా/స్మశాన వాటికలు.వీటిని ఆధునీకరించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# వంతెన నిర్మాణాలలో నాణ్యత పాటించాలి

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి:



వంతెన నిర్మాణాల్లో తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ గూడూరు మండలంలోని పెడన....పర్ణశాల ప్రధానమంత్రి సడక్ యోజన రహదారి మార్గంలో 3.38 కోట్ల రూపాయల వ్యయంతో పంచాయితీరాజ్ శాఖ నిర్మిస్తున్న 32 మీటర్ల వంతెనను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిర్మాణంలో ఉన్న వంతెనకు రీబౌండ్ హేమర్ కాంక్రీట్ పరీక్షను నిర్వహించారు. నాణ్యత ప్రమాణా లను వంతెన పైభాగాన క్రింది భాగాన సంబంధిత పరికరంతో స్వయంగా పరిశీలించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్రింది భాగంలో నీటితో క్యూరింగ్ చేయడంతో బాగా దృఢంగా ఉందని, పైభాగాన ఇంకా నీటితో క్యూరింగ్ చేయవలసింది ఉందని సూచించారు. వంతెన నిర్మాణంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడరాదని నాణ్యత ప్రమాణాలు విధిగా పాటించి నిర్మించాలన్నారు. తాను ఈ మార్గంలో వెళ్లే సమయంలో మరలా ఒకసారి నాణ్యతను పరిశీలిస్తామన్నారు. చివరి బిల్లు చెల్లింపు చేసే ముందు కూడా పరీక్షిస్తామని అధికారులకు స్పష్టం చేశారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట పంచాయతీరాజ్ ఎస్ ఈ రమణ రావు,, గూడూరు మండల తహసిల్దారు రాజ్యలక్ష్మి, ఎంపీడీవో శైలజ కుమారి, పంచాయతీరాజ్ శాఖ డి ఈ ఈ నాగరాజు, ఏఈ గోపి తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

# మీడియాపై దాడులను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

ప్రజాభూమి నందిగామ:



ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య బుధవారం తమ కార్యాలయంలో ఒక ప్రకటనలో మాట్లాడుతూ. ఏబీఎన్–ఆంధ్రజ్యోతి కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఆమె ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేశారు."జగన్ వ్యాఖ్యలను ప్రశ్నించినందుకు మీడియాపై దాడులు సరికాదు"ప్రజాస్వామ్యంలో మీడియా ప్రశ్నించడం సహజమని, నాయకుల వ్యాఖ్యలను ప్రశ్నించినందుకు మీడియా సంస్థలపై దాడులు చేయడం అసహనం, అహంకారం, ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణి అని ఆమె విమర్శించారు.హింసా రాజకీయాలను వైసీపీ నేతలు మానుకోవాలిరాజకీయాల్లో హింసకు స్థానం లేదని, ప్రజల సమస్యలను పరిష్కరించడమే రాజకీయ నాయకుల ధర్మమని,భయపెట్టే రాజకీయాలు ప్రజలు ఎప్పుడూ అంగీకరించరని సౌమ్య స్పష్టం చేశారు.మీడియాపై దాడులు అంటే ప్రజాస్వామ్యంపై దాడులేనాలుగో స్థంభమైన మీడియాపై దాడులు జరగడం అంటే ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీయడమే అని ఆమె పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు.చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న వారిపై కఠిన చర్యలు తప్పవు దాడుల్లో పాల్గొన్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు వ్యవస్థను కోరారు. చట్టం అందరికీ సమానమని, ఎవరు చేసినా హింసను సహించబోమని ఆమె హెచ్చరించారు.

# గూడూరు మండలంలో కలెక్టర్ డీకే బాలాజీ పర్యటన

పెడన,ప్రజాభూమి:



వంతెన నిర్మాణాల్లో తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ గూడూరు మండలంలోని పర్ణశాల ప్రధాన మంత్రి సడక్ యోజన రహదారి మార్గంలో 3.38 కోట్ల రూపాయల వ్యయంతో పంచాయితీరాజ్ శాఖ నిర్మిస్తున్న 32 మీటర్ల వంతెనను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిర్మాణంలో ఉన్న వంతెనకు రీబౌండ్ హేమర్ కాంక్రీట్ పరీక్షను నిర్వహించారు. నాణ్యత ప్రమాణాలను వంతెన పైభాగాన క్రింది భాగాన సంబంధిత పరికరంతో స్వయంగా పరిశీలించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్రింది భాగంలో నీటితో క్యూరింగ్ చేయడంతో బాగా దృఢంగా ఉందని, పైభాగాన ఇంకా నీటితో క్యూరింగ్ చేయవలసింది ఉందని సూచించారు. వంతెన నిర్మాణంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడరాదని నాణ్యత ప్రమాణాలు విధిగా పాటించి నిర్మించాలన్నారు. తాను ఈ మార్గంలో వెళ్లే సమయంలో మరలా ఒకసారి నాణ్యతను పరిశీలిస్తామన్నారు. చివరి బిల్లు చెల్లింపు చేసే ముందు కూడా పరీక్షిస్తామని అధికారులకు స్పష్టం చేశారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట పంచాయతీరాజ్ ఎస్ ఈ రమణ రావు గూడూరు మండల తహసిల్దారు రాజ్యలక్ష్మి, ఎంపీడీవో శైలజ కుమారి పంచాయతీ రాజ్ శాఖ డి ఈ ఈ నాగరాజు ఏఈ గోపి తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

# జిడిఎఏపి ఎన్నికలు చెల్లవు ఏపిజిడిఎ స్పష్టీకరణ

## ప్రభుత్వ వైద్యుల అధికారిక సంఘం ఏపిజిడిఎ మాత్రమే

మచిలీపట్నం, (ప్రజాభూమి ప్రతినిధి)



మెడికల్ కళాశాల డాక్టర్లకు సంబంధించి ఇటీవల జరిగినట్లు చెబుతున్న గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ (జిడిఎఏపి) ఎన్నికలు చెల్లవని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (ఏపిజిడిఎ) నాయకులు తేల్చి చెప్పారు. బుధవారం స్థానిక సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి సమావేశ మందిరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఏపిజిడిఎ రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ భాను మూర్తి, మచిలీపట్నం యూనిట్ కార్యదర్శి డాక్టర్ భారత్ సింగ్ నాయక్ మాట్లాడారు.ప్రచారంలో నిజం లేదుప్రభుత్వ డాక్టర్ల అసోసియేషన్‌కు సంబంధించి ఏకగ్రీవ ఎన్నికలు జరిగాయని వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని వారు స్పష్టం చేశారు. ప్రభుత్వ వైద్యులకు ఉన్న ఏకైక, అధికారిక సంఘం ఏపిజిడిఎ మాత్రమేనని, ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన లెజిటిమేట్ సంఘం ఇదేనని వారు పేర్కొన్నారు.విభజించే కుట్రలను నమ్మవద్దు కొంతమంది స్వార్థపరులు 'జిడిఎఏపి' అనే కొత్త పేరుతో ప్రభుత్వ డాక్టర్లను విభజించేందుకు ప్రయత్నిస్తున్నారని వారు విమర్శించారు. ఇలాంటి మోసపూరిత ప్రచారాలను నమ్మవద్దని, ప్రభుత్వ వైద్యులంతా ఏపిజిడిఎలోనే సభ్యత్వం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.వైద్యుల పక్షాన పోరాడే ఏకైక సంఘంగతంలో ప్రభుత్వ వైద్యుల సమస్యలు, సౌకర్యాలు, ఇంక్రిమెంట్ల సాధన కోసం అనేక పోరాటాలు చేసిన చరిత్ర ఏపిజిడిఎకు ఉందని నాయకులు గుర్తు చేశారు."డాక్టర్లంతా ఒకే కుటుంబం. స్వార్థ ప్రయోజనాల కోసం మమ్ములను విడదీసే ప్రయత్నం చేయవద్దు. ప్రభుత్వ గుర్తింపు పొందిన సంఘాలలో ఏపిజిడిఎ అగ్రభాగాన కొనసాగుతోంది."– డాక్టర్ భాను మూర్తి, డాక్టర్ భారత్ సింగ్ నాయక్ పాల్గొన్నారు.

# "మాకు తాగడానికి మంచి నీళ్లు లేవు.. మా సమస్య ఎవరు వింటారు?"

## –జేఎన్ఎంఆర్ కాలనీవాసుల ఆవేదన

ప్రజాభూమి ప్రతినిధి రిపోర్టర్ పద్మ:-



ఉమ్మడి విశాఖ ,అనకాపల్లి జిల్లా , పరవాద మం డ లం, పెందుర్తి నియోజకవర్గం,మంత్రిపాలెం పరిధిలోని 85వ వార్డులో ఉన్న జేఎన్ఎంఆర్ కాలనీలో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చింది. కాలనీలోని అపార్ట్మెంట్లకు సరఫరా అవుతున్న మున్సిపాలిటీ మంచినీళ్ల ట్యాంకులు పూర్తిగా పాడై లీక్ అవుతుండటంతో విలువైన నీరు వృథాగా బయటకు పోతుంది. మరోవైపు కాలనీవాసులు మాత్రం తాగడానికి నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ప్రస్తుతం ఎండాకాలం కావడంతో నీటి అవస రం పెరిగినప్పటికీ, సరఫరా సరిగా లేకపోవడం ప్రజలను మరిం త ఇబ్బందులకు గురిచేస్తోంది. ట్యాంకులు డామేజ్ అయిన విషయం తెలిసినా అధికారులు పట్టించుకోకుండా వదిలేయడం స్థానికుల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. "మాకు తాగడానికి నీళ్లు లేవు... మా సమస్య ఎవరు వింటారు?" అని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫలితంగా తాగునీరు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడి పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా కూడా నష్టపోతున్నాయి.లీక్ అవుతున్న ట్యాంకుల వల్ల చుట్టుపక్కల ప్రాంతాలు మురికిగా మారి, ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం కూడా ఉంది. అయినప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం గమనార్హం. తక్షణమే చర్యలు తీసుకోవాలిపాడైన మంచినీళ్ల ట్యాంకులను వెంటనే మరమ్మతు చేయాలిపూర్తిగా డామేజ్ అయిన వాటిని కొత్త ట్యాంకులతో మార్చాలికాలనీకి నిరంతర తాగునీటి సరఫరా కల్పించాలిఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి 8వ వార్డు జేఎన్ఎంఆర్ కాలనీ ప్రజల నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo. "APTEL/25/A2316,Phone No. Cell : 9502116677

ప్రజాభూమి

జనరల్ 13

గురువారం 9, ఏప్రిల్ 2026

# కలెక్టర్ చేతుల మీదుగా పీఎం సూర్యఘర్ సోలార్ ప్రారంభం



ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం

ఎస్సీ ఎస్టీ సోలార్ విద్యుదీకరణ క్రింద పి ఎం సూర్య ఘర్ యోజన పథకంలో 2 కిలోవాట్ల సోలార్ పలకల ఏర్పాటుకు జిల్లాలో తొలి దశలో శ్రీకారం చుట్టినట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. బుధవారం స్థా నిక మండల పరిధి లోని చోడవరం గ్రామంలో కాంద్రకోట మంగయ్యమ్మ, బూర కుమారి లకు చెందిన 2 గృహాల లో రూఫ్ టాప్ పీఎం సూర్య ఘర్ సోలార్ పలకలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెను కబడిన తరగతుల ఎస్ సి, ఎస్ టి కుటుం బాలకు ఉచిత విద్యు త్తును అందించడమే కాకుండా, అదనంగా ఉత్పత్తి అయిన విద్యుత్తును గ్రిడ్‌కు విక్ర యించడం ద్వారా ఆదాయం పొందేలా ప్రోత్స హించడమే ప్రభుత్వం లక్ష్యమన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ నిబం ధనల ప్రకారం 2 కిలోవాట్ల సోలార్ సిస్టమ్‌పై భారీ రాయితీ రూ 1,65, 000 వరకు లభిస్తుందన్నారు. ఎస్సీ ఎస్టీలకు ఈ మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లి స్తుంద న్నారు. సొంత ఇల్లు కలిగి కలిగి ఉండి. ఇంటి పైకప్పు పై సోలార్ ప్యానెల్స్ అమర్చడానికి తగినంత నీడ లేని ఖాళీ స్థలం ఉండాలన్నారు. దరఖాస్తుదారుడి పేరు మీద చెల్లుబాటు అయ్యే విద్యుత్ కనెక్షన్ ఉండాలన్నారు. ఆధార్ కార్డు. కులం సర్టిఫికేట్ ఎస్సీ ఎస్టీఅని ధ్రువీకరణ పత్రం ఉండాలన్నారు. అదేవిధంగా రేషన్ కార్డు. కలిగి ఉండాలన్నారు దరఖాస్తు చేసిన పిదప మీ ఇల్లు సోలార్ ఏర్పాటుకు అను కూలంగా ఉందో లేదో తనిఖీ చేసి అనుమతి ఇస్తారన్నారు. ప్రభుత్వం గుర్తించిన రిజిస్టర్డ్ వెండర్ల ద్వారా మాత్రమే ప్యానెల్స్ అమర్చడం జరుగుతుందన్నారు ఇన్స్టాలేషన్ పూర్తయ్యాక, డిస్కం వారు నెట్ మీటర్ అమర్చుతారన్నారు. 2 కిలోవాట్ల సిస్టమ్ ద్వారా నెలకు సుమారు 240 నుండి 300 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని. రూఫ్ టాప్ సోలార్ పలకలు ఏర్పాటు చేసినందుకు గాను నెలసరి రూ 200 రూపా యలు అద్దెగా ప్రభుత్వం వారు చెల్లి స్తార న్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ తూ ర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పర్యవేక్షకి ఇంజనీర్ బి రాజేశ్వరి, డివిజనల్ ఆపరేషన్ ఇంజనీర్ మల్లిక, ఏ డి ఈ శ్రీనివాసరావు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్రేయపురంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీ



ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట

మండలంలోని పూతరేకుల తయారీ కేంద్రాలు, హోటళ్లు, స్వీట్స్ దుకాణాలను సందర్శించి ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలను పరిశీలించారు. తనిఖీల అనంతరం పూతరేకుల తయారీ దారులు, హోటల్ వ్యాపారస్తులతో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఆహార భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఆహార పదార్థాల తయారీ, నిల్వ, సరఫరా ప్రక్రియల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, వినియోగదారుల ఆరోగ్యం దృష్ట్యా నాణ్యమైన ముడి పదార్థాలను మాత్రమే ఉపయోగించాలని పేర్కొన్నారు. ప్రత్యేకంగా పూతరేకుల తయారీలో ఉపయోగించే నెయ్యి, చక్కెర వంటి పదార్థాలు నాణ్యమైనవిగా ఉండాలని, నకిలీ లేదా నాసిరకం పదార్థాలను ఉపయోగించరాదని హెచ్చరించారు. అలాగే ప్రతి ఆహార వ్యాపార సంస్థ తప్పనిసరిగా ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ పొందాలని, గడువు ముగిసిన లైసెన్సులను వెంటనే పునరుద్ధరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులు స్పందిస్తూ తాము బ్రాండెడ్ నెయ్యినే వినియోగిస్తున్నామని అధికారులకు తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన ఆహారం అందించడంలో తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆహార భద్రతపై వ్యాపారస్తుల్లో మరింత అవగాహన పెరిగిందని అధికారులు తెలిపారు.

## దుర్గాప్రసాద్‌ని అభినందించిన లోకేష్

### మై టిడిపి యాప్ లో ప్రభంజనం



ప్రజాభూమి ప్రతినిధి - కామవరపుకోట

మంగళగిరి తెలుగుదేశం కేంద్ర కార్యాలయం లో మైటీడీపి యాప్ సోషల్ మీడియాలో రాష్ట్రంలో 9వ స్థానంలో ఉన్నందుకు నారా లోకేష్ బాబు వడ్లపూడి దుర్గాప్రసాద్ ని సన్మా నించారు. పార్టీకోసం మరింత కృషి చేయా లని చూసించారు. ఈ సందర్భంగా వడ్లపూడి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన గుర్తింపుతో పార్టీ బలోపేతం కోసం మరింత కష్టపడి పని చేస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అబ్బూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కామవరపుకోట మండలంలోని తాడిచర్ల గ్రామానికి పేరు తెచ్చినందుకు అభినందనలు తెలిపారు. మునుముందు అనేక కార్యక్రమాలు చేపడతానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలకు అధిరోహించా లని ఆశాభావం వ్యక్తం చేశారు. గొల్లమంద కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరులో ఘనంగా ఆలయాల పునర్నిర్మాణ శంఖుస్థాపన



ప్రజాభూమి ప్రతినిధి - కామవరపుకోట

కొత్తూరులోని విఘ్నేశ్వర, సుబ్రహ్మణ్యేశ్వర, శ్రీరామ ఆలయాల పునర్నిర్మాణానికి బుధవా రం శాస్త్రోక్తంగా శంఖుస్థాపన నిర్వహించా రు. వేదపండితుల మంత్రోచ్ఛారణలు, హోమ గుండాల జ్వాలల మధ్య ఈ ఆధ్యాత్మిక వేడు క కన్నుల పండువగా సాగింది. స్థల దాతల వారసులు ముఖ్య అతిథులుగా హాజరుకాగా, ఆలయ కమిటీ వారు వారిని ఘనంగా సత్క రించారు. భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తుల తో కొత్తూరు గ్రామం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. త్వరలోనే నిర్మాణ పనులు పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తెస్తా మని ఆలయకమిటీ నిర్వాహకులు తెలిపారు.

# అడుగడుగునా ఆక్రమణలతో ప్రధాన రహదారే పార్కింగ్ స్థలం




- గొల్లపాలెంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య
- చీకటి పడితే మరింత అద్వాన్నం
- డ్రైనేజీ పైనా ఇష్ట రాజ్యాంగా ఆక్రమణలు

ప్రజాభూమిప్రతినిధి - కాజులూరు

కాకినాడ -ద్రాక్షారామం ప్రధాన రహదారికి కాజులూరు మండలం గొల్లపాలెంలో నిత్యం ట్రాఫిక్ సమస్య వెంటాడుతుంది. ఒకప్పుడు సువిశాలంగా ఉండే ఈ ప్రధాన రహదారిపై వరుసుగా మూడు భారీ వాహనాలు సులభం గా వెళ్లగలిగిన ఈ రహదారి ప్రస్తుతం అక్ర మణల కారణంగా రహదారిపైనే వాహనాలు పార్కింగ్లు, ఆక్రమణలతో ఇరుక్కుపోయి ప్రజ లకు నిత్యంతీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా రు. వ్యాపారస్తులు రోడ్డుకు ఇరువైపులా దుకా ణాలు విస్తరించడంతో పాటు వాహనదారులు ఇష్టారాజ్యంగా రోడ్డుపైనే నిలిపివేయడంతో ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రమైంది. ముఖ్యం గా కాజులూరు, ఆర్యవటం, గొల్లపాలెం మార్కెట్ సెంటర్, మణిపలావ్ దుకాణాల ప్రాంతాల్లో సాయంత్రం వేళ ప్రయాణం అంటే ప్రజలు భయపడే పరిస్థితి నెలకొంది. ఇటీవల కాకినాడ- నుండి గొల్లపాలెం మీదుగా హైదరాబాద్ వెళ్లె ప్రైవేట్ ట్రావెల్ వాహనాల రాకపోకలు పెరగడంతో ఈ రహదారిపై మరింతగా ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది . దీనికితోడు వారాంతపు సంత ప్రభావం తగ్గినా, పలు రకాల వ్యాపారాలు చేసే వారు రోడ్డు పక్కన షాపుల విస్తరణతో ఆక్రమణలు అధికమై రహదారు వెంబడి పరిస్థితిని ట్రాఫిక్ సమస్య జటిలమౌతోంది. గొల్లపాలెం పంచాయతీ పరిధిలో ఈ రహదారి వెంబడి ప్రభుత్వ స్థలాలల్లో అడుగడుగునా అక్రమంగా కనిపిస్తున్నాయి. దీంతో కొద్దిపాటి కార్య స్థానం కనిపిస్తే రాత్రికి రాత్రే షాపులు పుట్టగొ డుగుల్లా పెరుగుతున్నాయి. డ్రైనేజీ కాలువల పైనా సిమెంట్ బల్లలు వేసి వ్యాపారం సాగించడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. రోడ్డుకు ఇరువైపుల కనీసం మూడు అడుగులు ఖాళీ లేకపోవడంతో ఇక్కడ మెచ్యూర్ ట్రాఫిక్ సమస్య తాండవిస్తుంది. దీంతో ఆయా ప్రదేశాల్లో నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలు కూడా పెరుగుతున్నాయి. బుధవారం శలపాక సెంటర్ సమీపంలో ఓ కూరగాయల వ్యాపా రిని వాహనం ఢీకొట్టడంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఇంత జరుగుతున్నా సంబంధిత శాఖలు మౌనంగా ఉండటం స్థానికుల్లో ఆగ్ర హానికి దారితీస్తోంది. ప్రస్తుతం ప్రత్యేకాధికా రుల పాలనలో ఇలాంటి సమస్యలపై సత్వర చర్యలకు శ్రీకారం చుట్టాలని అధికారులను వాహన చోదకులు ప్రజలు కోరుకుంటున్నారు.

# ఘనంగా శ్రీ కనక ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం

### బంగారు ముక్కు పుడక బహుకరించిన గిరిబాబు, రేష్మ దంపతులు




ప్రజాభూమి ప్రతినిధి - సఖినేటిపల్లి

తూర్పుగోదావరి జిల్లా సఖినేటిపల్లి మండలం గొంది గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీ కనక ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం మంగళవారం రాత్రి అత్యంత వైభవంగా జరిగింది. డప్పు వాయిద్యాలు, భాణసంచా కాల్పులు, గరగల నృత్యాలు ఘనంగానిర్వహించారు. అంతర్వేది గ్రామ ఎస్ ఎల్ ఎన్ క్రేజీ బాయ్స్ చేసిన డప్పు వాయిద్యాలు, విన్యాశాలు అందర్నీ ఆకట్టు కున్నాయి. గ్రామానికి చెందిన ఉండపల్లి గిరిబాబు, రేష్మ దంపతులు ముత్యాలమ్మ వారికి బంగారు ముక్కుపుడకని బహుకరణ చేశారు. ఈ సందర్భంగా తీర్థప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇన్ఫోసిస్ కంపెనీకి 12 మంది ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంపిక



ప్రజాభూమి ప్రతినిధి - పెదపాడు

ఇన్ఫోసిస్ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపి కలో ఆదిత్య డిగ్రీ కళాశాల సత్రంపాడు ఏలూరు లో చదువుతున్న 12 మంది విద్యార్థులు ఎంపికై నట్లు ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వంగా వెంకటేశ్వరరావు తెలిపారు. డిగ్రీ అర్హతతో ఉద్యో గాలకు ఎంపికైన విద్యార్థులకు 2,20,000 రూపాయలు వార్షిక వేతనం లభిస్తుందని ఇన్ఫో సిస్ కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కంపెనీ ఏదైనా ఉద్యోగ సాధనలో ఆదిత్య విద్యార్థులు ముందుంటారని డిగ్రీ ప్రథమ సంవత్సరం నుండి విద్యార్థులకు క్యాంపస్ రిక్రూట్మెంట్, సాఫ్ట్ స్కిల్స్ లలో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, డిగ్రీ కళాశాల చరిత్రలో ఎక్కడా లేని విధంగా విద్యార్థులకు మల్టీ నేషనల్ కంపెనీలలో ఉద్యోగా లు కల్పించడం కేవలం ఆదిత్య కే సాధ్యమని అన్నారు. ఈ సంవత్సరంలో రానున్న ఎంపికల లో విద్యార్థులు మరిన్ని మల్టీ నేషనల్ కంపెనీల లో సాఫ్ట్వేర్ ఉద్యోగాలు సాధించాలని వంగా వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భం గా ఉద్యోగాలు సాధించిన బి.ఇషితా సాయి , సిహెచ్. యశ్వంత్ కుమార్ ,పి.పూజిత ,కె.శృతి దేవి ,పి.ప్రశాంత్ ,వి. సత్య యమునా , ఎన్. లావణ్య ,ఎం .నాగ స్రవంతి, జి .సిప్పోర, ఐ .దుర్గా తేజస్విని, బి .జాహ్నవి ,ఏ .కావ్య లను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషా రెడ్డి ,సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి ,అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ. వి.యల్ నాయుడు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం అభినందించారు.

## మీడియాపై దాడులు ప్రజాస్వామ్యానికి ముప్పు

### తెలుగు యువత జిల్లా అధ్యక్షులు సతీష్ రాజు ఆగ్రహం



ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట

మీడియా సంస్థలపై వైసీపీ నాయకులు, వారి అనుచరులు దాడులకు దిగడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని తెలుగు యువత జిల్లా అధ్యక్షులు చిలువూరి వెంకట సత్యనారాయణ రాజు (సతీష్ రాజు) తీవ్రంగా ఖండించారు. ప్రశ్నించే స్వరాన్ని అణచివేయాలనే ఉద్దేశంతోనే ఈ దాడులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. అమరావతి వంటి ప్రజల ఆశయాల రాజధాని అంశంపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ వైఖరిని ప్రశ్నించినందుకే మీడియాను లక్ష్యంగా చేసుకుంటున్నారని సతీష్ రాజు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే మీడియాపై దాడులు జరగడం వైసీపీ అనుసరిస్తున్న దుర్మార్గ రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో మీడియాపై ఒత్తిళు ,, బెదిరింపులు, కేసులు నమోదు చేసి భయపెట్టే ప్రయత్నాలు జరిగినప్పటికీ నిజం చెప్పే స్వరం ఎప్పటికీ ఆగదని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం కూడా అదే ధోరణిని కొనసాగిస్తూ రౌడీ మూకల ద్వారా మీడియాను బెదిరించే ప్రయత్నం జరుగుతోందని మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నాయకత్వంలో వైసీపీ పార్టీ విమర్శలను తట్టుకోలేని అసహన రాజకీయాలను ప్రదర్శిస్తోందని, ప్రజల నమ్మకాన్ని కోల్పోయిన తరువాత దాడులు, దుష్ప్రచారాలతో దారి మళ్లించే ప్రయత్నం చేస్తోందని ఆయన విమర్శించారు. ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్తంభమని గుర్తు చేస్తూ, దానిపై దాడులు చేయడం అంటే ప్రజల హక్కులపై దాడి చేసినట్లేనని సతీష్ రాజు హెచ్చరించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

## సర్పంచ్ సత్తి నాగేశ్వర మ్మ నిఘన సన్మానం చేసిన సత్తి వెంకటరత్నం



ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం

బిఆర్ అంబేద్కర్ కోన సీమ జిల్లా అమలాపురం మండలం సవరప్పాలెం గ్రామ పంచాయతీ సర్పంచి సత్తి నాగేశ్వ రమ్మ పదవీకాలం ముగిసిన సంధర్భంగా సత్తి వెంకటరత్నం (శ్రీను బాబు) ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా మాజీనీటి సంఘం ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో పదవీకాలం ముగిసిన సర్పంచ్ సన్మానం ఘనంగా నిర్వహించారు. ఈ సభలో పంచాయతీ అభివృద్ధి అధికారి సూరిబాబు ఈ 5 సంవత్సరాల కాలంలో గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులు గురించి మరియు పాలకవర్గం సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ గరిమెళ్ళ రవి, సత్తి వెంకట రత్నం, ఉప సర్పంచ్ కేతా సూరిబాబు. ఎంపిటిసి సత్తి ఆదిలక్ష్మి ,మాజీ సర్పంచ్ సత్తి నాగబాబు, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సత్తి రాం బాబు. సత్తి వెంకటేశ్వరరావు సత్తి మణికంఠ సత్తి వెంకన్న (బాబ్జి)సత్తి. అనిల్.(బూత్ కమిటీ అధ్యక్షుడు)నాగా వెంకటే శ్వరరావు దొడ్డా శీను. సత్తి శ్రీధర్. సత్తి అయ్యప్ప గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ గరిమెళ్ళ రవి ఆధ్వర్యంలో పదవీకాలం ముగిసిన సర్పంచిని సచివాలయం సిబ్బంది సవరపాలెం యువత ఘనంగా సన్మానించారు.

# కృష్ణా జలాలు మురికిగా ఏలూరుకు చేరిక

### త్రాగునీటి సరఫరా పై ఆందోళన



ప్రజాభూమిప్రతినిధి - ఏలూరు

దాదాపు మూడు నెలల విరామం తర్వాత కృష్ణ కాలువ ద్వారా విడుదలైన కృష్ణా జలాలు ఏలూ రుకు చేరేసరికి మురికిగా మారి త్రాగునీటికి అనర్హంగా మారినట్లు మున్సిపల్ అధికారులు వెల్లడించారు. విజయవాడ ఎనికెపాడు వద్ద బుడమేరకు అండర్ టన్నెల్ నిర్మాణం కారణంగా కాలువను గత మూడు నెలలుగా మూసివేసిన సంగతి తెలిసిందే. ఈ కాలంలో కాలువ ఎండిపో వడంతో వ్యర్థ పదార్థాలు పేరుకుపోయి, నీరు కలుషితమైందని అధికారులు తెలిపారు. మంగళవారం సాయంత్రానికి కృష్ణా నీరు ఏలూరుకు చేరగా, పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లో నిర్వహించిన పరీక్షల్లో నీరు త్రాగునీటికి పనికిరాదని నిర్ధారణ అయింది. మరో నాలుగు రోజులపాటు మురికి నీరు వచ్చే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక గోదావరి జలాలను ప్రత్యా మ్నాయంగా వినియోగించేందుకు చర్యలు తీసుకున్నప్పటికీ, గోదావరి కాలువలో నీటిమట్టం తగ్గిపోవడంతో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లను నింపడం కష్టంగా మారింది. ఈ పరిస్థితుల్లో నగర ప్రజలకు వేసవిలో త్రాగునీటి సరఫరా సవాలుగా మారిందని అధికారులు పేర్కొన్నారు. ప్రతిరో జూ నీటి నమూనాలను పరీక్షించి, త్రాగునీటికి అనుకూలంగా మారిన తర్వాతే పంపుల చెరువు లకు నీటిని మళ్లిస్తామని తెలిపారు. నగర ప్రజలు కుళాయిల ద్వారా వచ్చే నీటిని వృథా చేయ కుండా జాగ్రత్తగా వినియోగించాలని కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు విజ్ఞప్తి చేశారు.

# శస్త్రచికిత్సలో చరిత్ర సృష్టించిన క్యాపిటల్ హాస్పిటల్

- డా. విజయ్ కుమార్ నేతృత్వంలో అరుదైన శస్త్రచికిత్స విజయవంతం
- సెరిబ్రల్ పాల్సీ, స్పాస్టిక్ పారా ప్లీజియాతో బాధపడుతున్న 9 నెలల బాలికకు నూతన జీవం

ప్రజాభూమిప్రతినిధి - అమలాపురం

వైద్య రంగంలో క్యాపిటల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మరోసారి తన ప్రతిభను చాటు కుంది. సాధారణంగా జీవితాం తం వైకల్యం తో బాధ పడాల్సి వస్తుందని భావించే సెరిబ్రల్ పాల్సి, స్పాస్టిక్ పారా ప్లీజీయ వంటి క్లిష్ట మైన వ్యాధికి ఆధునిక శస్త్రచికిత్సల ద్వారా శాశ్వత ఉపశమనం కల్పిస్తూ అరుదైన విజయాన్ని నమోదు చేసింది. ముఖ్యంగా కేవలం 9 నెలల చిన్నారిపై ఇంత క్లిష్టమైన శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వ హించడం వైద్యరంగం లో విశేషంగా నిలిచింది. అమలాపురం పరి సర ప్రాంతానికి చెందిన ఈ చిన్నారి సెరిబ్రల్ పాల్సీతో పాటు స్పాస్టిక్ పారా ప్లీజియా వంటి తీవ్రమైన సమస్యతో బాధపడు తోంది. ఈ వ్యాధి కారణం గా కండరాలు బిగుసుకు పోయి కాళ్ల కదలికలు పూర్తిగా దెబ్బతిన్నాయి. నడవడం, నిలబడటం వంటి ప్రాథమిక శారీ రక చర్యలు కూడా సాధ్యం కాని పరిస్థితి నెల కొంది. సరైన సమయంలో చికిత్స అందించక పోతే భవిష్యత్తులో పూర్తిగా మంచానికే పరిమి తమయ్యే ప్రమాదం ఉందని వైద్యులు గుర్తిం చారు. ఈ క్లిష్ట పరిస్థితిని సవాలుగా స్వీకరిం చిన క్యాపిటల్ హాస్పిటల్ వైద్య బృందం, ప్రముఖ ఆర్థోపెడిక్ నిపుణుడు డా. విజయ్ కుమార్ నాయకత్వంలో సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగింది. చిన్నారి వయస్సు తక్కువగా ఉండటం, ఒకేసారి అనేక కండ రాలపై ప్రభావం ఉండటం వంటి సవాళ్లను అధిగమిస్తూ అత్యంత జాగ్రత్తగా శస్త్రచికిత్సలు నిర్వహించారు. బాలికకు కదలికలు పునరుద్ధ రించేందుకు పలు కీలక శస్త్రచికిత్సలు వరు సగా నిర్వహించారు. ఎడక్టర్ టెనోటమీ ద్వారా తొడ కండరాల బిగుతును తగ్గించి కాళ్లు విస్త రించుకునే సామర్థ్యాన్ని పెంచారు. ఆబ్బురేటర్ న్యూరెక్టమీ ద్వారా కండరాల అధిక గట్టి తనాన్ని నియంత్రించారు. హ్యామ్‌స్ట్రింగ్ రిలీజ్ ద్వారా మోకాళ్ల కదలికను మెరుగు పరిచారు. టెండో ఎకిలెస్ లెంగ్తనింగ్ ద్వారా కాలి కండ రాలను సడలించి భవిష్యత్తులో నడకకు అను కూల పరిస్థితులు సృష్టించారు. ఈ శస్త్రచికి త్సలు అన్నింటినీ అత్యంత ఖచ్చితత్వంతో నిర్వహించడం ద్వారా బాలికకు క్రమంగా కదలికలు తిరిగి వచ్చేలా వైద్యులు విజయాన్ని సాధించారు. గతంలో ఇలాంటి శస్త్రచికిత్సలు చిన్న వయస్సు ఉన్న పిల్లలకు నిర్వహించిన అనుభవం ఉన్నప్పటికీ, కేవలం 9 నెలల చిన్నారిపై ఒకేసారి ఇన్ని శస్త్రచికిత్సలు చేయ డం వైద్యపరంగా అరుదైన ఘనతగా నిలి చింది. ఈ విజయం వెనుక డా. విజయ్ కుమార్ విస్తృత అనుభవం, ఖచ్చితమైన వైద్య ప్రణాళిక, నిబద్ధత కీలక పాత్ర పోషించాయి. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉంది. ఫిజియోథెరపీ ద్వారా మరింత మెరుగుదల సాధించే అవకాశం ఉందని వైద్యు లు తెలిపారు. త్వరలోనే సాధారణ కదలికలు సాధించే దిశగా పురోగతి కనిపిస్తోందని వారు వెల్లడించారు. సెరిబ్రల్ పాల్సీ వంటి వ్యాధులు మెదడుకు తగిన ఆక్సిజన్ అందకపోవడం, ప్రసవ సమయంలో సమస్యలు, ఫిట్స్ వంటి కారణాల వల్ల ఏర్పడతాయని వైద్యులు వివరిం చారు. అయితే సమయానికి సరైన వైద్యాన్ని పొందితే పిల్లల జీవితాన్ని పూర్తిగా మార్చేయ వచ్చని ఈ ఘటన స్పష్టంగా నిరూపించింది. హైదరాబాద్, విజయ వాడ వంటి మహానగ రాల్లో మాత్రమే అందుబాటులో ఉండే అత్యా ధునిక శస్త్రచి కిత్సలను అమలాపురం లోనే అందుబాటులోకి తీసుకువచ్చిన క్యాపిటల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య సేవలు స్థానికులకు ఆశాకిర ణంగా మారాయి. ఈ విజయంతో సెరిబ్రల్ పాల్సీతో బాధపడుతున్న అనేక చిన్నారుల కుటుంబాలకు కొత్త నమ్మకం కలిగింది. ఈ అరుదైన శస్త్రచికిత్స విజయవం తం కావడంతో డా. విజయ్ కుమార్ మరియు క్యాపిటల్ హాస్పిటల్ వైద్య బృందంపై ప్రశం సల వర్షం కురుస్తోంది. చిన్నారికి కొత్త జీవం అందించిన ఈ వైద్యసేవలు, ప్రాంతీయ వైద్య రంగంలో ఒక మైలురాయిగా నిలిచాయి,

# పెద్దవాగు ప్రాజెక్ట్ మరమ్మత్తులు చేపట్టాలని సిపిఐ ఆధ్వర్యంలో పాదయాత్ర



**ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు**

ప్రకృతి కన్నెర్రతో 2024 జులైలో తెగిపోయిన పెదవాగు ప్రాజెక్ట్ మరమ్మత్తులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈనెల 17న పాదయాత్ర నిర్వహిస్తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య తెలిపారు. మండలంలోని ఇప్పలగుంపు గ్రామంలో పిట్ట ప్రసాద్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెద్దవాగు తెగి రెండు సంవత్సరాలు కావస్తున్న ప్రభుత్వం మరమ్మత్తుల విషయంలో పట్టించుకోకుండా రైతులను నట్టేట ముంచిందన్నారు. సుమారు 20 వేల ఎకరాల ఆయకట్టుగా ఉన్న ప్రాజెక్టు బాగోగులు ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. విలీన మండలాలైన వేలేరుపాడు కుక్కునూరులోని వేల మంది రైతులు వ్యవసాయ కూలీలకు ఆ ప్రాజెక్ట్ ఎంతో అవసరమైందన్నారు. భూగర్భ జలాలు అడుగంటి పోవటంతో రెండు పంటలు పండే భూములు సైతం వర్షాధారంగా మారాయి అన్నారు. ఈ ప్రాంత ప్రజలు ప్రాజెక్టు తెగ్గిపోవడం వలన పడుతున్న ఇబ్బందులను పదేపదే రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్న పట్టనట్లుగా వ్యవహరించడం సరైన చర్య కాదన్నారు. అలాగే ఈ ప్రాంతంలో అనేక ఏళ్లుగా గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా, గ్యాస్ కొరత వలన ప్రజల్లో పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తగు చర్యలు చేపట్టాలన్నారు. రాబోయే రోజుల్లో పెద్దవాగు ప్రాజెక్ట్ మరమ్మత్తులు చేపట్టాలని దశ దశలుగా సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈనెల 17న నిర్వహించే పాదయాత్రలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య జాతీయ కార్యదర్శి వర్గ సభ్యురాలు అక్కినేని వనజ తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్.కె షాబీర్ పాషా, జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో ఏపీజీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, సీనియర్ నాయకులు సన్నేపల్లి సాయిబాబు, మండల కార్యదర్శి బాడిశ రాము, జిల్లా కౌన్సిల్ సభ్యులు కొప్పుల నాగరాజు, అయిత సురేష్, పిట్ట వీరయ్య, రమాదేవి స్థానిక నాయకులు మడివి కామయ్య, బంధం అర్జున్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

## విలేజ్ వాటర్ బాడీలపై సమగ్ర సమీక్ష సమావేశం




**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి మండలంలోని గ్రామాల పరిధిలో ఉన్న చెరువులు, కాలువలు మరియు వాటిలో పేరుకుపోయిన పూడికల స్థితిగతులపై సమగ్ర వివరాలు సేకరించేందుకు బుధవారం మండల రెవెన్యూ కార్యాలయంలో విలేజ్ వాటర్ బాడీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల తహసీల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్, మండల అభివృద్ధి అధికారి అబ్దుల్ సలాం మరియు మండల ఇరిగేషన్ అధికారి రాజు అధ్యక్షత వహించారు. సమావేశంలో గ్రామాల వారీగా నీటి వనరుల ప్రస్తుత పరిస్థితి, పూడికల పరిమాణం, శుద్ధి అవసరాలు వంటి అంశాలపై ఖచ్చితమైన వివరాలు సేకరించే విధానాన్ని అధికారులు వివరిస్తూ, సమయపాలనతో సమాచారాన్ని అందించాలని సూచించారు. ఇంజనీరింగ్, రెవెన్యూ, వ్యవసాయ, హార్టికల్చర్ మరియు వెటర్నరీ విభాగాలకు చెందిన అసిస్టెంట్లు తమ తమ పరిధిలోని చెరువులు, కాలువలపై సమగ్ర సమాచారం సేకరించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల సంరక్షణ, పునరుద్ధరణకు ఈ వివరాలు కీలకంగా ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు.

## పేదమహిళకు వాకర్స్ క్లబ్ సహాయం

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పాలకొల్లు పట్టణం శంభునిపేట కు చెందిన విల్లూరి మేరీ రత్నకుమారి కి భర్త లేడు.చేతికి అందివచ్చిన కొడుకు పక్షవాతంతో బాధపడుతున్నాడు.కుటుంబ పరిస్థితిని తెలిసినవారు వాకర్స్ క్లబ్ పాలకొల్లు దృష్టికి తీసుకురావడంతో క్లబ్ తరపున అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు బుధవారం క్లబ్ సభ్యులతో కలిసి 6 వేలరూపాయల విలువైన సరుకులు నగదు అందించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, ఉపాధ్యక్షుడు మానెం బసవరాజు, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, జవ్వాజి కల్యాణ్, ప్రధానోపాధ్యాయుడు నున్న విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా జలాలు మురికిగా ఏలూరుకు చేరిక

**-త్రాగునీటి సరఫరాపై ఆందోళన**



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

దాదాపు మూడు నెలల విరామం తర్వాత కృష్ణ కాలువ ద్వారా విడుదలైన కృష్ణా జలాలు ఏలూరుకు చేరేసరికి మురికిగా మారి త్రాగునీటికి అనర్హంగా మారినట్లు మున్సిపల్ అధికారులు వెల్లడించారు.విజయవాడ ఎనికెపాడు వద్ద బుడమేరకు అండర్ టన్నెల్ నిర్మాణం కారణంగా కాలువను గత మూడు నెలలుగా మూసివేసిన సంగతి తెలిసిందే.ఈ కాలంలో కాలువ ఎండిపోవడంతో వ్యర్థ పదార్థాలు పేరుకుపోయి, నీరు కలుషితమైందని అధికారులు తెలిపారు. మంగళవారం సాయంత్రానికి కృష్ణా నీరు ఏలూరుకు చేరగా, పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లో నిర్వహించిన పరీక్షల్లో నీరు త్రాగునీటికి పనికిరాదని నిర్ధారణ అయింది. మరో నాలుగు రోజులపాటు మురికి నీరు వచ్చే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు.ఇక గోదావరి జలాలను ప్రత్యామ్నాయంగా వినియోగించేందుకు చర్యలు తీసుకున్నప్పటికీ, గోదావరి కాలువలో నీటిమట్టం తగ్గిపోవడంతో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లను నింపడం కష్టంగా మారింది. ఈ పరిస్థితుల్లో నగర ప్రజలకు వేసవిలో త్రాగునీటి సరఫరా సవాలుగా మారిందని అధికారులు పేర్కొన్నారు. ప్రతిరోజూ నీటి నమూనాలను పరీక్షించి, త్రాగునీటికి అనుకూలంగా మారిన తర్వాతే పంపుల చెరువులకు నీటిని మళ్లిస్తామని తెలిపారు. నగర ప్రజలు కుళాయిల ద్వారా వచ్చే నీటిని వృథా చేయకుండా జాగ్రత్తగా వినియోగించాలని కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు విజ్ఞప్తి చేశారు.


## విలేజ్ వాటర్ బాడీలపై సమగ్ర సమీక్ష సమావేశం

**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి మండలంలోని గ్రామాల పరిధిలో ఉన్న చెరువులు, కాలువలు మరియు వాటిలో పేరుకుపోయిన పూడికల స్థితిగతులపై సమగ్ర వివరాలు సేకరించేందుకు బుధవారం మండల రెవెన్యూ కార్యాలయంలో విలేజ్ వాటర్ బాడీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల తహసీల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్, మండల అభివృద్ధి అధికారి అబ్దుల్ సలాం మరియు మండల ఇరిగేషన్ అధికారి రాజు అధ్యక్షత వహించారు. సమావేశంలో గ్రామాల వారీగా నీటి వనరుల ప్రస్తుత పరిస్థితి, పూడికల పరిమాణం, శుద్ధి అవసరాలు వంటి అంశాలపై ఖచ్చితమైన వివరాలు సేకరించే విధానాన్ని అధికారులు వివరిస్తూ, సమయపాలనతో సమాచారాన్ని అందించాలని సూచించారు. ఇంజనీరింగ్, రెవెన్యూ, వ్యవసాయ, హార్టికల్చర్ మరియు వెటర్నరీ విభాగాలకు చెందిన అసిస్టెంట్లు తమ తమ పరిధిలోని చెరువులు, కాలువలపై సమగ్ర సమాచారం సేకరించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల సంరక్షణ, పునరుద్ధరణకు ఈ వివరాలు కీలకంగా ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు.


## దుర్గాప్రసాద్ అభినందించిన లోకేష్

**-మై టిడిపి యాప్‌లో ప్రభంజనం**

**ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట**



మంగళగిరి తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో మైటీడీపి యాప్ సోషల్ మీడియాలో రాష్ట్రంలో 9వ స్థానంలో ఉన్నందుకు నారా లోకేష్ బాబు వడ్లపూడి దుర్గాప్రసాద్‌ని అభినదిం సన్మానించారు. పార్టీకోసం మరింత కృషి చేయాలని చూసించారు. ఈ సందర్భంగా వడ్లపూడి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన గుర్తింపుతో పార్టీ బలోపేతం కోసం మరింత కష్టపడి పని చేస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అబ్బూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కామవరపుకోట మండలంలోని తాడిచర్ల గ్రామానికి పేరు తెచ్చినందుకు అభినందనలు తెలిపారు. మునుముందు అనేక కార్యక్రమాలు చేపడతానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. గొల్లమంద కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ఫోసిస్ కంపెనీకి 12 మంది ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంపిక




**ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు**

ఇన్ఫోసిస్ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో ఆదిత్య డిగ్రీ కళాశాల సత్రంపాడు ఏలూరులో చదువుతున్న 12 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వంగా వెంకటేశ్వరరావు తెలిపారు. డిగ్రీ అర్హతతో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు 2,20,000 రూపాయలు వార్షిక వేతనం లభిస్తుందని ఇన్ఫోసిస్ కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధి తెలియజేశారు.ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కంపెనీ ఏదైనా ఉద్యోగ సాధనలో ఆదిత్య విద్యార్థులు ముందుంటారని డిగ్రీ ప్రథమ సంవత్సరం నుండి విద్యార్థులకు క్యాంపస్ రిక్రూట్మెంట్, సాఫ్ట్ స్కిల్స్ లలో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, డిగ్రీ కళాశాల చరిత్రలో ఎక్కడా లేని విధంగా విద్యార్థులకు మల్టీ నేషనల్ కంపెనీలలో ఉద్యోగాలు కల్పించడం కేవలం ఆదిత్య కే సాధ్యమని అన్నారు. ఉద్యోగం కావాలంటే ఆదిత్య అనే విద్యార్థుల తల్లిదండ్రుల కలలను నెరవేరుస్తూ ఆదిత్య డిగ్రీ కళాశాలలు ముందుకు సాగుతున్నాయని అన్నారు. ఈ సంవత్సరంలో రానున్న ఎంపికలలో విద్యార్థులు మరిన్ని మల్టీ నేషనల్ కంపెనీలలో సాఫ్ట్వేర్ ఉద్యోగాలు సాధించాలని వంగా వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన బి.ఇషితా సాయి , సిహెచ్. యశ్వంత్ కుమార్ ,పి.పూజిత ,కె.శృతి దేవి ,పి.ప్రశాంత్ ,వి. సత్య యమునా , ఎన్. లావణ్య ,ఎం .నాగ స్రవంతి, జి .సిప్పోర, ఐ .దుర్గా తేజస్విని, బి .జాహ్నవి ,ఏ .కావ్య లను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషా రెడ్డి ,సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి ,అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ. వి.యల్ నాయుడు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం అభినందించారు.

## ప్రజాధర్బార్ ద్వారా సమస్యలకు శాశ్వత పరిష్కారం

**-మంత్రి పార్థసారథి**



**ప్రజా భూమి ప్రతినిధి-నూజివీడు**

చాట్రాయి మండలం బూరుగుగూడెం గ్రామంలో బుధవారం నిర్వహించిన మండల స్థాయి ప్రజాధర్బార్‌లో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సమస్యలను తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను వెంటనే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజాధర్బార్ ప్రజా సమస్యల పరిష్కారానికి మంచి వేదిక అని, వచ్చిన ప్రతి ఫిర్యాదును అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు. ప్రజలతో నేరుగా మమేకమవడం ద్వారా సమస్యలకు త్వరితగతిన పరిష్కారం సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## రాజముద్ర పట్టాదారు పాసుపుస్తకాలు రైతులకు భరోసా

**మంత్రి కొలుసు పార్థసారథి**



**ప్రజా భూమి ప్రతినిధి-నూజివీడు**

ఏలూరు జిల్లా చాట్రాయి మండలం బూరుగుగూడెం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి 492 మంది రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. మిగిలిన పుస్తకాలను త్వరితగతిన అందజేయాలని అధికారులకు ఆదేశించారు. భూరికార్డుల డిజిటలైజేషన్ ద్వారా మార్పులకు తావులేకుండా రైతుల హక్కులను రక్షిస్తున్నామని మంత్రి తెలిపారు. సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, తహశీల్దారు జి. బద్రు, ఎంపీడీవో బి. రాజు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## 2027 మార్చి నాటికి 1.12 కోట్ల పట్టా దారు పాస్ పుస్తకాల పంపిణీ పూర్తి

- **1.37 లక్షల విలేజ్ సర్వీస్ ఇనాం భూములను 22 ఏ నుంచి తొలగిస్తూ నిర్ణయం**
- **ఇతర సర్వీస్ ఇనాం లోని మరో లక్ష ఎకరాల భూములకూ విముక్తి**
- **దీని కోసం కొత్తగా చట్టం తీసుకురావాలని సీఎం ఆదేశం**
- **2016కు ముందు ప్రభుత్వ హౌసింగ్ స్కీంలో పట్టా పొందిన ప్రతి ఇంటికీ రిజిస్ట్రేషన్**
- **75 లక్షల పేద కుటుంబాలకు వరాలు ప్రకటించిన ప్రజా ప్రభుత్వం**



**ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి**

రెవెన్యూ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 2027 మార్చి నాటికి రీ సర్వే 2.0 పూర్తి చేసి 1.12 కోట్ల కొత్త పట్టా దారు పాసు పుస్తకాలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం రీ సర్వే పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా భూ వివాదాలు సృష్టించింది. వీటిని పరిష్కరించేందుకు కార్యాచరణ చేపట్టిన ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. రీ సర్వే 2.0లో భాగంగా ఇప్పటికి 6,976 గ్రామాల్లో సర్వే పూర్తి కాగా... వీటితో 5,717 గ్రామాల్లో 22.79 లక్షల పాసు పుస్తకాల పంపిణీ జరుగుతోంది. సర్వే పూర్తయిన మిగిలిన 1,259 గ్రామాలకు సంబంధించి 9 లక్షల పాసు పుస్తకాలను ఈ ఏడాది జూలై నాటికి పంపిణీ చేయాలని సీఎం స్పష్టం చేశారు. అలాగే వచ్చే ఏడాది మార్చి నాటికి రీ సర్వేతో పాటు...పాసు పుస్తకాల పంపిణీ 100 శాతం పూర్తి కావాలని ఆదేశించారు. దీని కోసం నెలవారీ లక్ష్యాలను సిద్ధం చేసుకుని కార్యాచరణ అమలు చేయాలన్నారు. జూలై తరువాత మార్చి లోపు 80 లక్షల పాసు పుస్తకాల పంపిణీ జరగాలని తేల్చి చెప్పారు. తప్పులకు ఆస్కారం లేకుండా పాసు పుస్తకాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి అన్నారు.

**1.37 లక్షల ఎకరాల భూములకు విముక్తి**

సచివాలయంలో బుధవారం జరిగిన రెవెన్యూ శాఖ సమీక్షలో లక్షల కుటుంబాలకు లబ్ది చేకూర్చేలా ముఖ్యమంత్రి ఈ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 1.37 లక్షల ఎకరాల విలేజ్ సర్వీస్ ఇనాం భూములను 22 ఏ నుంచి తొలగిస్తూ ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. అలాగే ఇతర సర్వీస్ ఇనాం లోని మరో లక్ష ఎకరాల భూములకూ విముక్తి కల్పించనున్నారు. దీని కోసం కొత్తగా చట్టం తీసుకురావాలని సీఎం ఆదేశించారు. 2019లో సర్వీస్ ఇనాం భూములకు సంబంధించి నాడు ఆర్డినెన్స్ జారీ చేసినప్పటికీ... తరువాత వచ్చిన ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆర్డినెన్స్ మరుగున పడింది.

## కుక్కునూరులో చలివేంద్రం ప్రారంభం



**ప్రజా భూమి ప్రతినిధి-కుకునూరు**

మండల కేంద్రమైన కుక్కునూరులో టిడిపి మండల అధ్యక్షుడు నాగు జనసేన మండల అధ్యక్షులు యుగంధర్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు ప్రారంభం అనంతరం అందరికీ మజ్జిగ పంచిపెట్టారు ఈ సందర్భంగా ములిశెట్టి నాగు, యుగంధర్ మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉండటం వలన ప్రతి ఒక్కరికి చల్లటి నీరు అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో కుక్కునూరు మెయిన్ సెంటర్లో ఈ చలవేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీడీవో, సెక్రెటరీ, టిడిపి నాయకులు ,కార్యకర్తలు, జనసేన నాయకులు, కార్యకర్తలు ,ప్రభుత్వ అధికారులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మాకు తాగడానికి మంచి నీళ్లు లేవు...మా సమస్య ఎవరు వింటారు?

**ప్రజాభూమి ప్రతినిధి- అనకాపల్లి జిల్లా**



పరవాడ మండలం, పెందుర్తి నియోజకవర్గం, మంత్రిపాలెం పరిధిలోని 85వ వార్డులో ఉన్న జేఎన్ఎమ్ఆర్ కాలనీలో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చింది. కాలనీలోని అపార్ట్మెంట్లకు సరఫరా అవుతున్న మున్సిపాలిటీ మంచినీళ్ల ట్యాంకులు పూర్తిగా పాడై లీక్ అవుతుండటంతో విలువైన నీరు వృథాగా బయటకు పోతుంది. మరోవైపు కాలనీవాసులు మాత్రం తాగడానికి నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ప్రస్తుతం ఎండాకాలం కావడంతో నీటి అవసరం పెరిగినప్పటికీ, సరఫరా సరిగా లేకపోవడం ప్రజలను మరింత ఇబ్బందులకు గురిచేస్తోంది. ట్యాంకులు డామేజ్ అయిన విషయం తెలిసినా అధికారులు పట్టించుకోకుండా వదిలేయడం స్థానికుల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. "మాకు తాగడానికి నీళ్లు లేవు... మా సమస్య ఎవరు వింటారు?" అని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫలితంగా తాగునీరు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడి పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా కూడా నష్టపోతున్నాయి.లీక్ అవుతున్న ట్యాంకుల వల్ల చుట్టుపక్కల ప్రాంతాలు మురికిగా మారి, ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం కూడా ఉంది. అయినప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం గమనార్హం. తక్షణమే చర్యలు తీసుకోవాలిపాడైన మంచినీళ్ల ట్యాంకులను వెంటనే మరమ్మతు చేయాలిపూర్తిగా డామేజ్ అయిన వాటిని కొత్త ట్యాంకులతో మార్చాలికాలనీకి నిరంతర తాగునీటి సరఫరా కల్పించాలి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి 8వ వార్డు జేఎన్ఎమ్ఆర్ కాలనీ ప్రజల నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఔట్సోర్సింగ్ ఉద్యోగుల చేతిలో నిర్వాసితులు బతుకులు

- **ఉన్నతాధికారుల ఆదేశాలను ఖాతారూ చేయని సిబ్బంది.**
- **వీరి దయ ఉంటేనే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు ,స్ట్రక్చర్ వేల్యూస్ నిర్వాసితుల ఖాతాల్లో జమవుతాయి. లేకుంటే ఏమీ రావు ఇది బహిరంగ రహస్యం.**

**ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు**

పోలవరం ప్రాజెక్టు కారణంగా సర్వం కోల్పోయి నిర్వాసితులుగా మారే ప్రజలు పడుతున్న వేదనలు వర్ణనాతీతంగా పేర్కొనవచ్చు. ప్రస్తుతం ఎన్నో గ్రామాల్లోఎంతోమంది. అర్హులైన నిర్వాసితులు నాన్ రెసిడెన్స్ పేరుతో ఏళ్ల తరబడి ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ ,పాలకుల చుట్టూ తిరిగి తిరిగి విసిగి వేసారి పోతున్నారే తప్ప ఏ ఒక్క నిర్వాసితుడికి న్యాయం చేసిన ప్రభుత్వాలు లేవు అధికారులు లేరు. కానీ అర్హులు కానప్పటికీ అవుట్సోర్సింగ్ ఉద్యోగులను కానీ రెవిన్యూ లో క్రింది స్థాయి సిబ్బందిని నమ్ముకుంటే వారికి ఏ ఆటంకాలు లేకుండా ప్యాకేజీలు పరిహారాలు వర్తిస్తున్నాయన్న వదంతులు బహటంగానే వినిపిస్తున్నాయి. అదే జిల్లా ప్రధాన అధికారులను, ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ ,మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు కి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న కనీస ఫలితం కనిపించడం లేదన్న ఆరోపణలు లేకపోలేదు. ఈ విధంగా వందలసార్లు ,వేలాది అప్లికేషన్లు ప్రతి పై అధికారులకు అందించినప్పటికీ కనీస స్పందన కనిపించడం లేదని, నిరాశ నిష్పసలను నిర్వాసితులు వ్యక్తం చేయటం విశేషం! ఇదే పరిస్థితి గతంలో వరదలు సంభవించినప్పుడు ప్రభుత్వం మంజూరు చేసిన నష్టపరిహారాలు సైతం ఈ విధంగానే అవుట్సోర్సింగ్ సిబ్బందిని ఆకట్టుకున్న వారికి అందినవని వాస్తవంగా గృహాలు పడిపోయి వరద ముంచేసి డ్యామేజీ అయిన వారికి చిల్లిగవ్వ పరిహారాలు అందలేదన్నది యదార్థం. అప్పుడే పత్రికల్లో శీర్షికల్లా వార్తలు వచ్చినప్పుడు కనీసం స్పందించిన అధికారి లేడు అమాయచ్చులు లేరు. అటువంటిది పోలవరం నష్టపరిహారాల్లో ఆ విధంగా చేసుకుంటే తమకు అడ్డేమీ ఉంటుంది, అన్న ధీమాతో సిబ్బంది అక్రమాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు మెండుగా వినిపిస్తున్నాయి.ఇదే పరిస్థితి కొనసాగితే పోలవరం ప్రాజెక్టు కారణంగా సర్వం కోల్పోయి నిర్వాసితులుగా మిగిలే ఎంతోమందికి తీరని నష్టం జరిగే పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుంది. ఈ విషయంపై పాలకులు ప్రధాన అధికారులు దృష్టి కేంద్రీకరించి నిజానిజాలను నెగ్గు తేల్చుకుని అన్ని ఆధారాలు ఉండి అర్హులైనప్పటికీ ప్యాకేజీలకు ఎందుకు దూరమయ్యారన్న విషయాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విధంగా స్పందించకుంటే పోలవరం నిర్వాసితులకు నిరాశ మిగిలే పరిస్థితి తథ్యం! ఇప్పటికైనా అధికార యంత్రాంగం ఏ విధంగా స్పందిస్తారనేది వేచి చూడక తప్పని పరిస్థితి ముంపు మండలాల్లోని నిర్వాసితులకు నెలకొంది.